విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7.50	రు 8.10
3 నెలలకు	22.50	24.30
6 నెలలకు	44.00	[illegible]
సంవత్సరమునకు	88.00	95.20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

70 4951

సంపుటి 25 సంచిక 273 | విజయవాడ 20—1—76 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

లోక్‌సభలో రామాయణ వివాదం

న్యూఢిల్లీ జనవరి 19

రామాయణంపై ప్రస్తుతం జరుగుతున్న వివాదంపట్ల ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించి దానిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని నేడు లోక్‌సభలో శ్రీ ఆర్ కె సిన్హా కోరారు

రాముని జన్మస్థలంగా భావించబడుతున్న అయోధ్య పుట్టుపూర్వోత్తరాలను ఆయన వివరించి అయోధ్యలో ప్రత్యేకం కార్యక్రమాలను ప్రభుత్వం సాగించాలని ఆయన కోరారు

ఇదీ లోకం

ఎప్పుడో మీ తర్వాత మేనేజర్ కావడానికి వాణ్ణి ఇప్పట్నుండే ఆఫేక్టరీకి ఎందుకండీ తీసుకెళ్లడం ?

లెబనాన్ ప్రధాని రాజీనామా

బీరుట్ జనవరి 18

లెబనాన్ ప్రధానమంత్రి రషీద్ కరామి నిన్న రాత్రి రాజీనామా చేశారు

రేడియోలో ప్రసంగిస్తూ అధ్యక్షుడు సులేమాన్ ఫ్రాంగికి రాజీనామా సమర్పించానని ప్రకటించారు అయితే రాజీనామాను దేశాధ్యక్షుడు ఆమోదిస్తారో లేదో తెలియ రాలేదు

జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైన నిర్ణయాలు తీసుకునే బాధ్యతను అధ్యక్షునికి అప్పగించానన్నాడు

గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలదృష్ట్యాను అన్నిప్రయత్నాలు విఫలమైన దృష్ట్యాను శాంతి కోసం బాధ్యతలను నిర్వర్తించలేననే అభిప్రాయానికి వచ్చానని కరామి అన్నారు

బీరుట్‌లో అంతర్యుద్ధం విరమణకు 20 వ సారి ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైన వెంటనే ఆయన రాజీనామా ప్రకటించారు

దేశ సంక్షోభాన్ని సైన్యం పరిష్కరించలేదని ఒకవేళ సైన్యం జోక్యం చేసుకుంటే సంక్షోభం మరింత తీవ్రమవుతుందని చెప్పారు

గత శుక్రవారం ముస్లిం గెరిల్లాల స్థావరాలపై విమానదళం దాడులు జరపడం పట్ల కరామి నిరసన తెలియచేశారు ఈ దాడులకు దేశాధ్యక్షుడు ఆదేశాలిచ్చారని భావిస్తున్నారు

ముస్లిం జిల్లాపై క్రిస్టియన్ల దాడి

కాల్పుల విరమణ ప్రకటించిన ఎనిమిది గంటల తర్వాత మితవాద క్రిస్టియన్ గెరిల్లాలు బీరుట్ శివార్లలో వున్న ముస్లిం జిల్లాపై మర ఫిరంగులతో దాడి ప్రారంభించారు

ఈ ప్రాంతంలో భీకరపోరాటం జరుగుతున్నదని అక్కడికి వెళ్ళివచ్చిన రాయిటర్ విలేకరి తెలియచేస్తున్నారు

ప్రస్తుతానికి ఎరువుల ధర పెంచే ఉద్దేశ్యంలేదు

లోక్ సభలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షిండే ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 19

ఎరువుల ధరలను పెంచే ప్రతిపాదన ప్రస్తుతానికేదీ లేదని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ పి షిండే నేడు లోక్‌సభలో తెలియజేశారు

ఇటీవలనే ధరలు తగ్గించడం జరిగిందని వినియోగంపై దాని ప్రభావాన్ని పరిశీలిస్తున్నామని శ్రీ శశిభూషణ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ షిండే చెప్పారు

తగినంతగా ఎరువులు సరఫరా అయ్యేటట్లు చూసేందుకుగాను ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని ఆయనన్నారు. ఈ చర్యలలో అవసరమైనవన్ని దిగుమతులు ఒకటన్నారు. దేశంలో ఎరువుల ఉత్పత్తిని పెంచటం, పంపిణీని ఉటా సౌకర్యాలను క్రమబద్ధం చేయటం, వినిమయదారుని చేరువకు ఎరువులు తీసుకు వెళ్ళటం ప్రభుత్వం తీసుకున్న చర్యలలో కొన్ని అని ఆయన వివరించారు

మొత్తంమీద ఎరువుల లభ్యం ఒక సమస్యగా లేదన్నారు

ఎరువుల వ్యాపార నిర్వహణలో సహకార సంఘాలు పొందిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ముందు ఏటువంటి ప్రతిపాదనా లేదన్నారు. ధరలు పెంచినప్పుడు సహకార సంఘాలు బాగానే లాభాలు సంపాదించాయని ఆయన చెప్పారు,

ఈ సంవత్సరం 32 నుండి 36 లక్షల టన్నుల మేరకు ఎరువులు అవసరమవుతాయని అంచనా వేయటం జరిగింది, ఇందులో దేశంలో ఉత్పత్తి 18 లక్షల టన్నులకు వరకు వుంటుంది దిగుమతులు 18 లక్షల టన్నులకు పైబడి వుంటాయి అంతేగాక మిగిలిపోయిన ఎరువుల నిల్వలు 3 5 లక్షల టన్నుల వరకు వుంటాయి

ఎరువుల కల్తీలకు సంబంధించినఫిర్యాదు అను ప్రస్తావిస్తూ భారిస్తే చర్యలు తీసుకునేందుకు చట్టం ప్రకారం అధికారాలున్నాయన్నారు

పరిశీలనలో రాజ్యాంగ సవరణ సమస్య

న్యూఢిల్లీ, జనవరి 19

రాజ్యాంగ సవరణ సమస్యను పరిశీలిస్తున్నామని అయితే అందుకు సంబంధించి నిర్దిష్ట ప్రతిపాదనలుకానీ, ఎజెండానికానీ ప్రస్తుతం పరిశీలించడంలేదని న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు రాజ్యసభలో తెలిపారు

కోర్టులకు వెళ్ళేవారి ఖర్చులను తగ్గించడానికి న్యాయ నిర్వహణలో జాప్యం నివారించడానికి సమగ్ర న్యాయ సహాయ పథకాన్ని కేంద్రం రూపొందిస్తున్నదన్నారు

ఈ విషయమై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నదన్నారు

గుత్త కుటుంబాల చేతుల్లో కంపెనీలు

గుత్త కుటుంబాల కంట్రోల్ నుంచి పెద్ద కంపెనీలను వేరుచేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదని నేడు రాజ్యసభలో తెలుపబడింది

కృత్రిమ వస్త్రాల అభివృద్ధి ఆవశ్యకత

న్యూఢిల్లీ, జనవరి 19

భారతదేశంలోను ఇతర వర్ధమాన దేశాలలోను కృత్రిమ (సింథటిక్) వస్త్ర పరిశ్రమను త్వరితంగా అభివృద్ధిపరచవలసిన అవసరం ఎంతైనా వున్నదని ఉప రాష్ట్రపతి శ్రీ బి డి జట్టి పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె డి మాలవ్యాలు నొక్కి చెప్పారు

పెట్రోలియం మంత్రిత్వ శాఖతో కలిసి సిల్కు పరిశోధన సంస్థ కృత్రిమ వస్త్రాల అభివృద్ధిపై ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సమావేశాన్ని శ్రీ జట్టి ప్రారంభించారు

ఈ సమావేశంలో వర్ధమాన దేశాల, అభివృద్ధి చెందిన దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు

దేశంలో పెరుగుతున్న బట్టల అవసరాలను తీర్చేందుకుగాను కృత్రిమ వస్త్రాలను త్వరితంగా అభివృద్ధి చేయవలసిన అవసరం వున్నదని శ్రీ జెట్టి అన్నారు, నూలు వస్త్రాల వల్లనే పెరుగుతున్న గిరాకిని తీర్చటం సాధ్యంకాదన్నారు

కృత్రిమ వస్త్రాల అభివృద్ధి చేయటం ద్వారా ప్రత్తి పండించే విస్తీర్ణాన్ని తగ్గించి ఆహార పదార్థాలు పండించవచ్చునన్నారు

చాస్నాలా గనిలో ఒక్కరు కూడా బ్రతికివున్న సూచనలు మృగ్యం

రక్షణ కార్యక్రమాలు తాత్కాలికంగా నిలిపివేత; గనిలో తేలుతున్న శవాలు, చర్మంలేని భౌతిక కాయాల బీభత్సదృశ్యం

ధనబాద్, జనవరి 19

చాస్నాలా బొగ్గుగనిలో రక్షణ కార్యక్రమాలను నేడు తాత్కాలికంగా ఆపి వేశారు

గని మొదటి సొరంగంలోకి నేటి ఉదయం వెళ్ళివచ్చిన బృందాలు అక్కడ ఎవరూ బతికివున్న సూచనలు కనిపించడం లేదని అభిప్రాయపడడంతో సహాయక కార్యక్రమాలను నిలిపి వేశారు

గనిలో విపరీతమైన నష్టాలు జరిగాయని, నేటికి సహాయక కార్యక్రమాలను ఆపి వేయడంతప్ప గత్యంతరం లేదని గనుల, భద్రతాశాఖ డైరెక్టరు జనరల్ శ్రీ ఎస్ ఎస్ ప్రసాద్ విలేకరులతో అన్నారు. గనిలో ఇరుక్కున్న వారిలో బతికివుంటారన్న ఆశాభావం మిగుండా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ అక్కడ సంభవించిన ఉపద్రవం చూసి ఆ ఆశ వదులుకుంటున్నాము అని ఆయన అన్నారు

శ్రీ ప్రసాద్ తోపాటు భారత్ కోకింగ్ మేనేజింగ్ డైరెక్టరు వైస్ ఛైర్మన్, శ్రీ ఆర్ ఎస్ శర్మ యింకా ఇతర ఉన్నతాధికారులు నేడు గని మొదటి సొరంగంలోకి వెళ్ళి తిరిగి బయటకు వచ్చారు

నేటి ఉదయం రెండు బృందాలు గనిలోకి ప్రవేశించి తిరిగి బయటకు వచ్చాయి వీరు రెండవ బృందంతో పాటు వెళ్ళి తిరిగి పైకివచ్చారు రెండవ బృందం 70 నిముషాలపాటు లోపలే వుండి అన్ని విషయాలు పరిశీలించింది

గని మొదటి సొరంగంలో ఇంకా నడుములోతు నీరుందని శ్రీ ప్రసాద్ తెలిపారు

భౌతికకాయాలు

కాను చర్మంలేని ఒక భౌతిక కాయాన్ని మరో మానవ పుర్రెను నీటిపై తేలుతుండటం చూశామన్నారు, మరో భౌతికకాయం శిథిలాల్లో కూరుకు పోయి వుండడం గమనించామన్నారు.

గని లోపలి వాతావరణం దుర్భరంగా ఉన్నదన్నారు.

చర్మంలేని భౌతికకాయాన్ని 182 నెంబరుగల టోకెన్‌ను బట్టి గుర్తించామని అది మహమ్మద్ ఇస్లాం అనే కార్మికునిదని తెలిపాడు 182 నెంబరుగల టోకెన్ ఎవరిదో బయటకు వచ్చాక రిజిస్టర్‌లో చూసి తెలుసుకున్నారు కనబడిన మూడు భౌతిక కాయాలను వెలికి తీస్తున్నారని తెలిపాడు

23 రోజుల పాటు అవిచ్ఛిన్నంగా నీరు తోడివేత కార్యక్రమం జరిగాక నేటి ఉదయం గనిలోపలివారిని రక్షించడానికి ప్రయత్నించారు

సహాయక కార్యక్రమాలు తిరిగి ప్రారంభించడానికి ముందు గని లోపల నిలబడడానికి వేదికలు నిర్మించాల్సిన అవసరంవున్నదని రక్షణ కార్యక్రమాలు సవ్యంగా జరగాలంటే గాలి, వెలుతురు సౌకర్యాలు వుండాలని నిలవ నీరును పూర్తిగా తోడివేయాలని సూచించారు

ఈ సన్నాహక కార్యక్రమాలు జరపడానికి 30 మంది కార్మికులను డి జి ఎం ఎస్ ఆఫీసరును మరో ఆఫీసరును తిరిగి లోపలికి పంపుతామన్నారు

గనిలో తాజా గాలి వ్యాపింపచేసే యాంత్రీకృత వెంటిలేటర్ లేకపోతే గంటకుమించి అక్కడ సహాయక కార్యక్రమాలు కొనసాగించడం అసాధ్యమన్నారు

దిబ్బ చాలా ఖర్చుపెట్టి భారీ ఎత్తున ఇద్ది కార్యక్రమాలు నిర్వహిస్తే తప్ప ఆ గనిలో తిరిగి పని ప్రారంభించడం అసాధ్యమన్నారు

నేటి తెల్లవారుజామున 3 4 గంటలకు మొదటిసొరంగంలో నీరు తోడివేత పని ముగిసినట్లు తనకు టెలిఫోన్ వచ్చిందని, తర్వాత శ్రీ బిజాజ్ నాయకత్వాన మొదటి బృందాన్ని గనిలోపలకు పంపామని, రెండవ బృందంలో తనతోసహా కొంత మంది ఉన్నతాధికారులు వెళ్ళి ఆ భయంకర దారుణ దృశ్యం చూశామని శ్రీ ప్రసాద్ తెలిపారు

శ్రీ చావన్ ఖాట్మండ్ ఆగమనం

ఖాట్మండ్, జనవరి 9

నేపాల్‌లో నాలుగు రోజులపాటు పర్యటించేందుకు విదేశాంగ మంత్రి శ్రీ వై బి చావన్ నేడిక్కడకు వచ్చారు

ఖాట్మండ్ విమానాశ్రయంలో నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కృష్ణరాజ్ అర్యాల్ యితర మంత్రులు, అధికారులు స్వాగతం చెప్పారు

నేపాల్ ప్రధాని డాక్టర్ తులసిగిరి ఇటీవల పేర్కొన్నట్లుగా అద్దిదిద్దంగా వయస్తున్న రెండు దేశాల మధ్య సంబంధాలను ఒక సదవగాహన దిశగా మరలించేందుకు శ్రీ చావన్ పర్యటన దోహదం చేస్తుందని భావిస్తున్నారు

దేవిస్ కప్ పోటీల్లో అమృతరాజ్‌ల ఓటమి

వెల్లింగ్టన్ జనవరి 19

న్యూజిలాండ్ డేవిస్ కప్ జంట పారున్ ట్రియన్ ఫైల్డ్‌లు ఆక్లాండ్‌లో జరుగుతున్న సెమీఫైనల్స్‌లో భారత్ జట్టును ఓడించి తమ దేశానికి 2-1 ఆధిక్యతను సంపాదించారు

ఆనంద్, విజయ అమృతరాజ్‌లను న్యూజిలాండ్ క్రీడాకారులు 6-1, 6-1 15-13 స్కోరుతో ఓడించారు మొదటి రెండు సెట్లు 19 నిమిషాల్లో పూర్తికాగా మూడవ సెట్‌కు 80 నిమిషాలు పట్టింది

రివర్స్ సింగిల్స్‌లో ఒకదానిని న్యూజిలాండ్ గెలుచుకుంటే వారికే సెమీఫైనల్స్‌లో ప్రవేశించే అవకాశం వుంటుంది.

భారతదేశంలో రు. 1910 కోట్లు గ్రామీణ రుణభారం : రిజర్వు బ్యాంకు సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 9

వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతి వృత్తులవారు, పేద రైతాంగం, 1971 జూన్ 30 వ తేదీ వరకు 5 ఎకరాల వరకు స్వంత భూమికల మధ్య తరగతి రైతాంగంతోసహా గ్రామీణ పేద ప్రజల రుణ భారం రు 1910 కోట్లు వుంది

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా దశాబ్దానికి ఒకసారి నిర్వహించే అఖిల భారత రుణ భారం, పెట్టుబడుల సర్వేలో పై అంశాన్ని తెలియజేసింది

ఆంధ్రప్రదేశ్ అస్సాం, హర్యానా, కర్ణాటక కేరళ, గుజరాత్, మణిపూర్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, మేఘాలయ, పంజాబు ఒరిస్సా, రాజస్థాన్ త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలుచిన్న రైతులు తదితరుల వద్దనుండి రుణాలు వసూలు చెయ్యకుండా మారిటోరియం ప్రకటించారని, లోక్‌సభ సభ్యులు ప్రొఫెసర్ హిరెన్ ముఖర్జీ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్‌షిండే వ్రాతపూర్వక సమాధానంలో తెలియజేశారు

పైన తెలిపిన రాష్ట్రాలలో అస్సాం, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర పంజాబు హిమాచలప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లు బలహీనవర్గాలనురుణభారంనుండి పూర్తిగా విముక్తి చేశాయి

కొన్ని షరతుల మేరకు వ్యవసాయ దారులు, తదితరుల వద్దనుండి రుణాల వసూళ్ళపై తమిళనాడు ప్రభుత్వం కూడా ఒక శాసనాన్ని ఆమోదించింది

1975 [illegible] రుణవిముక్తి ఆర్డినెన్సు క్రింద కొన్నివర్గాలవారికి మాత్రమే రుణ విముక్తి కలుగచేసింది హర్యానా, త్రిపుర, బెంగాల్ ప్రభుత్వాలు గ్రామీణప్రాంతాలలో బలహీన వర్గాలను రుణభారంనుండి విముక్తి చేస్తూ చట్టాలను తీసుకు వచ్చాయి

రిజర్వు బ్యాంకు సర్వే మేరకు 1971 జూన్ 30 వ తేదీనాటికి తమిళనాడులోని గ్రామీణ ప్రజల రుణభారం రు 447 11 కోట్లు వున్నట్లు తెలియజేసింది

కేరళ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ దివాకరన్ మృతి

తిరువనంతపురం, జనవరి 19

కేరళ పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి శ్రీ టి కె దివాకరన్ నేటి మధ్యాహ్నం ఇక్కడ చనిపోయారు.

కొంతకాలంగా అస్వస్థతగా వుంటున్న శ్రీ దివాకరన్ పరిస్థితి యీరోజు ఉదయం విషమించింది ఆయన ప్రాణాలు కాపాడేందుకు వైద్య నిపుణులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది

కేరళ ఐక్య సంఘటన మంత్రివర్గంలో శ్రీ దివాకరన్ ఆర్ యస్ పి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు

ఇక్కడ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో ఆయన మృతిచెందారు ఆయన వయస్సు 55 సంవత్సరాలు



కేరళ శాసనసభ పెటిషన్ల కమిటీకి నాయకత్వం వహిస్తూ ఆయన ఒరిస్సా పర్యటిస్తుండగా గత నవంబరు 27న గుండెపోటువల్ల కటక్ మెడికల్‌కాలేజి ఆస్పత్రిలో చేర్చారు

అక్కడ పదిరోజులపాటు విశ్రాంతి, అనంతరం జనవరి 3 న రాష్ట్రానికి తిరిగి వచ్చారు తిరిగివస్తూ డిసెంబరు 25 నుండి మద్రాసులో ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు

ఆయన యిక్కడకు రాగానే విమానాశ్రయం నుండి నేరుగా మెడికల్ కాలేజి ఆస్పత్రికి తీసుకువెళ్ళారు. అప్పటి నుండి ఆస్పత్రిలోనే వున్నారు డా॥ కె యస్. పాయ్, డా॥ మాధవరావుతోసహా డాక్టర్ల బృందం కృషి చేసినా నేటి మధ్యాహ్నం 3-30 గంటలకు ఆయన మృతి చెందారు

ఆయన మృతిచెందే సమయానికి మంత్రులు ఆయన కుటుంబ సభ్యులు అక్కడేవున్నారు

ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు వున్నారు.

జీవిత సంగ్రహం

ట్రేడ్ యూనియనిస్టుగా రాజకీయాల్లో ప్రవేశించిన శ్రీ దివాకరన్ 1967-69 లో నంబూద్రిపాద్ మంత్రివర్గంలో పబ్లిక్ వర్క్సు మంత్రిగా పని చేశారు తర్వాత తన పార్టీ అనుసరించిన విధానంవల్ల అచ్యుతమీనన్ మంత్రివర్గంలో చేరలేదు తర్వాత ఆయన శాసనసభానాయకుడయ్యారు ఆయన1970ఎన్నికల అనంతరంతిరిగి ఆయన ప్రస్తుత అచ్యుతమీనన్ ఐక్యసంఘటన మంత్రివర్గంలో పబ్లిక్ వర్క్సుమంత్రిగా వున్నారు

ఎస్ ఎస్ ఎల్ సి వరకు చదివిన దివాకరన్ అతి చిన్న వయసులోనే రాజకీయాల్లో ప్రవేశించారు. తిరువాన్కూర్‌లో ప్రజా ప్రాతినిధ్య ప్రభుత్వ ఏర్పాటుకై ఉద్యమం సాగిన రోజుల్లో ఆయన ఆనాడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త.

1947 లో ఆయన ఆర్ ఎస్ పి లో చేరకముందు కేరళ సోషలిస్టు పార్టీ కార్యదర్శులలో ఒకరు 1952 లో తిరువాన్కూర్ - కొచ్చిన్ శాసనసభకు ఎన్నికయ్యారు ఆర్ ఎస్ పి కేంద్ర కార్యవర్గ సభ్యుడు అనేక ట్రేడ్ యూనియన్లకు అధ్యక్షుడు, తిరువాన్కూర్, కొచ్చిన్ శాసనసభలో అంచనాల కమిటీ అధ్యక్షుడు, ప్రజాశక్తి, కనీస వేతనాల సలహా సంఘాల సభ్యుడు, క్విలన్ మున్సిపాలిటీ ఛైర్మన్, యు టి యు సి కేరళ బ్రాంచి అధ్యక్షులు కూడా

పున్నప్ర - వాయిలార్ కుట్ర కేసులో ఆయన కూడా ఒక ప్రధాన ముద్దాయిగా అరెస్టు చేయబడి శిక్ష పడటంతో శ్రీ దివాకరన్ జాతీయస్థాయి ఖ్యాతి నందుకున్నారు

త్వరలో కాల్టెక్స్, అస్సాం ఆయిల్ కంపెనీల ప్రభుత్వ స్వాధీనం

రాజ్యసభలో పెట్రోలియంశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 17

కాల్టెక్స్, అస్సాం ఆయిల్ కంపెనీలను స్వాధీనం చేసుకున్న తర్వాత నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించిన వివిధ అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని పెట్రోలియం శాఖమంత్రి శ్రీ కె డి మాలవ్యా నేడు రాజ్యసభలో హామీనిచ్చారు

సమీప భవిష్యత్తులోనే యీ రెండు కంపెనీలను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వంభావిస్తున్నదని ప్రస్తుతం దీనిపై చర్చలు కొనసాగుతున్నాయని శ్రీ మాలవ్యా తెలిపారు

సభ్యుల అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ అస్సాం ఆయిల్ కంపెనీ చట్ట విరుద్ధంగా కొన్ని ఆస్తులను తరలించిన లేక అమ్మిన విషయం వాస్తవమేనన్నారు ఈ విషయాలన్నీ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని తెలిపారు

స్వాధీనానికి చర్చలు జరుగుతున్న ప్రస్తుత దశలో వివరాలు తెలియచేయటం మంచిదికాదన్నారు

మధుర రిఫైనరీవల్ల తాజ్‌మహల్‌కు నష్టం కలగకుండా చర్యలు

లోక్‌సభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ జనవరి 19

మధుర నూనె శుద్ధి కర్మాగారం నుండి వెలువడే గ్యాస్ తదితర కలుషిత జలాల వల్ల ఆగ్రాలోని తాజ్‌మహల్, యితర చారిత్రక కట్టడాలకు నష్టం కలిగే అవకాశం లేదని నేడు లోక్‌సభలో పెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి శ్రీ కె డి మాలవియా తెలియజేశారు

ఈ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేసేందుకుగాను ఒక నిపుణుల కమిటీని నియమించినట్లు ఆయన చెప్పారు

తూర్పు, దక్షిణ రంగాల్లో అంగోలా సేనల పురోగమనం

మాస్కో జనవరి 19

అంగోలా విముక్తి సంఘటన (యం పి ఎల్ ఎ) సైన్యాలు తూర్పు దక్షిణపోరాట రంగాల్లో రెండు ముఖ్య పట్టణాలను చుట్టుముట్టాయని రాజధాని లువాండా నుండి ఏపీన వార్తాహర టాస్ విలేకరి తెలియచేశారు.

తూర్పు పోరాట రంగంలో ట్రాన్స్ అంగోలా రైలుమార్గ ప్రధానకూడలి పట్టణం లూవాకు విముక్తిసేనలు 10 కిలోమీటర్ల దగ్గరకు వెళాయని టాస్ విలేకరి పేర్కొన్నారు లూవా పై అత్యంత విజయవంతమైన దాడిని ప్రారంభించటం జరిగింది

అలాగే దక్షిణ పోరాట రంగంలో సెలా అనే పట్టణాన్ని విముక్తి సేనలు చుట్టుముట్టాయి అంగోలాలో పోరాడుతున్న దక్షిణాఫ్రికా సైన్యాలకు కేలా ప్రధాన సంస్థా కేంద్రంగా వున్నది

మార్క్సిస్టుపార్టీకి ప్రముఖ కవి రాజీనామా

మధుబని, జనవరి 19

బీహార్‌లో ప్రముఖ ఉర్దూకవి ప్రొఫెసర్ ఒయూజర్ అహ్మద్ మార్క్సిస్టుపార్టీకి రాజీనామా చేసి కమ్యూనిస్టుపార్టీలో చేరారు

ఆయన స్థానిక మార్క్సిస్టుపార్టీ కార్యదర్శికూడా

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా డిసెంబరు 26 న జరిగినసభలో శ్రీ అహ్మద్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు

మార్క్సిస్టుపార్టీ తప్పుడు విధానాల కారణంగా రాజీనామా చేసినట్లు తెలిపాడు

శ్రీ అహ్మద్ రాజీనామా అనంతరం మధుబని మార్క్సిస్టుశాఖలోని యితర సభ్యులు కూడ ఆ సంస్థనుండి బయటకు రావటం ప్రారంభించారు.

ఫిబ్రవరి7న జాతీయ సమితి సమావేశం

న్యూఢిల్లీ జనవరి 19

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఫిబ్రవరి 7-11 తేదీల్లో తిరువనంతపురంలో జరుగుతుంది

పదవ మహాసభ అనంతరం జాతీయ సమితి న్యూఢిల్లీలో గాక మరోచోట జరగడం యిదే ప్రథమం

మోటారు వాహనాల సవరణ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 19

మోటారు వాహనాల సవరణ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది సరకుల రవాణాపై గల ఆంక్షలను తొలగించేందుకు ఈ బిల్లు వుద్దేశించబడింది

గత సెప్టెంబరు 24 న రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిలును ప్రవేశ పెట్టారు

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర నౌకా రవాణాశాఖమంత్రి శ్రీఢిల్లాన్ ప్రస్తుత మోటారు వాహనాల చట్టం 1939ని మెరుగు పరచేందుకు మరింత అవకాశం వుందని, ఈ విషయాన్ని తాను పరిశీలిస్తున్నానని చెప్పారు

జాతీయ పర్మిట్ల మంజూరుకు నిర్ణయించబడిన ప్రస్తుత పరిమితి 5300ను ఒక సంవత్సరం తరువాత సమీక్షించి అవసరమైతే పెంపు చేయటం జరుగుతుందని అనన చెప్పారు

ఈ పథకం క్రింద జాతీయ పర్మిట్లలో ఎక్కువభాగం వచ్చే ఫిబ్రవరి, మార్చి మాసాలలో ఇవ్వటం జరుగుతుందన్నారు

మంచినీటి సరఫరా సూపర్వైజర్లకు శిక్షణ

శిబిరానికి మంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 19

మున్సిపాలిటీలలో మంచి నీటి సరఫరా శాఖ బాధ్యతలు వహిస్తున్న సూపర్ వైజర్లకు తగిన శిక్షణ అనుభవం లేనందున అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తున్నదని మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడ అన్నారు.

నీటి సరఫరా విధానానికి సంబంధించి పది రోజులపాటు శిక్షణా తరగతులకు ఇక్కడ ఇంజనీర్ల సంస్థ భవనంలో ఆయన ప్రారంభోత్సవం చేశారు

జాతీయ వాతావరణ ఇంజనీరింగ్ రీసెర్చి సంస్థ రాష్ట్ర ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖలు సంయుక్తంగా శిక్షణాశిబిరాన్ని నిర్వహిస్తున్నాయి

దేశంలో పదిరాష్ట్రాలనుండి46 మంది ఈ తరగతులకు హాజరయ్యారు

ప్రారంభోత్సవ సభకు పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీర్ శ్రీ రామకృష్ణారావు అధ్యక్షత వహించారు

జాతీయ వాతావరణ ఇంజనీరింగ్ రీసెర్చి సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ముఖాందారి స్వాగతం చెప్పుతూ మంచినీటి సరఫరాలో లోపాలు లేకుండా, వృథాకాకుండా తగిన చర్యలు తీసుకోడానికి యీ శిక్షణ ఎంతో ప్రయోజనకరమైందని వివరించారు

శ్రీ మూర్తి వందన సమర్పణ చేశారు.

గుప్త ధనాధిపతులకు అవకాశాలిస్తున్న ప్రభుత్వం

లోక్‌సభలో శ్రీ చంద్రప్పన్ విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 19

గుప్తధనాధిపతులకు సమాంతర ఆర్థిక వ్యవస్థను మహారాజులకిలా అత్యవసర పరిస్థితి తర్వాత కూడా స్వచ్ఛంద వెల్లడి పథకం అంటూ ప్రభుత్వం ఎందుకు అవకాశం ఇచ్చిందని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి కె. చంద్రప్పన్ నేడు లోక్‌సభలో ప్రశ్నించారు

ఈ పథకానికి సంబంధించిన ప్రభుత్వ ఆర్డినెన్సులను ఆయన వ్యతిరేకించారు స్వచ్ఛందవెల్లడి పథకమనేది అసాధారణ పరిస్థితిలో తీసుకోవలసిన అసాధారణ చర్య అని పదేళ్ళ క్రితం వాంఛూ కమిటీ చెప్పింది దేశంలో గుప్తధనం రు7 వేల కోట్లు ఉందని వాంఛూ కమిషన్ అంచనా వేయగా అది రు. 14 వేల కోట్లుంటుందని అదే కమిషన్ సభ్యుడు శ్రీ రంగనేకర్ చెప్పినట్లు చంద్రప్పన్ పేర్కొన్నారు

రు. 25 వేల కోట్ల గుప్త ధనం

గత దశాబ్దంలో ఒక్కొక్క ఏడాది గడుస్తున్నకొద్దీ కనీసం వెయ్యికోట్ల రూపాయల నల్ల డబ్బు పెరుగుతోంది ప్రస్తుతం చలామణీలో ఉన్న గుప్త ధనం రు 25 వేల కోట్లు సునాయాసంగా ఉంటుంది స్వచ్ఛంద వెల్లడి పథకంకింద రు 14 0 కోట్లు బయటపడాయి అంటే ఆర్డినెన్సు తర్వాత బయటపడ్డ నల్ల డబ్బు మొత్తం గుప్త ధనంలో రెండుశాతానికి మించిలేదని నిపుణులే తెలిపినట్లు శ్రీ చంద్రప్పన్ వెల్లడి చేశారు

మదురై జనవరి 19

సంఘ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నందుకుగాను తమిళనాడు పి సి సి కార్యవర్గ సభ్యులు కె లక్ష్మీనరసింహన్‌ను కాంగ్రెస్‌నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మదురై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎ రవిరామ్ నేడిక్కడ ప్రకటించారు

పశ్చిమ గోదావరి జిల్లా

బెల్లం ఉత్పత్తిదారుల మహాసభ

మార్టేరు (మహాదేవటాకీస్) లో

20-1-76 మంగళవారం 12 గంటలకు జరుగును

జిల్లాలోని ప్రజాప్రతినిధులు రైతు నాయకులు హాజరిగుదురు కావున జిల్లాలోని రైతు సోదరులు బెల్లం ఉత్పత్తి దారులంతా మహాసభకు వచ్చి జయప్రదం చేయవలసిందగా కోరుతున్నాను

మద్దాల వెంకటస్వామి
ఆంధ్రప్రదేశ్ బెల్లం ఉత్పత్తిదారుల
ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర

1976 జనవరి 20 మంగళవారం

తెలుగు రంగస్థలి

ఒక జాతి సంస్కృతీ స్థాయిని తెలుసుకోవాలంటే

ఆదేశ నాటకరంగం ఒక దిక్సూచివంటిదని పెద్దలుచెప్పిన నానుడి ఈ కోణం నుండి తెలుగు నాటకరంగాన్ని చూస్తే ఎవరికైనా నిరాశ కల్గడం సహజం బళ్ళారి రాఘవలాంటి ఉత్తమోత్తమ కళాకారుల, ప్రజానాట్యమండలిలాంటి సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న తెలుగు నాటకరంగం ఇవాళ నాలుగురోడ్ల కూడలిలోవుంది ఎటు అడుగెయ్యాలో తెలియని అయోమయంలో వుంది

గతంతో పోల్చిచూస్తే నేడు తెలుగు నాటకరంగం విస్తృతిలోనూ, నిపుణతలోనూ ఎంతో పెరిగింది ఆధునిక సాంకేతిక విజ్ఞానం కూడా ఇందుకు దోహదం చేస్తోంది అయినా వెనుకపట్టుఎందుకు పట్టింది?

నటులు, నాటక సమాజాలలో సామాజిక దృష్టి, సాంఘిక ప్రయోజనం గూర్చిన అవగాహన, వస్తుప్రాధాన్యత పట్ల శ్రద్ధ తరవడటం, పరిషత్‌ల ప్రదర్శనలకే పరిమితం కావడం ఇందుకు ఒక కారణమైతే, అనువైన ప్రదర్శనశాలలు, ప్రోత్సాహం కొరవడటం మరో కారణం

ఈ వాస్తవాలను దాటవేసేందుకై నాటకరంగాన్ని సినిమా దెబ్బతీసిందని వాదించేవారు లేకపోలేదు వారి వాదన వాస్తవ విరుద్ధమని బొంబాయి, కలకత్తా, మద్రాసు, కేరళ నాటకరంగం నిరూపిస్తోంది సామాజిక వాస్తవికతకు దర్పణం పడుతూ, ఉత్తమ అభిరుచుల్ని, విలువలను సృష్టించేదిగా ఆలోచనలను రేకెత్తించేదిగా నాటకరంగం వున్ననాడు ప్రజాదరణ లభిస్తుందనుట నిర్వివాదాంశం

అయితే కళాకారుడు ఎదగడానికి, అతనికవసరమైన ఉపకరణాలను అందుబాటులో వుంచవలసిన బాధ్యత ప్రభుత్వానిది నామమాత్రపు ధనంతో, సంగీత నాటకఅకాడమీ ఏర్పాటుతో తన బాధ్యత తీరినట్లుగా భావించింది కళాపోషణమాట అటుంచి ముఠాతగవులకు అది పరిమితమైంది ఒక్క 'రవీంద్ర భారతి'ని మినహాయిస్తే రాష్ట్రంలో మరెక్కడా అనువైన రంగస్థలం లేకపోవడం శోచనీయం

మారుతున్న అభిరుచులు, ప్రదీప్తిచెందుతున్న చైతన్యానికి అనుగుణంగా నాటకరంగాన్ని మలిచి, జనరంజకంగా ప్రదర్శనల్ని నిర్వహించాలంటే ఇది ప్రాథమికావసరం ఇటువంటి రంగశాలల కొరకు తెలుగు కళాకారులు దీర్ఘకాలంగా చేస్తున్న ఆలాపన ఇప్పటికి ప్రభుత్వం చెవికెక్కినట్లు కన్పిస్తోంది ప్రతి జిల్లా కేంద్రంలో రు 10 లక్షల వ్యయంతో ఆధునిక రంగశాలలు నిర్మించే పథకాన్ని రూపొందించడం, దాన్ని అమలులో పెట్టడానికి సత్వర చర్యలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రు 5 లక్షలు తిరుపతి తిరుమల దేవస్థానం రు 2½ లక్ష ఇస్తాయి స్థానికులు రు 2½ లక్ష ఇచ్చినప్పుడే ఆ సహాయం లభిస్తుంది వెనుకబడిన ప్రాంతాల విషయంలో దీనికి కొంత సడలింపు అవసరంగా కన్పిస్తోంది

ఈ రంగశాలల నిర్వహణకు స్థానికులతో కమిటీలు వేయనున్నారు వీటిలో స్థానిక కళాకారులకు, సమాజాలకు తగు ప్రాతినిధ్యం వుండేట్లు ప్రభుత్వం చూడాలి దీనితోపాటు రవీంద్ర భారతిలా నాలుగు గంటలకు రు 250 అద్దెపద్ధతి అనుసరిస్తే ఆశించిన ప్రయోజనం నిష్ఫలమౌతుంది జిల్లా కేంద్రాల విషయంలో ఈ మొత్తాన్ని తగ్గించాల్సిన అవసరంవుంది

కేవలం రంగశాలల నిర్మాణంతోనే ప్రభుత్వం బాధ్యతను విడవాడక, ప్రతి తాలూకా, సమితి, మున్సిపల్ కేంద్రాల్లో అనువైన ఒక ఆరుబయలు రంగస్థలం, ప్రతి పంచాయతీలో నాటక ప్రదర్శనకు ఉపకరించేరీతిలో ఒక శాశ్వత వేదిక నిర్మాణానికి విధిగా పూనుకోవాలి ఈబాధ్యతను స్థానిక సంస్థలపై వుంచాలి ఈచర్య నాటకరంగ పురోభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది

కీలకాయుధాల పరిమితికి సోవియట్ కృషి

మాస్కో జనవరి 19

కీలకాయుధాల పరిమితి చర్చలలో మరో ప్రగతిని సాధించేందుకు సోవియట్ యూనియన్ సాధ్యమైనదంతా చేస్తుందని ప్రావ్దా తెలిపింది

ఆయుధపోటీ నివారణపైనే సౌమనస్యత ఆధారపడి వుందని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ మాస్కో పర్యటన సందర్భంగా ప్రచురించిన వ్యాసంలో ప్రావ్దా తెలిపింది

రెండు దేశాలకు అనుకూలమైన అంశాలపై కిసింజర్ చర్చలు జరుపుతారని ప్రావ్దా పేర్కొంది

ఆయుధపోటీ నివారణకు దోహదంచేసే ఒప్పందం అత్యంత ముఖ్యమైనది దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఈ ఒప్పందాన్ని దృష్టిలో ఉంచుకోకపోతే సోవియట్ అమెరికా సంబంధాలలో యితర పురోగమనాలకు అర్థమే లేకుండా పోతుంది

ఆయుధపోటీ నివారణ నిర్మాణాత్మక చర్యలు అవసరం రెండు పక్షాల చిత్తశుద్ధికి యిదే గీటురాయిగా వుంటుంది

సోవియట్ యూనియన్ తన వంతుగా ఆయుధాల పరిమితిపై ఒప్పందం సాధించేందుకు సాధ్యమైనదంతా చేస్తుంది

ఈ సూత్రం నుండి ప్రక్కదారి పట్టరాదని సోవియట్ ప్రజలు కోరుతున్నారు రెండు దేశాల మధ్య సంబంధాలలో నూతన పురోగతి సాధించబడగలదని ఆశిస్తున్నారు అని ప్రావ్దా పేర్కొంది

స్వచ్ఛంద నిఘా దళాలు: దొంగతనాల నిరోధానికి

విజయవాడ జనవరి 17

విజయవాడలో నవోదయ కాలనీ ఎదురుగా స్టేట్ బ్యాంక్ కాలనీలో స్థానిక ప్రజలు పోలీసుల సహాయంతో స్వచ్ఛంద నిఘా దళాలను ఏర్పాటు చేసుకున్నారు

దొంగతనాలు జరగకుండా నివారించటానికి ఏర్పాటు చేసుకున్న యీ దళాలు రాత్రిపూట గస్తీ తిరుగుతున్నాయి దళాల ఏర్పాటుకు ముందు జనవరిలో ఒక దొంగతనం జరిగింది (పి ఎ)

చండీఘర్ కాంగ్రెస్ మహాసభ - అనంతర కర్తవ్యాలు

శ్రీ యస్. కె. కృష్ణన్

(భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు)

భారతదేశంలో అస్థిరపరిస్థితులు కల్పించేందుకు దేశం వెలుపలి శక్తులూ దేశం లోపలి శక్తులూ చేస్తున్న జాతీయ వ్యతిరేక ప్రయత్నాలను భారత జాతీయ కాంగ్రెసు యిటీవలి తన చండీఘర్ మహాసభలో గట్టిగా అనుద్దిగ్నంగా ఖండించింది ఈ దుష్టశక్తులకువ్యతిరేకంగా అప్రమత్తంగా వుండాలని పిలుపిచ్చింది చండీగఢ్ మహాసభలో వ్యక్తమైన ముఖ్యమైన రాజకీయ దృక్పథమదేనని చెప్పవచ్చు మహాసభలో తను ప్రసంగించినప్పుడల్లా ప్రధాని ఇందిరాగాంధీ కుట్రలూ కుహకాలద్వారా అస్థిర పరిస్థితులను కల్పించి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలను కూలద్రోయ్యడం ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూలద్రోసేందుకు అంతరంగిక అభివృద్ధి నిరోధక శక్తులకు వత్తాసు ఇవ్వడం వంటి అమెరికన్ సామ్రాజ్యవాద పద్ధతులను ఖండించి వాటిపట్ల యెంతో జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తూనే వున్నారు ఈ సందర్భంగా ఆమె బంగ్లాదేశ్ చిలీ అంగోలాలను గురించి ప్రత్యేకించి పేర్కొన్నారు

సామ్రాజ్యవాదంపై నిర్ద్వంద్వ నిశిత ఖండన

స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రను పరిశీలించినట్లయితే సామ్రాజ్యవాద నయా-వలసవాద జోక్యాన్ని గురించీ కుట్రలూ కుహకాలను గురించీ భారత జాతీయ కాంగ్రెసు యింత బహిరంగంగా యింత నిర్ద్వంద్వంగా యింతకుముందెన్నడూ ఖండించి యుండలేదు

చండీఘర్ కాంగ్రెస్ మహాసభ తీర్మానాల్లో భారతప్రజల సామ్రాజ్యవాదవ్యతిరేక ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాలను గూర్చిన ప్రత్యేక ఉద్ఘాటన కనిపిస్తుంది

భారతదేశం నేడెదుర్కొంటున్న ప్రమాదానికి సామ్రాజ్యవాద అంతర్జాతీయ వ్యూహంలోను, అలాగే కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు అస్థిత్వ కల్పన శక్తులూ, అభివృద్ధి నిరోధక శక్తులూ ప్రపంచంలో కొత్త కొత్త ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితుల కల్పనద్వారా, ఘర్షణల సృష్టిద్వారా కల్పిస్తున్న ప్రమాదానికి మధ్యగల సంబంధం కూడా స్పష్టంగా పేర్కొనబడింది

భారతదేశ స్వాతంత్ర్యానికీ సమగ్రతకూ బయటనుండి లోపలనుండి దాపురించిన ప్రమాదాన్ని గురించి వర్ణిస్తూ ప్రధాని స్వాతంత్ర్యానంతర దశలో దేశం యింతటి ప్రమాదాన్ని ముందెన్నడూ ఎదుర్కొని ఉండలేదు అన్నారు పరిస్థితులు ఎంత ప్రమాదకరంగా ఎంత తీవ్రంగా వున్నాయో మారుమూల గ్రామాల్లోని ప్రజలు సైతం గుర్తించాలని ఆమె కోరారు విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ ఇంతకుముందు యితరచోట్ల ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నుకోబడిన ప్రభుత్వాలను కూలద్రోయ్యడం వంటి ఘాతుక కార్యకలాపాల్లో పాల్గొన్నవారు ఈనాడు భారతదేశంలో వున్నారని ప్రధాని వెల్లడించారు

దేశంలో అస్తవ్యస్త పరిస్థితులను కల్పించాలని కోరే శక్తులు సైతం పూర్తిగా అణచివేయబడలేదనిప్రధానిస్పష్టంచేశారు నిషేధం విధించిన తర్వాత కూడా ఆర్ ఎస్ ఎస్ వంటి సంస్థలు ఈ నాటికీ తమ కార్యకలాపాలను రహస్యంగా కొనసాగించడమే కాకుండా ఇంతకు ముందెన్నడూ ప్రవేశంలేనిచోట కూడా యిప్పుడు గట్టిగా నిలదొక్కుకుంటోంది అని ప్రధాని వెల్లడించారు

విస్పష్టమైన విశ్లేషణ ఆచరణ ప్రసక్తి శూన్యం

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ప్రమాదాన్ని గురించి యింతటి విస్పష్టమయిన విశ్లేషణ తర్వాత ఈ ప్రమాదాన్ని ఎదుర్కొని ఓడించడానికిగాను తక్షణం చేపట్టాల్సిన ఆచరణాత్మకమైన చర్యల ప్రసక్తికూడా వుండవలసింది కాని యీ దిశలో మాత్రం చండీఘర్ నిర్ణయాలు అరకొరగా వున్నాయని చెప్పాల్సివుంది

దేశ స్వాతంత్ర్య సమగ్రతలకు ప్రస్తుతం ఏర్పడ్డ ప్రమాద దృష్ట్యా దేశంలోని ప్రగతిశీల దేశభక్తియుత శక్తులన్నింటి, సామ్రాజ్యవాద- వ్యతిరేక శక్తులన్నింటి ఐక్యతా సాధన తక్షణావసరం 1969 నాటి నుండి జరిగిన ఘటనలను తీసుకున్నా గత రెండేళ్ళ అనుభవాలను ప్రత్యేకించి ఆంధ్ర బీహార్‌లలోను యితర చోట్ల జరిగిన వాటిని తీసుకొన్నా ఒక విషయం స్పష్టంగా బోధపడుతుంది దేశంలోపలి మితవాద అభివృద్ధి నిరోధక వామపక్ష అవకాశవాద శక్తుల కూటమినీ అది లేవదీసే [illegible] విజయవంతంగా ఎదుర్కొని, తిప్పికొట్టడమన్నది ఫాసిస్టు వ్యతిరేక ప్రజాతంత్రశక్తులను విస్తృత స్థాయిలో సమీకరించినప్పుడే సాధ్యమవుతుందన్నదే ఆ అంశం దేశమంతటా జరిగిన ఫాసిస్టు వ్యతిరేక మహాసభల్లోను వాటికి శిఖరప్రాయంగా పాట్నాలో జరిగిన అంతర్జాతీయ ఫాసిజం వ్యతిరేక మహాసభలోనూ ఈ శక్తుల మహత్తరైక్యత ప్రతిబింబించింది

ఫాసిస్టు వ్యతిరేక శక్తుల ఐక్యతకు పిలుపివ్వ యుండాల్సింది

ఈ ఐక్యతను ఇంకా ముందుకు తీసుకుపోవలసిందిగా దృఢతరం చెయ్యాల్సిందిగా చండీఘర్ మహాసభ ఉత్తేజకరమైన పిలుపివ్వ యుండాల్సింది

కాని అటువంటి పిలుపేమీ చండీఘర్ కాంగ్రెస్ యివ్వలేదు ఫాసిస్టు సవాలును ఎదుర్కోవడంలో దేశంలోని విదేశాల్లోని ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తులిచ్చిన ఉత్సాహపూరిత బహిరంగ సహాయం పట్ల కాంగ్రెస్- ప్రగాఢ అభినందన ప్రకటనతో చండీఘర్ రాజకీయ తీర్మానం ప్రారంభమై ఈ తోడ్పాటును విలువైనదిగా పరిగణిస్తున్నాం, దాని యిక ముందు యివ్వబోతున్న తోడ్పాటుకు స్వాగతం పలుకుతున్నాం అనడంతో సరిపెట్టుకుంది

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ప్రమాదందృష్ట్యా జాతిఅత్యంతజాగరూకంగా వుండాలని ప్రధాని నొక్కి చెప్పారు ఇందుకు గాను ప్రజాతంత్ర ఫాసిస్టు వ్యతిరేక శక్తులన్నీ పూనుకొని, ప్రజల్లో విస్తృతమైన రాజకీయ ప్రచారం చెయ్యాల్సివుంది తద్వారా వారిని బాహ్య అంతరిక అభివృద్ధి విరోధక శక్తులకు వ్యతిరేకంగాకార్యాచరణలోకి సమీకరించాల్సి వుంది అంతే ఎమర్జెన్సీని దేశ శత్రువులకు వ్యతిరేకంగా ప్రయోగించాల్సి వుంది ప్రగతిశీల పాసిస్టు వ్యతిరేక పార్టీలకూ శక్తులకూ పూర్తి ప్రజాతంత్ర హక్కులను కల్పించాలి సామ్రాజ్యవాద శక్తుల్నీ నయా సామ్రాజ్యవాద కుట్రలనూ భగ్నం చెయ్యడానికి ఇదొక్కటే మార్గం

పూర్తి భిన్నంగా వున్న వాస్తవాలు

అయితే ఈనాడు దేశంలో జరుగుతున్న దేమిటంటే యిందుకు పూర్తిగా భిన్నంగా వుంది ఆర్ ఎస్ ఎస్ ఆనందమార్గ సానుభూతిపరులూ క్రియాశీలురైన అనుచరులూ అధికార శ్రేణుల్లోను కాలేజీలోను యూనివర్శిటీలోను ఉన్నత పదవుల్లో యింకా తిష్టవేసుకొని బైరాయించే వున్నారు వాళ్ళని ఏరిపారేసేందుకు ప్రజాతంత్ర పార్టీలూ లౌకిక శక్తులూ చేసిన ప్రయత్నాలన్నీ కాంగ్రెసుపాలనసాగుతున్న రాష్ట్రాల్లో సైతం విఫలమేఅయ్యాయి అదే సమయంలో పాసిస్టువ్యతిరేక రాజకీయపార్టీలకు ట్రేడ్ యూనియన్లకూ సభలూ సమావేశాలూ ప్రదర్శనలూ జరుపుకోవడానికి సైతం అనుమతి నిరాకరించబడుతోంది పోతే నిరంకుశాధికార వర్గం, ఎమర్జెన్సీని కార్మిక వర్గానికి పట్టణవాసపేదలకు పూరిగుడిసెల్లో నివసించేవారికి చిన్నచిన్న అంగళ్ళవారికి, చిన్నచిన్న స్టాళ్ళు పెట్టుకున్న వాళ్ళకీ, చిన్న కొంపలు కలిగిన తక్కువ మధ్యతరగతి, ఆదాయం వచ్చే వారికీ వ్యతిరేకంగా ఎమర్జెన్సీని దుర్వినియోగం చేస్తోంది నిరంకుశాధికారవర్గం తను చూపే జాగరూకతను అప్రమత్తతను సరిగా ఎవరిపై చూపాలో వారిపైనే ఫాసిస్టు వ్యతిరేక శక్తులపైనే చూపిస్తుంది

అటువంటి రాజకీయ వాతావరణమే ఇక ముందు కూడా కొనసాగినట్లయితే ప్రజాతంత్ర శక్తులు నిరుత్సాహపడటానికీ అభివృద్ధి నిరోధక, నయా సామ్రాజ్యవాదశక్తుల పునాది బలపడటానికే అది త్రోవతీస్తుంది

చండీఘర్ కాంగ్రెస్ మహాసభ 20 అంశాల కార్యక్రమం అమలు యొక్క ప్రాముఖ్యాన్ని సరిగానే వక్కాణించింది భారతీయ ప్రజల భూస్వామ్య వ్యతిరేక పోరాటాల ప్రాముఖ్యాన్ని కూడా బాగానే ఉద్ఘాటించి చెప్పింది కానైతే యీ అమలు కార్యక్రమం ఏ మేరకు జరిగిందన్న విషయాన్ని సమీక్షించేందుకుగాని యీ అమలు క్రమంలో ప్రత్యేకించి అడ్డంవస్తున్న ఆటంకాలేమిటో తెల్పుకునేందుకుగాని ఖచ్చితమైన ప్రయత్నం జరగలేదు తత్ఫలితంగా ప్రజలనూ, ప్రజాతంత్ర ప్రజా సంఘాలను అమలు కార్యక్రమంలో సమైక్యంగా పాల్గొనేలా చూడటం క్రింది స్థాయిలో అమలు క్రమాన్ని ఆచరణలో పెట్టేందుకుగాను ప్రజా కమిటీలను బాగా ఏర్పాటుచేయడం వంటి ఆచరణాత్మక కర్తవ్యాల ప్రసక్తే మొత్తం చర్చలన్నిటిల్లోనూ లోపించింది కాంగ్రెస్ అధ్యక్షులు బారువా తన పార్టీ వారందరికీ 20 అంశాల కార్యక్రమాన్ని అమలుజరిపే విషయంలో పూర్తిగా నిమగ్నులు కావలసిందిగా ఉత్తేజపరచడంతోను ఈ విషయంలో తప్పటడుగువేసినట్లయితే వారే కాకుండా కాంగ్రెసు సంస్థ కూడా మునిగి పోతుంది అని హెచ్చరించడంతోను సరిపెట్టుకున్నారు

కాంగ్రెస్ నాయకత్వం ప్రారంభదశలో ఏ ఆర్థిక కార్యక్రమం అమలుఆవశ్యకతను నొక్కివక్కాణించిందో ఆ 20అంశాలఆర్థిక కార్యక్రమంఅమల్లోప్రజలు పాల్గొనే క్రమం ఇంకా ప్రారంభం కాలేదన్న విషయం అందరికూ తెలిసిందే 20 అంశాల కార్యక్రమం అమలుకు సంబంధించినంతవరకు ప్రధానంగా నిరంకుశాధికార్లకే అన్ని బాధ్యతలు వదలేశారు ప్రధానంగా అంతా వారి మీదనే ఆధారపడివుంది

అసలు ప్రమాదం అంతా అక్కడే వుంది

చండీఘర్‌లో ఆమోదించబడిన ఆర్థిక తీర్మానం ప్రయివేటు రంగంలోని సామాజిక చైతన్యంగల వర్గాల పాత్ర కొనసాగింపు గురించి ప్రస్తావించారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ అంశాన్ని వివరిస్తూ ప్రభుత్వ విధానాల్లో మితవాదం వైపుకు మొగ్గు లేదని స్థూలంగా మధ్యేమార్గ సామ్యవాద విధానాలను అవలంబించడం కొనసాగిస్తామని నిక్కచ్చిగా చెప్పారు

ఈ సందర్భంగా ఒక ప్రశ్న అడగడం అసందర్భం కాదనుకుంటా

ప్రైవేటు రంగంలో తిష్టవేసుకున్న బలమైన గుత్తసంస్థలు ముఖ్యంగా జౌళి, పంచదార, జూట్ మందులు, ఫార్మస్యూటికల్స్ వగైరా గుత్తసంస్థలు ఇటీవలి కాలంలో ఏ మాత్రం సామాజిక చైతన్యం ప్రదర్శించాయి?

ఇటీవలి కాలంలో జౌళి, పంచదార జూట్ పరిశ్రమాధిపతులు అత్యంత అజ్ఞాకరమైన అసమర్థనీయమైన రాయితీలు ప్రకటించినప్పటికీ వారుమరికొన్ని రాయితీలకై అర్రులు చాచుకున్నారు అంతేకాదు పెద్దయెత్తున ఏకపక్షంగా లేఆఫ్‌లకు, మూసివేతలకు రిట్రెంచ్‌మెంట్లకు పాల్పడుతున్నారు నేషనల్ ఎపెక్స్ బాడీ నిర్ణయాలను త్రోసి రాజంటూ వారు పైచర్యలకు ఒడిగట్టుతున్నారు

ఇటీవల జనవరి 10 న న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ ఎపెక్స్ సంస్థ సమావేశంలో ఈవిషయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రస్తావించవలసి వచ్చింది కూడా

రెండేళ్ళ క్రితం జౌళి పరిశ్రమ అంతకుమును పెన్నడూ లేని విధంగా అపారమైన లాభాలను ఆర్జించింది కానీ అప్పుడు ధర తగ్గించడానికి పరిశ్రమ యజమానులు చేసింది శూన్యం ఇప్పుడేమో 'మాంద్యం-మాంద్యం' అంటూ గగ్గోలు పెడుతున్నారు అని ప్రధాని శ్రీమతి గాంధీ ఆ సమావేశంలో స్పష్టీకరించారు కొన్ని రంగాలలో పారిశ్రామిక యజమానులు పరిశ్రమలపట్ల దీర్ఘకాలంగా పూర్తి నిర్లక్ష్యం ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారని కూడా ఆమె అన్నారు

ఇటీవల రాజ్యసభలో చేసిన ఒక ప్రకట

(మిగతా 5వ పేజీలో)

దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ భూములపై త్వరలో ఆర్డినెన్సు

తూర్పుగోదావరిజిల్లా కౌల్దార్ల ద్వితీయమహాసభడిమాండు

[విశాలాంధ్ర విలేకరి]

కాకినాడ జనవరి 19

దేవాదాయ ధర్మాదాయ వక్ఫ భూములపై ఆర్డినెన్సు త్వరలో ప్రకటించవలసిందిగాను ఆ భూముల శిస్తు బకాయిలపై త్రైపాక్షిక కమిటీలను నియమించవలసిందిగాను ప్రభుత్వాన్నికోరుతూ తూర్పుగోదావరిజిల్లా దేవదాయ ధర్మాదాయ వక్ఫ సంస్థల భూముల కౌల్దార్ల ద్వితీయ మహాసభ తీర్మానించింది

పై మహాసభ కాకినాడ అన్నదాన సమాజంలో యీ నెల 17 వ తేదీన జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు అధ్యక్షతన జరిగింది

రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు శ్రీ వై వి కృష్ణారావు ఎం ఎల్ ఏ హాజరైనారు జిల్లాలోని 10 తాలూకాల నుండి సుమారు నాల్గువందల మంది కౌలుదార్లు హాజరైనారు

శ్రీ అల్లూరి వెంకట్రామరాజు మాట్లాడుతూ జిల్లాలో దేవాదాయ ధర్మాదాయ వక్ఫ సంస్థలకు చెందిన 24 వేల ఎకరాల భూములు కలవనీ లెక్కల దాఖలా ప్రకారం కౌలుదార్లు 5,400 మంది వున్నారని అసలు కౌలుదార్లు 8 వేలవరకువున్నారనీ వీరిలోచాలాకాలంనుండి కౌలుదారుగావున్న వారువున్నారనిచెప్పారు పొశర్లపూడి సత్రం భూములకు కౌలుదారుగా 200 సంవత్సరాల నుండి వున్నారని వీరుకూడ అనేక ఇబ్బందులకు గురి చేయబడుతున్నారని కౌలుదార్లపై ఏ విధంగా బకాయిలు మోపబడుతున్నాయో సోదాహరణంగా వివరించి దేవస్థానపు అధికార్లు ట్రస్టీలు చేయు జులుంను నిశితంగా ఖండించారు వారి అక్రమాలను బహిరంగ పరచాలని చెప్పారు

రాష్ట్ర రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై వి కృష్ణారావు దేవాదాయ, ధర్మాదాయకౌలుదార్ల సంక్షేమం కోసం తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు ఆంధ్ర కౌలుదార్ల చట్టంలో కౌలుదార్లకున్న హక్కులను తెలియజేసి అవి తెలియక కౌలుదారులు నష్టపోతున్నారనీ చట్టంలోని ప్రజా ప్రయోజనాలను వివరిస్తూ అందుకై పోరాటాలు జరిపేందుకు రైతు సంఘం బలీయంగా వుండాలని చెప్పారు రైతులోకం పత్రిక ప్రయోజనాలను వివరించారు

మతం, భక్తి వ్యక్తిగత సమస్యలను ప్రభుత్వం పోషించ నవసరం లేదనీ భక్తులు పోషించుకోవాలని చెప్పారు

కౌలుదార్ల అక్రమ తొలగింపులకు, బకాయిల రద్దు కొరకు పోరాడవలసి యున్నదని, పోరాటాలు లేకుండా హక్కులు పొందుట జరుగలేదని తెలిపారు ఎస్టేటు రద్దు చట్టం గురించి జరిపిన పోరాటాలు వివరించి సంఘటితమైన రైతు సంఘాలు గ్రామ గ్రామాన ఏ [illegible] సంఘాలు ఏర్పరచు [illegible] మాలు నడిపవలసిందిగా ఉద్బోధించారు పండగ రోజులలో సైతం రెవిన్యూ అధికారులు బకాయిల వసూళ్ళ నిమిత్తంచేస్తున్నజులుం ఖండించారు

తర్వాత వివిధ తాలూకాలనుండి వచ్చిన కౌలుదార్లు ఆయా ప్రాంతాలలో కౌలుదార్లు పడుతున్న కష్ట నష్టాలను తెలిపారు

కౌల్దారు బకాయిలపై పాక్షిక కమిటీలను నియమించాలనీ దేవాదాయ ధర్మాదాయ వక్ఫ భూములపై ఆర్డినెన్సు త్వరలో ప్రకటించవలసిందిగా కోరుతూ తీర్మానించారు

డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ భూపతిరావు సందేశమిస్తూ పొగాకు మిర్చి రేట పెంపుకు ఆందోళన జరపాల్సిన అవసరమున్నదని అన్నారు అంతేగాకుండా సీలేరు జాలిపెరు రిజర్వాయర్లు నిర్మించే విషయమై ముఖ్యమంత్రికి టెలిగ్రాము ఇవ్వాలని కోరారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచలంలో మార్కెట్ యార్డు పనిచేయక పోవడంవలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెక్‌పోస్టులు రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అంతేగాకుండా ఆర్థిక వ్యత్యాసాలకు వ్యతిరేకంగా రైతులు ముందుకు వచ్చి పోరాడాలని కోరారు

తీర్మానాలు

వాణిజ్య పంటలపై విధించిన కొత్త పన్నులను రద్దుచేయాలని, వ్యవసాయానికి కావాల్సిన ఎరువుల క్రిమిసంహారక మందుల ధరలు విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాలని సహకార సెంట్రల్‌బ్యాంకు భూమి తనఖా బ్యాంకువారు అప్పుల వసూళ్ళ పద్ధతిలో వాయిదాల విషయంలో మార్పులు చేయాలని ఇంకా మరికొన్ని తీర్మానాలను సదస్సు ఆమోదించింది.

భూమి శిస్తు రద్దు

తిరువూరుతాలూకా రైతు సదస్సు డిమాండ్

తిరువూరు, జనవరి 13

ప్రస్తుత ఖరీఫ్‌సీజన్‌లో మెట్ట ప్రాంతాలలో వేసిన పంటలు చేతికివచ్చేతరుణంలో అధికవర్షాలవల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున భూమిశిస్తురద్దుచేయాలని 5 ఎకరాల లోపు రైతులపై ధాన్యం లెవీ రద్దు చేయాలని తిరువూరుతాలూకా రైతుసదస్సు డిమాండ్ చేసింది

ఈ నెల 12 కంభంపాడులో జరిగిన సదస్సుకు పొన్నగంటి అప్పారావు అధ్యక్షత వహించారు

ధాన్యం రేటు క్వింటాల్‌కు ముతక ధాన్యానికి రు. 90, మేలోరి ధాన్యానికి రు 100 గా ధరను నిర్ణయించాలని, పండ్ల తోటలపై మొక్కవేసిన 7 సంవత్సరాల తర్వాతనే వాణిజ్య పంటల పన్ను వసూలుచేయాలని సదస్సు కోరింది

తొలుత సదస్సు ఉద్దేశాన్ని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు వివరించారు

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కంఠంనేని అచ్యుతరామయ్య సదస్సును ప్రారంభిస్తూ రైతుల వ్యవసాయ అవసర వస్తువుల ధరలు భూమిశిస్తు విపరీతంగా పెరుగుతూ వుండగా, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు

ప్రతినిత్యం రైతు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు రైతు సమస్యల పరిష్కారానికి రాజకీయ విభేదాలను విస్మరించి ఆందోళన సాగించాలి ఉద్యమ స్వరూపం లేనిదే సమస్య పరిష్కారంకాదు

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23 న ప్రభుత్వ కార్యాలయాలముందు రైతు సంఘం ఆధ్వర్యాన జరిగే ప్రదర్శనలను విజయవంతం చేయవలసిందిగా కోరారు

జిల్లావిద్యుచ్ఛక్తివాడకందార్ల రైతుసంఘ కన్వీనర్ శ్రీ అర్వపల్లి కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు

తర్వాత శ్రీ పొన్నగంటి అప్పారావు కన్వీనర్‌గా 14 మందితో కన్వీనింగ్ కమిటి ఎన్నుకోబడింది

కేరళ ప్రభుత్వ భూసంస్కరణల అమలు సద్యఃఫలితాలు

కుట్టనాడ్ వ్యవసాయ కార్మిక సహకార క్షేత్రాలలో తొలి వరిపంట కోతల సంరంభం

—శ్రీ అచ్యుతమీనన్‌చే ప్రారంభం

అలెప్పీ జనవరి 18

కేరళలో వరిధాన్యం పండే కుట్టనాడు సమీపంలో ఏర్పాటు చేసిన సహకార వ్యవసాయక్షేత్రాలలో అత్యంతఉత్సాహపూరిత సంరంభ వాతావరణంలో ప్రప్రథమంగా వరికోతలు ప్రారంభమయ్యాయి

వ్యవసాయరంగంలోనే ఒక విప్లవంగా పేర్కొనతగిన యీ వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు కేరళ వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగు పరచేందుకు శ్రీ సి అచ్యుతమీనన్ ముఖ్యమంత్రిత్వం క్రింద ఐక్యసంఘటన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో యీ ప్రాజెక్టు మరొక మైలురాయి

రంగురంగుల కాగితాలు జెండాలతో అలంకరించిన 100 బోట్లతో ఏర్పాటు చేయబడిన బ్రహ్మాండమయిన ప్రదర్శనతో ముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుతమీనన్‌ను నేటి ఉదయం అలెప్పీ నుండి సహకార వ్యవసాయ క్షేత్రాల వద్దకు తోడ్కొని వెళ్ళారు

అక్కడి చిత్తిరాయల్ అనే సహకార క్షేత్రంలో అచ్యుతమీనన్ మొదటి ఎకరా వరికోతకార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు

కేరళ భూసంస్కరణల చట్టం క్రింద లభించిన మిగులు భూములలో రాణి చిత్తిర మార్తాండం అనే పేరులో మూడు సహకారక్షేత్రాలు ఏర్పాటుచేసి భూములు లేని వ్యవసాయ కార్మికులు ఏర్పాటు చేసుకున్న సహకార వ్యవసాయ సంఘాలకు వాటిని స్వాధీన పరిచారు

ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులను జాతీయం చేస్తుందని కొన్ని ప్రాంతాలలో వ్యక్తమైన భయాందోళనలకు ఎట్టి ఆధారం లేదని శ్రీ అచ్యుతమీనన్ ఆ సందర్భంగా చేసిన ప్రసంగంలో తెలియ జేశారు

గరిష్ట పరిమితికి మించకుండా వున్న భూకమతాలలో రైతాంగం స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకోవచ్చుననీ, ఉత్పత్తిని అధికం చేయడానికి రైతాంగం జరిపే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందచేస్తుందనీ స్పష్టం చేశారు

ప్రత్యేకించి కుట్టనాడులోవున్న పరిస్థితుల దృష్ట్యా, చిన్న రైతాంగం కలిసి సంయుక్తంగా వ్యవసాయం చెయ్యడం ప్రయోజనకరమని ఆయన చెప్పారు

సహకార వ్యవసాయ క్షేత్రాలు తక్కువ ఖర్చుతో గరిష్టస్థాయిలో పంటలు పండించవలసిందిగాను స్వయం పోషకత్వంగా తయారయ్యేందుకు ప్రయత్నించవలసిందిగాను అచ్యుతమీనన్ విజ్ఞప్తి చేశారు

దున్నేవానికి భూమి యాజమాన్యపు హక్కులను అమలు చేయడం కేరళ ప్రభుత్వం చేసిన భూ సంస్కరణలలో చరిత్రాత్మక ఘటన అని రాష్ట్ర హోం మంత్రి శ్రీ కె కరుణాకరన్ ప్రసంగిస్తూ చెప్పారు

ఈ పథకం క్రింద 1600 మంది భూమిలేని వ్యవసాయ కార్మికులకు వ్యవసాయానికి వీలుగా 0 40 హెక్టార్లు అంటే ఒక్కొక్కరికి ఒక ఎకరం భూమి ఏర్పాటు చెయ్యబడింది

ఈ భూమికి ప్రభుత్వ సహాయం సహకార రుణం కూడా అందచేయబడింది

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ బేబీ జాన్ యీ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు

ఉక్కు పరిశ్రమపై బ్లూ ప్రింట్

ఈ సంవత్సరాంతానికి సిద్ధం!

న్యూఢిల్లీ జనవరి 18

దేశంలోని ఉక్కు పరిశ్రమ 21 సంవత్సరాలకార్యక్రమానికి సంబంధించిరూపొందించబడుతున్న బ్లూ ప్రింట్ ఈ సంవత్సరాంతానికి సిద్ధంకాగలదని భావించబడుతోంది

80 వ దశాబ్దంలో దేశంలో ఉక్కు పరిశ్రమ విస్తరణకై ఉక్కు గనులమంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ సూచనలతో స్టీల్ అథారిటీ ఇండియా రూపొందించినట్లు ఒక అధికార ప్రకటన తెలిపింది ఆర్థికాభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలకు అవసరమైన మూలవనరుగా యీ పత్రం వినియోగించబడుతుంది

భిలాయ్ విస్తరణ

ప్రస్తుతంవున్న 20 లక్షల 5 లక్షల టన్నుల శక్తినుండి 1978 79 నాటికి 40 లక్షల టన్నులకు భిలాయ్ ఉక్కు కర్మాగారం ఇప్పటికి 40 లక్షల 70 వేల టన్నులకు బొకారో విస్తరణ కొనసాగించబడిన ఎంపవర్డ్ ముసాయిదా ప్రణాళికలో అవకాశం కల్పించబడ్డాయి ప్రస్తుతం వున్న సమగ్ర ఉక్కు కర్మాగారాల మొత్తం శక్తి 80 లక్షల 9 వేల టన్నులు భిలాయ్ బొకారోల విస్తరణవల్ల అదనంగా 60 లక్షల 25 వేల టన్నులు లభిస్తుంది

విశాఖపట్నం విజయనగరం సేలంల వద్ద నూతన కర్మాగారాల పని 6 వ ప్రణాళికలోనే ప్రారంభమవుతుంది

నిజాలు దాటవేస్తున్న కరుణానిధి

సిద్ధార్థ శంకర్‌రే విమర్శ

కలకత్తా జనవరి 18

తమిళనాడులో కానీ పశ్చిమ బెంగాల్‌లో కానీ, భారత్‌లో మరెక్కడైనా విచ్ఛిన్నకర వేర్పాటువాద శక్తుల ముప్పుగురించి హెచ్చరించడంలో తనకు తప్పేమీ కనిపించలేదని ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే నేడిక్కడ అన్నారు

మద్రాసులో ఇటీవల తన ప్రసంగంపై తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటనకు ఆయన సమాధానమిచ్చారు జాతీయ కాంగ్రెస్‌వాదిగా కాంగ్రెస్‌వాదిని ఉద్దేశించి ప్రసంగిస్తూ విచ్ఛిన్నకర వేర్పాటువాద ధోరణులను గురించి తమిళనాడులోని కాంగ్రెసుసోదరులు సోదరీమణులకుచెప్పానన్న విషయాన్ని కరుణానిధి మరిచి పోతున్నట్లుంది అన్నారు ఏది ఏమయినప్పటికీ మేం ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి ముఖ్యమంత్రులమైనప్పటికీ అందరం భారతీయ ముఖ్యమంత్రులమే భారత సమగ్రత సార్వభౌమాధికారం సమైక్యతల పట్ల అందరికీ శ్రద్ధవుంది అని ఒక ప్రకటనలో తెలిపారు

స్వాతంత్ర్య పోరాటానికి తమిళనాడు చేసిన మహత్తర సాయాన్ని ఎవరైనామరువగలరా? అంతకుమించి ఈమధ్యనే బంగ్లాదేశ్ యుద్ధకాలంలో జాతీయరక్షణకు రు 6 లక్షల నిధిని మరువగలమా, అని ప్రశ్నించారు

అన్ని విచ్ఛిన్నకర ఏర్పాటువాద యత్నాలు తమ తప్పులు తెలుసుకోకుండా అన్నిటికీ కేంద్రాన్ని నిందించే అలవాటును తీవ్రంగా ఎదుర్కొనవలసిన మాట నిజమేనని అన్నారు

ఇతర ప్రాంతాల ప్రజానీకం ఎంత జాతీయవాదులో తమిళనాడు ప్రజానీకం కూడా అంతర్జాతీయవాదులు అందువల్ల విచ్ఛిన్నకరవాదానికి పాల్పడే వ్యక్తినిగానీ పార్టీనిగానీ ప్రజలు మొత్తంగా నిరాకరించి తీరుతారని దృఢంగా చెప్పారు

భద్రాచలం డివిజన్ రైతు సదస్సు

భద్రాచలం జనవరి 19

భద్రాచలం డివిజన్ రైతు సదస్సు ఈ నెల 9 వ తేదీన భద్రాచలంలో శ్రీ కందుకూరి సుబ్బారావు అధ్యక్షతనజరిగింది

డివిజన్ కార్యదర్శి శ్రీ మందపాటి జయరామరెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పండించిన వర్జీనియా పొగాకు మిర్చి గిట్టుబాటు ధర లభించటం లేదని కేంద్ర సహకార బ్యాంకు యిచ్చే రుణాలు 60 శాతం నగదు రూపంలోనూ 40 శాతం వస్తురూపంలోను ఇవ్వడానికి బదులుగా 75 శాతం నగదురూపంగాను, 25 శాతం వస్తురూపంలోను ఇచ్చేందుకు ఆందోళన జరపాలని కోరారు

భూమి తనఖా బ్యాంకు వాయిదా మీరిన అప్పులకు పెనాల్టీలు దాఖలాలు గాక అదనంగా 10 శాతం ఇతర ఖర్చుల పేరిట నిర్బంధంగా వసూలు రద్దును కోరుతూ ఆందోళన జరపాలని కూడా అన్నారు.

డివిజన్ రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మంత్రిప్రగడ సీతారామారావు ప్రసంగిస్తూ బేరన్ పుల్లకు పెరిగిన రేట్లను తగ్గించాలని దిగువ సీలేరును ఇరిగేషన్ ప్రాజెక్టుగా మార్చి భద్రాచలం తాలూకాకు నీటి సరఫరా చేయాల్సిన అవశ్యకతను తెలిపారు

శ్రీ యలమంచి ప్రసాద్ మాట్లాడుతూ భద్రాచలం తాలూకా సర్వే సెటిల్‌మెంటు కాలేదని భద్రాచలానికి ప్రక్కనే వున్న బూర్గంపాడు తాలూకాలో ఒక రకంగాను భద్రాచలంతాలూకాలో మరోరకంగాను భూగరిష్ట పరిమితి విధించడం జరిగిందని ఒకే విధమైన పరిమితిని విధించాలని కోరారు

అత్యవసర పరిస్థితి రైతు ఉద్యమం రైతుల హక్కుల సాధన తదితర అంశాలపై శ్రీ కె రామారావు మాట్లాడారు

జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి 20 అంశాల ఆర్థిక కార్యక్రమం మూలోద్యమం రైతు సంఘాల కర్తవ్యంపై

విజయవాడ జెసీస్‌కు అవార్డు

జాతీయ సదస్సులో

విజయవాడ జనవరి 17

విజయవాడ జెసీస్ నూతన ఆఫీసు బేరర్ల పదవీ స్వీకారం ఉత్సవం నేడిక్కడ జరిగింది

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె ఎస్ రాజన్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత యివ్వాలని, మురికిపేటల మెరుగుదలకు కృషి చేయాలని యువకులకు విజ్ఞప్తిచేశారు

సమావేశానికి శ్రీ చింతా శాయిబాబా అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ కె దుర్గాశ్యామసుందర్ గత సంవత్సర కార్యక్రమాలను సమీక్షించారు

ఆగ్రాలో జరిగిన జెసీస్ జాతీయసదస్సులో విజయవాడ జెసీస్‌కు మొదటిసారిగా "మూన్ మైలేజి అవార్డు లభించిందని శ్రీ డి ఎ దినాకాను డాక్టర్ పాను ప్రెసిడెంట్ అవార్డు లభించిందని వెల్లడించారు

నూతన అధ్యక్షుడిగా శ్రీ కె రంగారావు ఉపాధ్యక్షులుగా శ్రీ యం డి నాగేశ్వరరావు డాక్టర్ టి వి వి యస్ శర్మ శ్రీ జి టి యస్ కుమార్ కార్యదర్శిగా శ్రీ ఎస్ శంకర్ సహాయ కార్యదర్శిగా శ్రీ టి వి యస్ మూర్తి కోశాధికారిగా శ్రీ డి శంకరరావులు పదవీ స్వీకారం చేశారు

సభలు-సమావేశాలు

ఏలూరు తాలూకా, విజయరాయి సహకార బ్యాంకు ఆవరణలో జనవరి 20 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు తాలూకా కరెంటు రైతుల మహాసభ జరుగుతుంది.

కబ్జా భూముల నుండి భూస్వాములు వైదొలగాలి

శ్రీ బద్దం ఎల్లారెడ్డి డిమాండ్

కరీంనగరం, జనవరి 19

కరీంనగర్ తాలూకా గుములకొండ పురంలో ఈ నెల 15 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ ఆరెల్ల ఎల్లయ్య అధ్యక్షత వహించారు.

సభలో రాష్ట్ర కమ్యూనిస్టునాయకుడు, శాసనసభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి మాట్లాడుతూ పోరంబోకు, బంజరాయి భూములను కబ్జా చేసుకున్న భూస్వాములు ఆ భూములను వదిలివేయాలని డిమాండు చేశారు.

ఆ భూములను వెంటనే పేదలకు పంచిపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయిదు ఎకరాల లోపుగల వారిని వాణిజ్య పంటల పన్నులనుండి మినహాయించాలని అన్నారు.

కరీంనగర్ జిల్లా రైతుసంఘ కన్వీనర్ శ్రీ దేశిని మల్లయ్య 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేయుటకు నవలసిన ఆవశ్యకతను వివరించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ బి. విద్యాసాగర్ కూడా ప్రసంగించారు.

అంతకుముందు వ్యవసాయ కార్మికులు గ్రామంలో ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా శ్రీ ఎల్లారెడ్డి రెండుచోట్ల పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

బహిరంగసభ అనంతరం ముల్కనూరు బుర్రకథదళం కష్టజీవి బుర్రకథను చెప్పారు.

కాళహస్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

కాళహస్తి, జనవరి 19

కాళహస్తిలోని బహదూర్ పేటలో గల శ్రీ మహాలక్ష్మి రైస్ మిల్లులో కొత్త ఆహార సంస్థ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎఫ్.సి.ఐ. క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు. ధాన్యం ఉత్పత్తిదార్ల నుండి మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు యీ కేంద్రంలో కొనుగోలు చేస్తారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

మంజూరైన నిధులను ఖర్చుచేయని స్థితి

నిజామాబాదు, జనవరి 19

తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధిమండలి అధ్యక్షులు శ్రీ పి. జగన్నాథరావు అధ్యక్షతన షెడ్యూల్డు పథకం అమలుతో సంబంధం గల జిల్లా అధికారుల సమావేశం ఇటీవల నిజామాబాదులో జరిగింది.

షెడ్యూల్డు పథకం క్రింద ఈ జిల్లాకు చిన్ననీటిపారుదల పథకాలకు రు. 4.67 లక్షలు కేటాయించగా, ఇంతవరకు రు. 1.3 లక్షలు మాత్రమే ఖర్చుచేయబడింది. అలాగే రేవుల ప్రత్యేకానికి రు. 1.35 లక్షలు మంజూరుకాగా రు. 50 511 వేలు మాత్రమే ఖర్చు చేశారు. కోతే గ్రామీణ విద్యుదీకరణ, పరిశ్రమల స్థాపనకు మంజూరు చేసిన రు. 6.9 లక్షలలో ఒక పైసా కూడా ఖర్చుచేయలేదని సమావేశంలో వెల్లడైంది.

మార్కాపురం సమితి బడ్జెట్ ఆమోదం

మార్కాపురం, జనవరి 19

ప్రకాశంజిల్లా మార్కాపురం పంచాయతీ సమితి బడ్జెట్ సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ పి. కొండారెడ్డి అధ్యక్షతన యీనెల 13 వ తేదీన జరిగింది.

సమావేశంలో 1975-76 సవరించబడిన బడ్జెట్‌ను 1976-77 బడ్జెట్‌ను ఆమోదించారు.

1975-76 సంవత్సరపు సవరించబడిన బడ్జెట్‌లో ఆదాయం రు. 28 22 590 గాను ఖర్చు రు. 22782 0 గాను చూపించబడింది.

1976-77 బడ్జెట్‌లో ఆదాయం రు. 25 420లు కాగా ఖర్చు రు. 2244410 గా చూపించారు.

రెండు సంవత్సరాల బడ్జెట్‌లో [illegible] లకు వైద్యం, ప్రజారోగ్యనిధి, సాంఘిక సంక్షేమ పథకాలకు ప్రాథమిక విద్యకు ఎక్కువ మొత్తాలు కేటాయించారు.

ఈ సమావేశంలో త్వరలో పదవీ విరమణ చేయనున్న సమితి అధ్యక్షులు శ్రీ కొండారెడ్డిని సన్మానించారు.

సన్మానసభలో ఎడవల్లిగ్రామం సర్పంచ్ శ్రీ పిచ్చిరెడ్డి ప్రభృతులు, సమితి అధ్యక్షులు చేసిన కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

అంతకుముందు ఎగువ చర్లోపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన శ్రీ అల్లు రామిరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.

గజ్జలకొండ సర్పంచ్ శ్రీ దివ్వారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

మార్కాపురం రేట్ పేయర్స్ రిట్ కొట్టివేత

ఆస్తిపన్ను వసూలు చేయరాదని మార్కాపురం రేట్ పేయర్స్ మునిసిపాలిటీపై దాఖలు చేసిన రిట్ దరఖాస్తును మేజిస్ట్రేటు శ్రీ యన్. పెద్దారెడ్డి యీనెల 12 న విచారించి కొట్టివేశారు. మునిసిపాలిటీకి ఖర్చులు చెల్లించాలని కూడా తీర్పు యిచ్చారు.

నిజామాబాద్ నుండి బాడ్సి గ్రామానికి ఆర్.టి.సి. బస్సు

(విశాలాంధ్ర విలేకరి)

నిజామాబాదు, జనవరి 7

నిజామాబాదు నుండి బాడ్సి గ్రామానికి (13 కి. మీ దూరం) ఆర్.టి.సి. బస్సు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బి. యస్. వీరయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భముగ ఏర్పాటైన సభకు సమితి అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆర్.టి.సి. జిల్లా మేనేజరు శ్రీ నాగేంద్రరావు బాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ దామోదరరెడ్డి మాట్లాడుతూ ఈ బస్సు సౌకర్యంవల్ల గ్రామ ప్రజలకు రాకపోకల సౌకర్యమేగాక, ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడగలదని చెప్పారు.

ఆర్మూరు తాలూకాలో మెండోరా మండి కొడచెర్ల గ్రామానికి గూడా ఆర్.టి.సి. బస్ సర్వీసును ఇటీవల ప్రారంభించారు. ఈ సందర్భముగ ఏర్పాటైన సభకు శ్రీ గంగారెడ్డి (అడ్వకేటు) అధ్యక్షత వహించారు. ఆర్మూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జి. మధుసూధన్ రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఆర్.టి.సి. జిల్లా మేనేజరు శ్రీ నాగేంద్రరావు స్వాగతం చెప్పి బస్ సర్వీసు వివరాలు తెల్పారు.

బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధికి బ్యాంకుల సహాయానికి విజ్ఞప్తి

బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగాల ఉపాధికల్పనకు, లఘు మరియు కుటీర పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం చేపట్టిన పెక్కు స్కీములను నిర్వహించుటకు బ్యాంకులు ఆర్థిక సహాయం విరివిగా యివ్వాలని సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీ యమ్. మాధవరావు [illegible] జరిగిన బ్యాంకుల స్థానిక మేనేజర్లు మరియు అధికారుల సమావేశంలో ఇటీవల ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. బ్యాంకులు మరికొన్ని గ్రామాలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టబోతున్న కార్యక్రమాలను శ్రీ మాధవరావు వివరించారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఆర్థిక కార్పొరేషన్ బలహీనవర్గాలకు బ్యాంకులు యిచ్చు అప్పులకు హామీ యివ్వగలదని, అప్పు బకాయీలను బ్యాంక్ డెవలప్‌మెంటు అధికారులు వసూలుచేస్తారని కూడా అన్నారు.

కలెక్టరు శ్రీ ప్రతాప్ కిరణ్, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బి. యస్. వీరయ్య, కార్యదర్శి శ్రీ యమ్. బద్రినారాయణ, సమితి అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి డిప్యూటీకలెక్టరు శ్రీ సి. శంకర్ ప్రభృతులు కూడా పై సమావేశంలో పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నిజామాబాద్ బార్ అసోసియేషన్ వార్షిక సమావేశం ఇటీవల జరిగి క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ ఏ. నరసింగరావు: అధ్యక్షుడు, శ్రీ అస్గరి మొహియుద్దీన్ అన్సారి, ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి కార్యదర్శి శ్రీ జి. రామిరెడ్డి కోశాధికారి శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి: బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శిగా ఎన్నికయారు.

పూతలూరులో జాతీయ సేవా శిబిరం

ఆర్థిక, సాంఘిక, అసమానతలను సంఘం నుంచి తొలగించుటకు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేకంగా విద్యార్థులు ఏకైకంగా ప్రజాసేవకై కృషిచేసి స్వచ్ఛంద సేవద్వారా ఇతోధిక కార్యక్రమాలు చేపట్టవలయునని, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ యమ్. బద్రినారాయణ పూతలూరు గ్రామంలో నిజామాబాదు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నిర్వహించుచున్న సేవా శిబిరాన్ని ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బి. యస్. వీరయ్య అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి. కేశవరావు నిజామాబాదు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఉపన్యసించారు.

పూతలూరు గ్రామ సర్పంచ్ శ్రీ యస్. ఎల్. నారాయణ వందన సమర్పణ చేశారు.

సహకార శిక్షణా కేంద్రంనుండి విద్యార్థి అక్రమ తొలగింపు

అనంతపురం జనవరి 10

అనంతపురంలోని రాయలసీమ కో-ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్‌నుండి ఒక విద్యార్థిని సెంటర్ మెయిను కారణం చూపకుండానే తొలగించారు.

ఈ విద్యార్థి వారం రోజుల క్రితమే ఈ సంస్థలో చేరాడు.

వార్డెన్ ఎరుకుబడి వున్న అభ్యర్థికి ఈ సంస్థలో సీటు ఇవ్వటంకోసం ఇతనిని తొలగించినట్లు తెలుస్తుంది.

ప్రిన్సిపాలు ఇతనిని తొలగింపటానికి కారణంకూడ తెలుపక పోవటంపై ఇది అన్యాయమైన చర్య అని విద్యార్థులు తమ నిరసనను తెలియజేశారు.

కర్నాటకలో రైతులకు పెద్దఎత్తున సిండికేట్ బ్యాంకు రుణాలు

ట్రాక్టర్ల కొనుగోలుకై

బెంగుళూరు జనవరి 17

ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో రూపొందించబడిన కర్నాటక వ్యవసాయ రుణ పథకంలో సిండికేట్ బ్యాంకు పెద్ద ఎత్తున పాల్గొంటున్నది.

బళ్ళారి, బెల్గాం, బీజాపూర్, ధార్వార్, బెంగుళూరు, హాసన్, షిమోగా, రాయచూర్ జిల్లాలో ట్రాక్టర్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందజేసేందుకై బ్యాంకు ఒక పథకాన్ని రూపొందించింది.

ఈ పథకం క్రింద కర్నాటక ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా నాణ్యతగల విదేశీ ట్రాక్టరు సరఫరా చేయబడ్డాయి.

ఈ పథకం క్రింద రైతులకు సిండికేట్ బ్యాంకు యితర అన్ని వాణిజ్య బ్యాంకులకన్నా అత్యధిక మొత్తాన్ని యిచ్చింది.

ఇంతవరకు యీ బ్యాంకు 396 మంది రైతులకు ట్రాక్టర్ల కొనుగోలుకై రు. 214 లక్షల రుణాలు యిచ్చింది.

కపిలేశ్వరపురం సమితిలో వివిధ రూపాల్లో అప్పులు

ఆలమూరు జనవరి 8

తూర్పు గోదావరిజిల్లా ఆలమూరు తాలూకా కపిలేశ్వరపురం పంచాయతీ సమితి బి.డి.వో. శ్రీ సి. వెంకట్రావు [illegible] రూపాల్లో రైతులకు అప్పులు యిచ్చినట్లు తెలియజేశారు.

సమితి పరిధిలోని 160 మంది రైతులకు ఐ.ఎమ్.ఎఫ్. లోన్స్ క్రింద ఒక లక్ష 4 వేల రూపాయలు మంజూరు చేయబడిందని ఆలమూరు తాలూకా పెదమరంపురం క్రింద 24 మందికి, చెముడులంకలో 20 మందికి 44 గేదెలను కొనుక్కొను నిమిత్తం 60 వేల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు.

అలాగే 5200 రూపాయల విలువచేసే 7 కుట్టు మిషన్లను, సైకిల్ రిక్షాలను కూడ యిచ్చినట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం నిమిత్తం 2 వేలకు పైగా అప్లికేషన్లు వచ్చాయని, వీటికి 1259 మంది హరిజనులని 714 మంది వెనుకబడిన తరగతులవారని తెలియజేశారు. ఈ దరఖాస్తులలో ఎక్కువభాగం పాడిగేదెల కొరకు అప్పును కోరుతూ వచ్చినాయని ఆయన తెలిపారు.

ఇటీవల ఆంధ్ర బ్యాంకువారు పాముర్రులో 20 మాచవరలో 20 నర్సిపూడిలో 48 దరఖాస్తుదారులకు 2 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు.

అప్పులు మంజూరు చేయుటంలో ఆలస్యం అవుతోందని, బ్యాంకుల వారు తమ పాత దృక్పథాన్ని మార్చుకోవాలని, ప్రజలు కోరుతున్నారు.

బ్యాంకులు తమ కర్తవ్యాన్ని పూర్తిగా నెరవేర్చినపుడే సామాన్య రైతాంగం, సామాన్య ప్రజానీకం రుణాలను పొందగలుగుతారని స్థానిక ప్రజలు తెలిపారు.

(వి. వి)

ముమ్మిడివరంలో నూటికి నూరుపాళ్లు పన్నుల వసూలు

ముమ్మిడివరం జనవరి 18

తూ॥గో॥జిల్లా ముమ్మిడివరం గ్రామంలో పంచాయతీవారు పన్ను లన్నింటిని నూటికి నూరుపాళ్లు ఈనెల 1వ తేదీనాటికి వసూలు చేసింది.

ఈ వసూళ్ళలో సహకరించిన గ్రామ ప్రజలందరికి ఎగ్జిక్యూటివుఆఫీసరు శ్రీ సత్యం రామచంద్రరావు కృతజ్ఞత తెలిపారు.

కేంద్ర ఆర్థిక శాఖ దాడులలో రు. 52 లక్షలు స్వాధీనం

న్యూఢిల్లీ జనవరి 18

గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ (ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగం) అనేక దాడులు జరిపి రు. 52 లక్షలు దేశీ విదేశీ ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుంది. విదేశీ మారక ద్రవ్య చట్టం క్రింద 3,423 కేసులతో వివిధ నేరాలు చేసినట్లు రుజువైనందున 1.4 లక్షలు పెనాల్టీ విధించింది. అంతేకాక రు. 34.10 లక్షలు దేశీ విదేశీ ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకోవలసిందిగా ఉత్తరువు చేయబడ్డట్లు ఒక అధికార ప్రకటనలో తెలియజేసింది.

ఇదేకాలంలో అపరాధుల ఏర్పడ కోర్టులో పెట్టిన 62 కేసులలో శిక్షలు విధించబడ్డాయి. దేశమారకం నిబంధనల క్రింద దుష్ట పరుద్ధంగా విదేశీమారకం సంపాదించిన సందర్భంలో అన్వేషణలు జరిపినందుకు, నిషిద్ధ వస్తువుల విషయంలో మోసా చేసినందుకు వివిధ సెక్షన్లపై 136 కేసులు పెట్టింది.

ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా అధికార మార్గాలలో చెల్లింపులు జరిపే అవకాశం రావడంవల్ల దేశంలో విదేశీ మారకం నిధులు గత 14 నెలలోను రు. 930 కోట్లకు పెరిగాయి. అంతకుముందు 12 నెలలో రు. 402 కోట్లు మాత్రమే పెరిగాయి. విదేశాల నుండి నేరుగా వచ్చే చెల్లింపులు గత 14 నెల్లోను 70 శాతం అంటే నెలకు రు. 67 కోట్లు పెరిగ్గా అంతకు పూర్వం 12 నెల్లోను సగటున నెలకు రు. 41 కోట్లకు మాత్రమే పెరిగాయి. మీసా (సవరణ) చట్టం విదేశీ మారకం రక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నిర్మూలన చట్టాలు ప్రకటించిన తర్వాత, గత 14 నెల్లోను భారతదేశానికి బ్యాంకుల ద్వారా వచ్చే చెల్లింపులు రు. 444 కోట్లకు పెరిగాయి.

విదేశీమారకం రక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధక చట్టం క్రింద విదేశీ మారకం మోసగాళ్ళ డిటెన్షన్లు 22 కు పెరిగాయి. ఇటీవలి కాలంలో విదేశీ మారకం మోసగాళ్ళపై తీసుకున్న చర్యలవల్ల వారి కార్యకలాపాలు చాలా వరకు అరికట్టబడ్డాయని ఆ ప్రకటనలో వివరించబడింది.

శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి ఎన్నిక

సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులుగా

హైదరాబాద్, జనవరి 18

శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

శ్రీ నోరి నరసింహమూర్తి పదవీవిరమణ చేసినందున యీ ఖాళీ ఏర్పడింది.

డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన నిన్న యిక్కడ జరిగిన అకాడమీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో యీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

ఫెలోషిప్‌లు

అకాడమీ ఫెలోషిప్‌లుగా శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి, ప్రొఫెసర్ గంటిజోగి సోమయాజి, శ్రీ నోరి నరసింహశాస్త్రి స్థానే డా॥ దివాకర్ల వెంకటావధాని, డా॥ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ విద్వాన్ విశ్వం ఎన్నుకోబడ్డారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో శిస్తు రెమిషన్‌కై విజ్ఞప్తి

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శిచే ముఖ్యమంత్రికి మెమొరాండం

మహబూబ్‌నగర్ జనవరి 19

మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు సరిగా పడనందున శిస్తు రెమిషన్ యివ్వాలని, అన్ని రకాల రుణాల వసూళ్లను వాయిదా వేయాలని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 12 వ తేదీన నాగర్‌కర్నూల్‌కు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు అందజేసిన మెమోరాండంలో ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని పంటల పరిస్థితిని మెమోరాండంలో వివరించారు.

ముఖ్యమంత్రి సమాధానం చెప్తూ వాణిజ్య పంటల పన్నును రద్దుచేసే విషయాన్ని పరిశీలిస్తామని యితర విషయాలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

శ్రీ లక్ష్మణాచారి కుటుంబానికి రు. 15 వేల నిధి

మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టుసమితి నిర్ణయం

మహబూబ్‌నగర్, జనవరి 10

మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 12న నాగర్‌కర్నూల్‌లో జరిగింది. జిల్లా పార్టీ నిర్మాత శ్రీ కె. లక్ష్మణాచారి, చైనా ప్రధాని చౌ ఎన్ లై మృతిపట్ల సమావేశం సంతాపం తెలిపింది.

శ్రీ లక్ష్మణాచారి కుటుంబానికి రు. 15 వేల నిధి వసూలు చేసి సహాయం చేయాలని సమావేశం నిర్ణయించింది.

ఈ నెల 23 న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రైతుల ఉద్యమాన్ని జయప్రదంగా చేయాలని తీర్మానించింది.

అంతకు ముందు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. లింగారెడ్డి రాష్ట్ర సమితి నిర్ణయాలను వివరించారు.

వినుకొండ రోటరీ క్లబ్ ఎన్నికలు

వినుకొండ, జనవరి 18

వినుకొండ రోటరీక్లబ్ సభ్యుల సమావేశం ఈనెల 2 వ తేదీన జరిగింది.

ఈ సమావేశానికి శ్రీ వి. వరహాల నాయుడు అధ్యక్షత వహించారు.

సమావేశంలో నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ పెనుగొండ సుబ్బారావును ఉపాధ్యక్షులుగా శ్రీ పి. ఎ. కరీం, శ్రీ పూదాల సుబ్బారావును, కార్యదర్శిగా శ్రీ వై. వెంకటేశ్వర్లును, డైరెక్టర్లుగా శ్రీయుతులు కె. వై. భాస్కరరావు, వి. బ్రహ్మానందం, యక్కల శివనారాయణ లను ఎన్నుకొన్నారు.

నూతన కార్యవర్గాన్ని రోటరీ జి. జి. ఆర్. శ్రీ కె. వి. నరసింహారావు అభినందించారు.

వడ్డీవ్యాపారి అరెస్టు

సురేంద్రనగర్, జనవరి 19

గుప్తధనం, వెల్లడించని ఆదాయం కలిగివున్నారనే ఆరోపణపై స్థానిక వడ్డీవ్యాపారిని, ఆయన యిద్దరు కుమారులను అంతర్గత భద్రతా చట్టంక్రింద ఆదాయపు పన్ను అధికార్లు గత ఆదివారం నాడు అరెస్టు చేశారు.

వడ్డీ వ్యాపారిద్వారా అతని యిద్దరు కుమారుల నివాస గృహాలపై పోలీసుల సహాయంతో ఆదాయపు పన్ను అధికార్లు దాడిచేశారు.

వారు రెండు లక్షల ఖరీదు చేసే భవనాలను 48 ప్లాట్లను, లక్ష రూపాయల విలువగల బంగారపు నగలను కలిగివున్నట్లు అధికారులు కనుగొన్నారు.

ఈ దాడులలో 60 వేల రూపాయల నగదును 20 వేల రూపాయల బంగారపు నగలను వారికి బ్యాంక్‌లో వున్న 20 వేల రూపాయలను స్వాధీనం చేసుకొన్నారు.

ఫిబ్రవరి 15 న కాంగ్రెస్ ఐక్యతా సభ

మధురై జనవరి 19

ఫిబ్రవరి 15 వ తేదీన మద్రాసులో కాని తిరుచిరాపల్లిలో కాని తమిళనాడు కాంగ్రెసు ఐక్యతా సభ జరుగుతుంది.

తమిళనాడు సిండికేట్ కమిటీ కార్యదర్శి శ్రీ [illegible] పై విషయం తెలిపారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువా ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖర్, ఇంకా మరికొంతమంది కాంగ్రెసు నాయకులు ఐక్యతా సమావేశంలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

ఐక్యతా సమావేశంలో చర్చలు జరిపిన అనంతరం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ సూత్రాల ప్రాతిపదిక పై ఏకీకరణం జరగాలన్న అంశాన్ని నిర్ణయించడం జరుగుతుందన్నారు.

తూ॥ గో॥ జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య సదస్సు

రాజమండ్రి జనవరి 19

తూర్పుగోదావరిజిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య సదస్సు రాజమండ్రి పట్టణ టౌన్‌హాలు కళామందిరంలో ఈ నెల 4 వ తేదీన జరిగింది.

సదస్సుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

ఈసదస్సుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రముఖ కళాకారులు హాజరయ్యారు.

శ్రీ కోడే నాంచారిరావు (కన్వీనర్) సదస్సుకు హాజరైన కళాకారులకు స్వాగతం పలికారు.

జిల్లాలోని రంగస్థల కళాకారులు ఎదుర్కొంటున్న యిబ్బందులను, కళాకారుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలగురించి శ్రీయుతులు బెజవాడ రామారావు దేవాదుల బ్రహ్మానందం దర్శిష్, చందన, కొప్పేశ్వరరావు బాలకృష్ణ, శ్రీమతి ఎస్. డి. వరలక్ష్మి సదస్సులో ప్రసంగించారు.

శ్రీ పి. వి. వీరాచార్యులు సంఘ కార్యాలయాలు నియమావళిని సదస్సులో ప్రవేశ పెట్టారు.

అనంతరం నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా (జనరల్) శ్రీ దండు భాస్కరరావును అధ్యక్షులుగా (ఎడ్మినిస్ట్రేషన్) శ్రీ పోతుల వీరభద్రరావును, అధ్యక్షులు (వెల్‌ఫేర్)గా శ్రీ పంతం పద్మనాభం (ఎం. ఎల్. ఎ.)ను ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు సంపత్, నగరం లక్ష్మణరావు, గంధం రామారావు, బాయిజీరత్ని ద్వారపూడి సూర్యారావు, వీరవల్లి కృష్ణమూర్తిరావును, కార్యదర్శిగా (జనరల్) శ్రీ బెజవాడ రామారావును, కార్యదర్శి (ఎడ్మినిస్ట్రేషన్) శ్రీ దర్శిష్‌ను, కార్యదర్శి (వెల్ఫేర్) శ్రీ పొత్తూరి వెంకట్రావును, సహాయ కార్యదర్శులుగా శ్రీ దేవాదుల బ్రహ్మానందం, శ్రీ హరిబాబు శ్రీమతి ఎస్. డి. లక్ష్మిలను కోశాధికారిగా శ్రీ పొలిశెట్టి సత్యనారాయణను, మరో 17 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరుకు మెమోరాండం

నిడదవోలు జనవరి 19

దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎం. రాజన్ ఈ నెల 16 వ తేదీన ఇక్కడికి వచ్చిన సందర్భంగా నిడదవోలు ప్రజానీకం తరఫున నాయకులు ఆయన్ని కలుసుకొని మెమొరాండం అందజేశారు. రైల్వే రాకపోకలలో జరుగుతున్న జాప్యం వల్ల ప్రయాణీకులకు కలుగుతున్న యిబ్బందులు, నిడదవోలు స్టేషనులో ప్రయాణీకుల సౌకర్యాలను పెంచవలసిన అవసరాన్ని మెమోరాండంలో తెలిపారు.

మెమోరాండం అందజేసినవారిలో రైల్వే ప్రయాణీకుల అసోసియేషన్ తరఫున శ్రీ టి. వి. రత్నం జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ [illegible] నరసింహారావు [illegible] శ్రీయుతులు [illegible], ఎం. మోహనరావు ప్రభృతులు వున్నారు.

టైర్స్ ఇండస్ట్రీకి శంకుస్థాపన

ముఖ్యమంత్రిచే

మహబూబ్‌నగర్ జనవరి 19

మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూలులో ఈనెల 12వ తేదీన టైర్స్ ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు. నిరుద్యోగులైన పట్టభద్రులు ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు.

తరువాత డాక్ బంగ్లాలో ఏడు గ్రామాలకు చెందిన 200 మంది హరిజన గిరిజన పేద ప్రజలకు లావుణి భూముల పట్టాలు పంచారు.

నల్లవెల్లి గ్రామానికి చెందిన భూస్వామి మిగులుభూమి 64 ఎకరాలను ముఖ్యమంత్రి పంచిపెట్టారు. స్టేట్ బ్యాంక్ యూనియన్ బ్యాంకులు మంజూరుచేసిన రు. 8.10 లక్షల రుణాలను 500 మందికి పంచిపెట్టారు. రుణాలు పొందినవారిలో 487 మంది గ్రామీణ కూలీలు 70 మంది చేతి కార్మికులు, యిద్దరు టాక్సీ డ్రైవర్లు వున్నారు.

తరువాత యండబెట్ల గ్రామంలో రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.

నాగర్ కర్నూల్ పట్టణంలో రాష్ట్రగిడ్డంగి సూపర్ బజారును ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమాలలో మంత్రి శ్రీ మహేంద్రనాథ్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి జిల్లాలోని శాసన సభ్యులు, కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు ఆర్.టి.సి. డిపో కార్మికుల సమస్యల పరిష్కారానికై విజ్ఞప్తి

ఒంగోలు జనవరి 18

ప్రకాశంజిల్లా సెంట్రల్ కమిటి ఛైర్మన్ శ్రీ కాశ రామనాథం యితర వ్యక్తులు చిత్తూరు తిరుపతి నెల్లూరు, కావలి ఆర్.టి.సి. డిపోలను సందర్శించి యీనెల 12 వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్.టి.సి. డిపోకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సభలో ఒంగోలు డివిజన్ ఎంప్లాయీస్ యూనియన్ ఛైర్మన్ శ్రీ కరవది వెంకటేశ్వర్లు ఒక మెమొరాండం సమర్పించారు.

ప్రకాశంజిల్లా రోడ్డు పరిస్థితి, కార్మికుల పరిస్థితులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలను ఆ మెమోరాండంలో ఆయన వివరించారు.

ఈ సందర్భంగా, శ్రీ రామనాథం మాట్లాడుతూ, మెమోరాండంలోని అంశాలు న్యాయమైనవిగా వున్నాయని, వాటిని అమలు చేసేందుకు కృషి చేయవలసిందిగా కోరగలనని హామీ యిచ్చారు.

అనంతరం పెట్రోలు పొదుపుగా వాడినందుకు శ్రీ కె. కోటిరెడ్డికి ప్రథమ బహుమతిగా రు. 100 లు, శ్రీ కె. హనుమంతరావుకు ద్వితీయ బహుమతిగా రు. 75 లు తృతీయ బహుమతిగా శ్రీ [illegible] కు రు. 50 లను ఆయన అందజేశారు.

ఈ సభలో ఒంగోలు డివిజన్ మేనేజరు శ్రీ యం. హనుమంతరావు కూడా మాట్లాడారు.

పత్తిపాక గ్రామంలో రాత్రి పాఠశాల

వర్ధన్నపేట జనవరి 19

వరంగల్‌జిల్లా వర్ధన్నపేట తాలూకా పత్తిపాక గ్రామంలో ఈ నెల 1 వ తేదీ నుండి రాత్రి పాఠశాలను నిర్వహిస్తున్నారు. యువజన సమాఖ్య నాయకులు శ్రీ జె. సి. రామస్వామి ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. ఈ పాఠశాలకు 30 మంది హాజరౌతున్నారు.

క్రీడారంగం

తమిళనాడుకు జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్

అలవాయ్ (కేరళ) జనవరి 18

జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తమిళనాడు ఓవరి ఆల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. తమిళనాడు ఛాంపియన్‌షిప్‌ను సాధించడం ఈపోటీల చరిత్రలోనే ఇది ప్రథమం.

తమిళనాడు 17 బంగారు, పతకాలతో సహా మొత్తం 33 పతకాలను సాధించింది. పోటీలు నేటితో ముగిశాయి.

12 బంగారు పతకాలు సాధించిన పశ్చిమ బెంగాల్ రెండవ స్థానం, 11 బంగారు పతకాలను సాధించిన బీహారుకు మూడవ స్థానం లభించాయి.

17 రికార్డులు

ఈ పోటీలలో రెండు జాతీయ స్థాయి రికార్డులతో సహా మొత్తం 17 రికార్డులను నెలకొల్పడం జరిగింది. మహిళా క్రీడాకారులు అధికంగా రికార్డులు నెలకొల్పారు.

జాతీయ అథ్లెటిక్ పోటీలలో పతకాల వివరాలు క్రిందివిధంగా వున్నాయి

రాష్ట్రం	[illegible]	[illegible]	[illegible]
తమిళనాడు	17	11	5
పశ్చిమబెంగాల్	12	7	10
బీహార్	1	10	3
పంజాబు	10	14	10
మహారాష్ట్ర	8	7	6
రాజస్థాన్	7	6	5
కర్నాటక	5	5	9
కేరళ	5	4	11
అస్సాం	5	1	4
ఉత్తరప్రదేశ్	4	3	2
హర్యానా	3	9	6
ఒరిస్సా	3	6	4
ఢిల్లి	1	1	1
జమ్మూకాశ్మీర్	1	1	1
త్రిపుర	0	0	0
ఆంధ్ర	0	1	3
గుజరాత్	0	0	4
మధ్యప్రదేశ్	0	0	1

డేవిస్‌కప్ పోటీల్లో విజయ్ అమృతరాజ్ విజయం

ఆనంద్‌పై న్యూజిలాండు ఆటగాని గెలుపు

ఆక్లండ్ (న్యూజిలాండు), జనవరి 18

తూర్పు మండలం డేవిస్‌కప్ పోటీలో భారత ఆటగాడు విజయ్ అమృతరాజ్ న్యూజిలాండుకు చెందిన, ఒనిపెరున్‌పై 4-6 6-3 8-6, 7-5 స్కోరుతో గెలిచాడు.

మొదటి సింగిల్స్‌లో భారత ఆటగాడు ఆనంద్ అమృతరాజ్‌పై న్యూజిలాండ్ ఆటగాడు బ్రియన్ ఫెయిర్లీ 6-2 6-4 7-5 స్కోరుతో గెలుపొందాడు.

మహారాష్ట్ర జట్టుచే 2 వికెట్లకు 146 పరుగులు

బెంగుళూరు, జనవరి 18

నాలుగు రోజులు జరిగే రంజీట్రోఫీ క్రికెట్ క్వార్టర్ ఫైనల్స్‌లో రెండవ రోజు నేడు ఆట ముగిసే సమయానికి మహారాష్ట్ర జట్టు 2 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. యజువేంద్రసింగ్ 48 పరుగులతో, [illegible] 38 పరుగులతోనూ ఆడుతున్నారు.

అంతకుముందు కర్నాటక జట్టు 461 పరుగులు చేసి ఆలౌటయ్యింది.

బొంబాయి జట్టుచే 3 వికెట్లకు 188 పరుగులు

బొంబాయి, జనవరి 18

నాలుగు రోజులపాటు జరిగే రంజీట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో మూడవరోజు నేడు ఆటముగిసే సమయానికి బొంబాయిజట్టు రెండవ ఇన్నింగ్‌లో మూడు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఎ. మంకడ్ 89 పరుగులతో ఆర్. మంకడ్ 49 పరుగులతో ఆడుతున్నారు.

అంతకుముందు హైదరాబాద్ జట్టు లంచ్ విరామ సమయానికి 10 నిమిషాలముందు 281 పరుగులకు ఆలౌట్ అయింది. బొంబాయి జట్టు తన మొదటిఇన్నింగ్‌లో 222 పరుగులకే ఆలౌట అయింది. హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్‌లో 59 పరుగుల ఆధిక్యతను సాధించింది.

పాక్‌పై శ్రీలంక గెలుపు

కొలంబో, జనవరి 18

పాకిస్తాన్ శ్రీలంకలమధ్య ఇక్కడ ముగిసిన అనధికార క్రికెట్ టెస్టుపోటీలో శ్రీలంకజట్టు పాక్ జట్టుపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది.

స్కోరు వివరాలు:
పాక్ మొదటిఇన్నింగ్ 175 పరుగులు,
రెండవ ఇన్నింగ్ : 202 పరుగులు,
శ్రీలంక మొదటి ఇన్నింగ్ 190,
రెండవ ఇన్నింగ్ 188 (6వికెట్లకు)

సోల్కర్ వేలికి గాయం

ప్రస్తుతం న్యూజిలాండులో పర్యటిస్తున్న భారతజట్టులోని ఆల్‌రౌండర్ ఏక్‌నాథ్ సోల్కర్ చిటికెనవేలికి గాయం తగిలింది. నిన్న న్యూజిలాండ్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ జట్టుతో పోటీ సందర్భంగా గాయమైంది. అందుచేత సోల్కర్ శనివారంనాడు ప్రారంభంకానున్న మొదటిటెస్టులో పాల్గొనక పోవచ్చునని తెలుస్తున్నది.

న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టు పర్యటన

కలకత్తా, జనవరి 18

న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టు మన దేశంలో పర్యటన సందర్భంగా మొత్తం 10 పోటీలలో పాల్గొంటుంది.


టెక్స్‌మో
మోటార్ · పంపు సెట్లు
మోనోబ్లాక్ సెట్లు
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా మిల్స్‌పోస్టు · కోయంబత్తూరు 641029
పార్కురోడ్ · విజయవాడ-52000
4-3-129 హిల్‌స్ట్రీట్ సికింద్రాబాద్ 5000
VSK TI 701.TE

ఈ నెల 16 న న్యూఢిల్లీలో టాంజానియా అధ్యక్షులు జూలియస్ నైరేరే, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభృతులు సంభాషణలు జరుపుతున్న దృశ్యం

ప్రస్తుత ప్రతిష్టంభనకు గౌరవ ప్రద పరిష్కారం

వినోభాభావే ఏర్పాటు చేసిన మేధావుల సభ విజ్ఞప్తి

పానార్, జనవరి 18

దేశంలో ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్టంభనకు గౌరవప్రదమైన, న్యాయసమ్మతమైన తక్షణ పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేయవలసిందిగా భూదానోద్యమ నాయకులు ఆచార్య వినోబాభావే ఆశీర్వాదంతో ఏర్పాటు చెయ్యబడిన 26 గురు ఆచార్యుల (మేధావుల) సమావేశం విజ్ఞప్తి చేసింది

గతంలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు అన్న అంశం లోతులకు వెళ్ళకుండా, దేశంలో సమైక్య సహకార వాతావరణాన్ని సృష్టించి, ప్రధానమంత్రి జరిపినట్లు ప్రజాస్వామ్యాన్ని క్రమబద్ధం చేసేందుకు తద్వారా దేశంలో మామూలు పరిస్థితులు నెలకొనేందుకు ఒక క్రమాన్ని ప్రారంభించవలసిన ఆవశ్యకత కలదని మూడురోజుల పాటు జరిగిన 26 గురు మేధావుల సమావేశం చేసిన అభిప్రాయ ప్రకటనలో తెలియజేశారు.

అత్యవసర పరిస్థితి ద్వారా యింతవరకు లభించిన ప్రయోజనాలను పటిష్టవంతం చేసి, అత్యవసర పరిస్థితికి స్వస్తి చెప్పవలసిందిగా ఆ ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు

ఆచార్యభావే సమక్షంలో మేధావుల సమావేశానికి హాజరైన సుప్రసిద్ధ గాంధేయవాది డాక్టర్ శ్రీమన్నారాయణ, పై ప్రకటనను వినోబాభావేకు చూపించగా, ఆయన దాన్ని ధృవీకరించినట్లు పత్రికల వారికి చెప్పారు

ప్రధాని శ్రీమతి గాంధీకి ఆ ప్రకటనను పంపి, జనవరి 22 వ తేదీన శ్రీమన్నారాయణ ఢిల్లీ వెడతారు ఆయన ఢిల్లీలో ప్రధానిని కలుసుకుని మేధావుల సమావేశం చర్చల వివరాలను తెలియజేస్తారు

ఆచార్య భావే తన మౌనాన్ని విరమించిన సందర్భంగా గత నెలలో జరిపిన భూదాన్ సమ్మేళన రజతోత్సవ సందర్భంగా మేధావుల సమావేశం జరపాలని నిర్ణయించడం జరిగింది ఆ నిర్ణయానుసారంగా జరిగిన యీ సమావేశానికి జూరిస్టులు, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు విద్యావేత్తలు హాజరయారు

మొత్తం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా యిటీవల వ్యక్తమైన కొన్ని వైఖరులను మార్చుకోవలసిన తరుణం ఆసన్నమైందనీ స్మగ్లింగు, దొంగ వర్తకం, పన్నుల ఎగవేతవంటి సంఘ వ్యతిరేక చర్యలను అణచివేసేందుకు తీవ్రమైన కృషి కొనసాగించవలసిందనీ సమ్మేళన్ అభిప్రాయపడింది

సాధ్యమైనంత త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరిపేందుకు తగిన వాతావరణం ఏర్పడేందుకు మామూలు పరిస్థితులు నెలకొనేందుకు వీలుగా వరసగా చర్యలు తీసుకోవడం వాంఛనీయమనీ సమ్మేళన్ అభిప్రాయపడింది

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత జనాభాలో పేదవర్గాల అవసరాలపట్ల ప్రత్యేక శ్రద్ధ ప్రదర్శించడం, విద్యా సంస్థలలో శాంతి స్థాపన, పారిశ్రామిక సంబంధాలు అభివృద్ధి, ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు చర్యలు స్మగ్లింగు, దొంగ నిల్వలు, దొంగబజారు వెలికితీత, మత ప్రాంతీయ, భాషాపరమైన ఉద్రిక్తతలను లేకుండా చెయ్యడం, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ పరిపాలనా వ్యవహారాలలో సాధించిన విజయాలను సమ్మేళన్ ప్రశంసించింది. సాంఘిక రాజకీయ కార్యకర్తలను అధిక సంఖ్యలో డిటెన్ చెయ్యడం, పౌరహక్కులను పరిమితం చెయ్యడం, ప్రెస్ సెన్సార్‌షిప్‌వంటి చర్యలు నిరవధికంగా కొనసాగడం జాతి ప్రయోజనాలకు మంచిదికాదని తెలియజేసింది.

హింసాత్మక చర్యలు, ప్రజాతంత్ర నిబంధనలకు ఒకదానితో ఒకటి పొసగవని సమ్మేళన్ అంగీకరించింది భారత దేశం అహింసాత్మక పోరాటంద్వారా స్వాతంత్ర్యం సంపాదించుకుంది అందుచేత అన్ని వర్గాల ప్రజలు హింసాత్మక పద్ధతులకు, విచ్ఛిన్న చర్యలకు స్వస్తి చెప్పి తమకు తాముగా క్రమశిక్షణకు కట్టుబడి వుంటామని ప్రమాణస్వీకారం చెయ్యాలని సమ్మేళన్ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది

రాజకీయ పార్టీలు, పత్రికలు, వ్యాపారస్తులు తదితరులు క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనా నిబంధనావళిపై అంగీకారానికి వచ్చి, దానికి అనుగుణంగా వ్యవహరించాలి

త్వరితగతిని సామాజిక ఆర్థికాభివృద్ధి సాధనకు, ప్రత్యేకించి జనాభాలోని బలహీన వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి రాజ్యాంగం అవకాశం యివ్వాలని రాజ్యాంగ సవరణలపై సమ్మేళన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది

రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన యితర సవరణలతోపాటు, ప్రాథమిక బాధ్యతల విషయం కూడా పరిశీలించాలి

ప్రధాని యిటీవల ప్రకటించినట్లుగా, రాజ్యాంగంలో మౌలిక మార్పులు ప్రవేశపెట్టే విషయమై దేశవ్యాపితంగా వివిధ స్థాయిలలో సంప్రదింపులు, చర్చలు జరపాలి

తమ సిఫార్సులను అధ్యయనం చేసేందుకు విస్తృత ప్రాతిపదికపై ఒక కమిటీని నియమించి తర్వాత వాటిని ప్రజల ముందు చర్చలకు ప్రవేశపెట్టాలనీ పైస్థాయి నుండి క్రింది స్థాయివరకు అధికారాన్ని బాధ్యతలను వికేంద్రీకరణ చెయ్యడం ప్రధాన లక్ష్యంగా వుండాలని కూడా వారు తెలిపారు

గాంధీజీ చెప్పినట్లు, జాతీయ ప్రణాళికా విధానానికి అంత్యోదయ వైఖరి ప్రాతిపదికగా వుండాలని ఆ ప్రకటనలో తెలిపారు

దేశంలో పెరిగిపోతున్న జనాభారేటును తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరారు

దేశాన్ని ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి పరచేందుకు జ్ఞాన శాస్త్రాలు, ఆధ్యాత్మిక విలువలను సమన్వయపరచి ఆ మేరకు కృషి జరపవలసిందిగా ఆ ప్రకటనలో తెలిపారు

ఉత్పత్తి అభివృద్ధి కార్యకలాపాల్లో యువకులు నేరుగా పాల్గొనడానికి వీలు కల్పించే పద్ధతులలో విద్యావిధానం వుండాలని తెలిపారు

విద్యపై ప్రభుత్వ ఆధిపత్యం కాని రాజకీయ పార్టీల జోక్యం కాని వుండరాదని వినోబాభావే ప్రకటించిన అభిప్రాయాన్ని సమ్మేళనం బలపరిచింది

భారతదేశంలో ప్రస్తుతం ఏర్పడి వున్న పరిస్థితులపై సమ్మేళనం సంపూర్ణ కాలిక ప్రయోజనాల దృష్ట్యా జాగ్రత్తగా పరిశీలించాలని తెలియజేసారు

సమాజంలో సంపన్న వర్గాల వివిధ స్థాయిలలో కోటపెట్టి గాంధీజీ అభిప్రాయమైన ధర్మకర్తృత్వ లక్ష్యాలను అభివృద్ధి పరచవలసిందిగా విజ్ఞప్తి చేసింది

వినోబాభావే ప్రసంగం

మెజారిటీ పరిపాలనకు బదులు ఏకాభిప్రాయ పరిపాలన నెలకొల్పాలనీ ఆ విధమైన మార్పు తెచ్చేందుకు వీలుగా కృషిచెయ్యవలసిందిగా వినోబాభావే మేధావుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు

బ్రిటిష్ తరహా ప్రజాస్వామ్యం భారత దేశానికి సరిపడదు అన్నారు

బ్రిటన్ వద్దనుండి ఎరువు తెచ్చుకున్న ప్రజాస్వామ్యం మనకు పనికిరాదు ఏకత్వమును ప్రేమించు అని క్రీస్తు ప్రబోధించె క్రైస్తవులు ఒక చేతిలో బాంబు మరొక చేతిలో బైబులు పుచ్చుకుంటున్నారనీ, ప్రపంచంలో పెద్ద యుద్ధం చేసినట్లుగా వారి వైఖరి కనబడుతోందని చెప్పారు

బ్రిటన్‌లో ఒకేభాష, ఒకేమతం వున్నందున, అక్కడ ప్రజాస్వామ్యం పనిచేస్తుందనీ మన దేశంలో వారివద్దనుండి వారసత్వంగా లభించిన ఆ ప్రజాస్వామ్యం పనిచేయ కాదనీ అన్నారు

దేశంలో ప్రజాస్వామ్యం నెలకొల్పేందుకు, సమైక్యతా సాధనకు యీ సంవత్సరం అఖిల భారత స్థాయిలో ఒక సంస్థను నెలకొల్పవలసిందిగా ఆచార్యభావే సమ్మేళనంలో పాల్గొన్న మేధావులకు విజ్ఞప్తి చేశారు

రాష్ట్రాలలో యిటువంటి సమ్మేళనలు జరపవలసిందిగా భావే 26 గురు ఆచార్యులకు విజ్ఞప్తి చేశారు

రాష్ట్ర సమ్మేళనలలో జిల్లాలలో పని చెయ్యడానికి తాను ఆచార్యులను ఎన్నుకొంటానని చెప్పారు

యజమానులకు నోటీసు

హైదరాబాద్ జనవరి 19

ఉద్యోగాల ఖాళీల విషయం చట్టబద్ధంగా తెలియ చేయవలసి వున్నప్పటి తెలియ చేయని 2230 సంస్థల యజమానులకు 197[illegible] ఆకస్మిక సంజాయిషీ నోటీసులు యివ్వటం జరిగిందని ఉపాధికల్పన డైరెక్టర్ శ్రీ నరసింగ్‌రావ్ తెలిపారు

సంజాయిషీ నోటీసులకు సమాధానాలివ్వని 60 మంది పై కేసులు పెట్టి వీరిలో 12 మందికి కోర్టులు శిక్షవిధించాయి

లక్నో జనవరి 18

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 21 న సమావేశమవుతుందని పార్టీ ఆఫీసు కార్యదర్శి ప్రకటించారు

సమావేశంలో బహుగుణ రాజీనామా ఆమోదించి నారాయణ దత్ తివారిని నూతన నాయకునిగా ఎన్నుకుంటారు.

సి. ఐ. ఎ. మరో లీల

వాషింగ్టన్, జనవరి 18

తాను చేసే అసత్య ప్రచారాలను అమెరికా ప్రభుత్వం నిజమని నమ్మకుండా చేసేందుకుగాను సి ఐ ఎ, ఒక ప్రత్యేక గూఢచారి బృందాన్ని నిర్వహిస్తున్నది

లోగడ సి ఐ ఎ లో పనిచేసిన అధికారులే ఈ విషయం తెలుపుతున్నారు ఈ గూఢచారి బృందంలో సి ఐ ఎ ప్రతినిధులు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధులు, సమాచారశాఖ ప్రతినిధులు వున్నారట

సి ఐ ఎ దేశంలోనూ విదేశాల్లోనూ అల్లే కట్టుకథలు వాస్తవమని నమ్మి అమెరికా విధాన నిర్ణేతలు తప్పుడు నిర్ణయాలు చేసే ప్రమాదం ఉంది ఇటువంటి ప్రమాదాలను అరికట్టడమే యీ బృందం ప్రధాన ఉద్దేశమని ఆ సి ఐ ఎ మాజీ అధికారులు తెలిపారు.

సి ఐ ఎ, పబ్లికేషన్స్‌లో పెట్టే కల్లబొల్లి కబుర్లకు వాయిస్ ఆఫ్ అమెరికా విస్తృత ప్రచారం యివ్వకుండా కూడా యీ బృందం చూస్తుంటుంది

క్యూబాపై దాడి సందర్భంగా సి ఐ ఎ అనుకూల రేడియోలు చేసిన తప్పుడు వార్తా ప్రచారాలను మియామీలోని క్యూబా ప్రవాసులు తమ వార్తా పత్రికల్లో ప్రచురించిన విషయాన్ని దానికి ఉదాహరణగా చెప్పారు

అలాగే 1950 దశకంలో సి ఐ ఎ అనుకూల రేడియో తైవాన్ నుంచి ప్రచారం చేస్తూ చైనా నుంచే తాను వార్తలను ప్రచారం చేస్తున్నట్లు ప్రకటించిందని సోవియట్, చైనా కమ్యూనిస్టు నాయకుల మధ్య అపార్థాలను సృష్టించడానికి చాలా పని చేశారని సి ఐ ఎ మాజీ అధికారి మరో దృష్టాంతం వివరించారు

ఆర్థిక కార్యక్రమంపై శిక్షణ తరగతులు

హైదరాబాద్ జనవరి 19

పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించిన అధికార అనధికారులకు 20 అంశాల కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ రాష్ట్ర సంస్థ భావిస్తున్నది

ఈ సంస్థలో మొన్న జరిగిన సభ సందర్భంగా యీ విషయాన్ని తెలియ చేయటం జరిగింది

ఆర్థిక కార్యక్రమంపై స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లయితే రు 20 వేల మేరకు పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్థిక సహాయంగా యిస్తుందని ఛాంబర్ అధ్యక్షులు శ్రీ యతిరాజారావు తెలిపారు ఈ ప్రతిపాదనను సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ వి రమణ అంగీకరించారు

శిక్షణ కార్యక్రమం వివరాలు రూపొందించటం త్వరలోనే తుది రూపం యివ్వటం జరుగుతుంది

పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి నరసింహం కమిటీ సిఫారసులను ఆమోదించాలని శ్రీ యతిరాజారావు కోరారు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి యస్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో చాలా తేడాలున్నాయన్నారు శ్రీ యస్. యిరె యస్ చారి వందన సమర్పణతో సభ ముగిసింది

బలహీనవర్గాల వారికి సైకిల్ గూడురిక్షాలు పంపిణీ

కామవరపుకోటలో

కామవరపుకోట జనవరి 18

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా కామవరపుకోట కళాల సహకార సంఘం ఆధ్వర్యాన బలహీనవర్గాలకుచెందిన రిక్షా కార్మికులకు పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ అధినేత శ్రీ యు పేరావధాన్లు సైకిల్ గూడు రిక్షాలు పంపిణీ చేశారు

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పేరావధాన్లు అధ్యక్షత వహించారు.

ఏలూరు డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ టి వెంకటరాజు మాట్లాడుతూ రిక్షా డ్రైవరు ఇలాంటి అప్పులను పొంది న్యాయంగా అభివృద్ధిచెంది దేశాభ్యున్నతికి జాతి పటిష్టతకు తోడ్పడాలని, ఇచ్చిన అప్పును సకాలంలో చెల్లించాలని ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమం బలహీన వర్గాలవారికి ఒక వెలుగులాంటిదన్నారు

సంఘ కార్యదర్శి శ్రీ యం రత్నాజీరావు మాట్లాడుతూ ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు

చింతలపూడి పంచాయతీ సమితి సహకార విస్తరణాధికారి సంఘ ఛైర్మన్ శ్రీ ఎ వెంకటేశ్వరరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

వైమానిక దళ అపూర్వ విన్యాసాలు

చండీఘర్ జనవరి 19

సర్వ సైన్యాధ్యక్షుడిగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వైమానికదళం నిర్వహించిన అపూర్వ విన్యాసాలను నేడిక్కడ తిలకించారు

1933 లో వైమానిక దళం ఏర్పడిన తర్వాత విన్యాసాలను సర్వ సైన్యాధ్యక్షులు పరీక్షించటం ఇది మూడవసారి

1954 లో డాక్టర్ రాజేంద్రప్రసాద్, 1962 లో శ్రీ వి. వి గిరిలు ఈ విన్యాసాలను తిలకించారు

నూతన వైమానిక దళాధిపతిగా నియమింపబడనున్న పశ్చిమ వైమానిక దళాధిపతి హృషి కేశ్ మూల్ గావ్కర్ నాయకత్వాన జరిగిన యీ విన్యాసాలలో వైమానికదళ వివిధ భాగాలకు చెందిన 328 మంది పాల్గొన్నారు

ప్రత్యేక వైమానికదళ విమానంలో వచ్చిన రాష్ట్రపతికి విమానాశ్రయంలో రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ వైమానిక దళాధిపతి ఎయిర్‌చీఫ్ మార్షల్ ఓ పి మెహ్రాలు స్వాగతం చెప్పారు

వైమానికదళ వయస్సుకు తగినట్లుగానే 43 విమానాలు, వాటి సిబ్బంది వరుసగా నిల్చున్నారు విమానాల మధ్య సామ్ మిస్సైలు ఒకటివున్నది

వైమానిక బ్యాండ్ దళం జాతీయ శాల్యూట్ గీతం ఆలాపించిన తర్వాత రాష్ట్రపతి జీపులోవెళ్ళి విమానాలను తనిఖీ చేశారు ఆఖరి విమానాన్ని రాష్ట్రపతి తనిఖీచేస్తుండగా 43 యుద్ధ విమానాలు ఒక్కొక్కటీ చొప్పున లేచి రాష్ట్రపతికి శాల్యూట్ చేస్తూ వెళ్ళిపోయాయి గంటకు 840 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోయిన విమానాలు 150 మీటర్ల ఎత్తుగా ప్రయాణం చేశాయి ఇందులో 28 మిగ్ విమానాలు, 20 యస్ 22 విమానాలు పాల్గొన్నాయి

ఈ విన్యాసాల అనంతరం రెండు మిగ్ విమానాలనుండి 12 మంది పారాట్రూపర్లు క్రిందకు దూకి ముందు నిర్ణయించుకొన్న ప్రదేశంలో దిగారు విమానాలు 5 వేల అడుగుల యెత్తున ప్రయాణం చేస్తుండగా వారు [illegible] దిగారు

రు. 309 కోట్ల అనుబంధ పద్దులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ జనవరి 19

1975-76 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రు 309 కోట్ల మేరకు అనుబంధ పద్దుల అప్రోప్రియేషన్ బిల్లును లోక్‌సభ ఆమోదించింది

అలాగే 1973 74 సంవత్సరానికి సంబంధించి అదనపు వ్యయం పద్దులనుకూడా ఆమోదించింది

రైల్వేలకు సంబంధించి రు 18 0 లక్షల అనుబంధపద్దుల అప్రోప్రియేషన్ బిలును కూడా లోక్‌సభ ఆమోదించింది

గుర్ముఖ్ సింగ్‌కు పార్లమెంట్ నివాళి

న్యూఢిల్లీ జనవరి 19

నిన్న మరణించిన వృద్ధ పంజాబ్ నాయకుడు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శ్రీ జ్ఞాని గుర్ముఖ్ సింగ్ ముసాఫిర్‌కు పార్లమెంట్ ఉభయసభలు నివాళులర్పించాయి

రాజ్యసభ అధ్యక్షుడు శ్రీ బి డి జెట్టి శోకార్ద్ర ప్రసంగం చేస్తూ ప్రసంగించారు ఆయన స్మృతి సూచకంగా ఒక నిమిషం మౌనాన్ని పాటించారు.

లోక్‌సభలో స్పీకర్ శ్రీ భగత్ మహత్తర దేశభక్తుడుగా ముసాఫిర్‌కు జోహార్లర్పించారు

తెలుగు అకాడమీ సమీక్షా కమిటీ నివేదిక: మార్చిలో సమర్పణ

విశాఖపట్నం, జనవరి 1[illegible]

తెలుగు అకాడమి పనితీరును సమీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సమీక్షా కమిటీ తన నివేదికను వచ్చే మార్చి మాసాంతంలోగా సమర్పిస్తుంది

రాష్ట్ర ఉభయ శాసన సభలలో వచ్చిన తీవ్ర విమర్శల దృష్ట్యా ప్రభుత్వం గత జనవరిలో ఏడుగురు సభ్యులతో కమిటీని నియమించింది ఈ కమిటీ నేడు స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రచురణకర్తలతో చర్చలు జరిపింది

పత్రికలు రచయితలను ఎన్నిక చేసేందుకు సంపాదక బోర్డును ఏర్పరచాలని తాము భావిస్తున్నామని ఈ కమిటీ సభ్యులు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

అకాడమీ తయారుచేసిన పుస్తకాలలో తప్పులు అధికంగా వుంటున్నవని విమర్శలు వచ్చిన విషయం వారికి తెలిపారు

బోధనా భాషగా తెలుగును [illegible] ఉపాధ్యాయులు మంచి అనుకూలతను వ్యక్తం చేశారని, అయితే ఉపాధ్యాయులు పెద్ద అనుకూలతను వ్యక్తం చేయలేదని సభ్యులు చెప్పారు

ప్రస్తుతం పుస్తకాలలో వాడబడుతున్న కఠినమైన సంస్కృత పదాలలో గల భావాన్ని బదులుగా వాడుక భాషలో పాఠ్యగ్రంథాలు వుండాలని విద్యార్థులు ఈ కమిటీకి చెప్పారు.

లైబ్రరీ ఫీజుక్రింద వసూలుచేస్తున్న మొత్తంలో ఎక్కువభాగం ఆంగ్లపు పుస్తకాల వినియోగానికి వాడబడుతున్నదని తెలుగు పుస్తకాలకు నామమాత్రపు కేటాయింపు జరుగుతున్నదని తమ దృష్టికి తేబడిందని కమిటీ సభ్యులు చెప్పారు

ఈ కమిటీ ఇప్పటికే తిరుపతి, అనంతపురం హైదరాబాద్, గుంటూరులలో పర్యటించింది వచ్చేనెల మొదటివారంలో వరంగల్‌ను సందర్శిస్తుంది

గత 5 సంవత్సరాలలో తెలుగు అకాడమి ఇంటర్ మీడియట్, డిగ్రీతరగతులకు సంబంధించి 550 పుస్తకాలను ప్రచురించింది.

రు. 48 లక్షల పెట్టుబడుల సేకరణ

స్కూటర్స్ ఇండియాచే

హైదరాబాద్, జనవరి 19

ప్రజలనుండి రు 48 లక్షలమేరకు పెట్టుబడులు సేకరించాలని ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ లిమిటెడ్ కంపెనీ నిర్ణయించింది

జనవరి 27 నుండి యీ పెట్టుబడులను వాటాల రూపంలో సేకరించటం ప్రారంభిస్తామని యీకంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ ప్రకాశరెడ్డి తెలిపారు

కంపెనీ ఈక్విటీ వాటాలుగా కంపెనీని ప్రారంభించిన హైదరాబాద్ ఆల్విన్స్ రు 32 లక్షలు పెట్టుబడి పెట్టింది

ఈ ప్రాజెక్టుపై యిప్పటివరకు రు. 40 లక్షలకు పైగా వ్యయమైంది స్కూటర్ల ఉత్పత్తి ప్రారంభమైంది త్వరలోనే వీటిని మార్కెట్‌లోకి విడుదల చేస్తారు

విజయవాడలో రు 12 లక్షల సేకరణ

విజయవాడలో స్కూటర్స్ లిమిటెడ్ కంపెనీ తరపున నిన్న రు 12 55 లక్షల ఈక్విటీ వాటాలను సేకరించటం జరిగింది

కృష్ణా జిల్లా స్వాతంత్ర్యయోధుల సమావేశం

విజయవాడమధుగార్డెన్స్‌లో జనవరి 22 వ తేదీన

విజయవాడ, జనవరి 18

కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ఇష్టాగోష్ఠి సమావేశం శ్రీయుతులు పేట బాపయ్య, రేపాలబుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి, శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మ ప్రభృతుల కోర్కెమేరకు యీ నెల 22 వ తేదీన 4-30 గంటలకుమొగల్రాజపురం మధుగార్డెన్స్‌లో ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం (రిజిష్టరు నెం 69/74) అధ్యక్షులు కోశాధికారి శ్రీ రాఘవరెడ్డి, మధుసూదనరావు నేడొక ప్రకటనలో తెలియజేశారు

ప్రస్తుత సంఘ పరిస్థితులపై చర్చించుకొని, సమైక్య కార్యక్రమాన్ని రూపొందించుకొనుటకు యీ సమావేశం ఏర్పాటు చేయబడినదిగాన, జిల్లాలోని యావన్మంది సభ్యులు హాజరై సమావేశాన్ని జయప్రదం చెయ్యవలసిందిగా విజ్ఞప్తిచేశారు

కుటుంబ నియంత్రణ మాసంగా ఫిబ్రవరి

న్యూఢిల్లీ జనవరి 18

ఫిబ్రవరి నెలను కుటుంబ నియంత్రణ మాసంగా పాటించడానికి కేంద్రం నిర్ణయించింది

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ కుటుంబనియంత్రణ విషయమై రాష్ట్రముఖ్యమంత్రులకు లేఖలు పంపుతూ ఈ కార్యక్రమ విజయానికి గట్టి కృషి చేయవలసిందిగా కోరారు

గ్రామీణస్థాయిలలోను జిల్లాస్థాయిలోను ఈ పథకాన్ని ప్రజల్లో అమలు జరిపించుటకు సహాయ ప్రతినిధులను నియమించాలని డాక్టర్ కరణ్‌సింగ్ కోరారు

నేపాల్ బియ్యంకొనుగోలుకు భారత్ అంగీకారం

ఖాట్మండు జనవరి 18

భారతదేశానికి 50 వేల టన్నుల బియ్యం అమ్మేందుకు నేపాల్ తన సంసిద్ధతను వ్యక్తం చేసింది దీనివల్ల నేపాల్‌కు రు 40 కోట్ల భారత్ కరెన్సీ లభిస్తుంది

భారతదేశం నేపాల్ ప్రతిపాదనను సూత్రప్రాయంగా అంగీకరించిందని నేపాల్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి

విజయవాడ బార్ అసోసియేషన్

విజయవాడ, జనవరి 17

విజయవాడ బార్ అసోసియేషన్ వార్షిక సమావేశం నేడిక్కడ జరిగింది నూతన ఆఫీసు బేరరను ఎన్నుకున్నారు

అధ్యక్షులుగా శ్రీ టి వి పురుషోత్తమరావు ఉపాధ్యక్షుడిగా శ్రీ కె దామోదరయ్య కార్యదర్శిగా శ్రీ కె వి ఎస్ కృష్ణమూర్తి సహాయకార్యదర్శిగా శ్రీ కె.యస్ కుమార్, లైబ్రేరియన్‌గా శ్రీ డి నాగేశ్వరరావులు ఎన్నికయ్యారు.

మహిళామండలి భవనానికి శంకుస్థాపన

భీమగల్ గ్రామంలో

బోధన్, జనవరి 19

నిజామాబాద్‌జిల్లా భీమగల్ గ్రామంలో రు 20 వేలతో నిర్మింపతలపెట్టిన మహిళా మండలి భవనానికి రెవెన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు

సమావేశానికి చుట్టు ప్రక్కల గల గ్రామాల మహిళా మండలుల బాధ్యులు హాజరయారు సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె ఎస్. వీరయ్య అధ్యక్షత వహించారు

బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రసంగించిన మహిళలు విజ్ఞప్తి చేశారు

మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రసంగిస్తూ మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకునేందుకు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ రాంగోపాలరెడ్డి సమావేశంలో ప్రసంగించారు

రు. 15 వేల పార్టీనిధి వసూలుకు నిర్ణయం

రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితిచే

మోత్కూరు జనవరి 19

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి రు 15 వేల పార్టీ నిధి వసూలు చేయాలని నిర్ణయించింది ఈనెల 9, 10 తేదీలలో పుల్లాయిగూడెంలో జరిగిన సమితి సమావేశానికి శ్రీ వీరారెడ్డి అధ్యక్షత వహించారు

సమావేశం ప్రారంభం కావడానికి ముందు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దొడ్డ యాదగిరి పార్టీ కార్యకలాపాలను, తాలూకాలోని పరిస్థితులను వివరించారు

అనంతరం శ్రీ కె రామచంద్రారెడ్డి జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై నివేదిక ఇచ్చారు

తాలూకాలో పార్టీని పటిష్టవంతం చేయటానికి సమావేశం ఈ క్రింది నిర్ణయాలను తీసుకున్నది పత్రికాసర్క్యులేషన్ 1,000 లకు పెంచాలని, జనవరి 26 లోగా సభ్యత్వం చేర్పింపు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని, 10 గ్రామాలలో నూతనంగా శాఖలు ఏర్పాటు చేయాలని, రు 15 వేల పార్టీనిధి వసూలు చేయాలని, అదనంగా 80 విశాలాంధ్ర 20 యువజన, 30 కొత్తనాటు, 60 కమ్యూనిజం 50 రైతులోకం 50 కాలిదండు పత్రికలను తెప్పించాలని నిర్ణయించారు

జనవరి 21 న రైతుల కార్యాచరణను జయప్రదం చేయాలనికూడా నిర్ణయించారు

కైకలూరులో రైల్వే కార్మికుల సమావేశం

కైకలూరు జనవరి 19

సౌత్ సెంట్రల్ రైల్వేమజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజనల్ కమిటీ ఆధ్వర్యాన యిటీవల కైకలూరులో రైల్వే కార్మికుల సమావేశం జరిగింది. యూనియన్ నాయకులు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ, శ్రీ కె పూర్ణచంద్రరావు శ్రీ దేశింగరాజు శ్రీ ఎ వి ఆర్ శర్మలు సమావేశానికి హాజరయ్యారు

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ రైల్వే కార్మిక సమస్యలు 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ఎదిరించి యూనియన్‌ను బలిష్టతరం చేయాల్సిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు

జూన్ నెలాఖరులోగా పంచాయతీరాజ్ ఎన్నికలు

విజయవాడ పత్రికా గోష్టిలో మంత్రి శ్రీ ఉతలాపు లక్ష్మణదాస్ వెల్లడి

విజయవాడ, జనవరి 18

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ సంస్థలకు జూన్ మాసాంతం లోపుగా ఎన్నికలు జరగనున్నట్లు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ నేటి సాయంత్రం యిక్కడ పత్రికా గోష్టిలో మాట్లాడుతూ తెలియ జేశారు.

ప్రస్తుత పంచాయతీ సమితుల కాల పరిమితి జనవరి 15 తో ముగిసిందని స్పెషలాఫీసర్లుగా ఆర్ డి ఓ లు బాధ్యతలు స్వీకరించారని అలాగే జిల్లా పరిషత్‌ల కాలపరిమితి ఫిబ్రవరి 9 తో ముగుస్తుందని అప్పటి నుండి జిల్లాకలెక్టర్లు స్పెషల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని మంత్రి తెలిపారు

పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు సూచించేందుకు ముసాయిదా బిల్లు తయారుచేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జాయింట్ సెలెక్టు కమిటీ మహారాష్ట్ర నుండి అక్కడ పంచాయతీరాజ్ వ్యవస్థను అధ్యయనంచేసి గత వారమే తిరిగివచ్చినట్లు తెలిపారు

ఆ కమిటీ నివేదిక ఫిబ్రవరి నెలాఖరుకు సమర్పించబడుతుందని, మార్చిలో జరిగే బడ్జెటు సమావేశంలో శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టబడుతుందని మంత్రి పేర్కొన్నారు బడ్జెటు ఆమోదానంతరం దానిపై చర్చ జరుగుతుంది

తీవ్రమైన మార్పులు

నూతన బిల్లు తీవ్రమైన మార్పులు చేయనున్నట్లు, ఎన్నికైన ప్రతినిధులకు మరిన్ని ఆర్థిక పరిపాలనా పరమైన అధికారాలు యివ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు జిల్లా పరిషత్‌లోని ప్రతి స్థాయీ సంఘానికి అధ్యక్షులుగా అనధికార సభ్యుడు నియమింపబడతాడని, పరిషత్ ప్రతి జిల్లాలో 'మినీ మంత్రివర్గం'గా నిర్వహింపబడుతుందని కూడా ఆయన సూచించారు

గ్రామంలో యిప్పటివరకు జిల్లాపరిషత్‌ల ఆజమాయిషీ క్రిందవున్న గొట్టపుబావులు ఆయా పంచాయతీల నిర్వహణలోకి తేబడతాయని, అందువల్ల పంచాయతీలు వాటిని వెంటనే మరమ్మతు చేయించవలసి వుంటుందని చెప్పారు

రబీ సీజన్‌లో రైతులకు రు. 30 కోట్ల రుణాలు

శ్రీ వాక్కారావు ప్రకటన

కర్నూల్, జనవరి 18

రబీసీజన్ కాలంలో రైతులకు రు 30 కోట్ల మేరకు రుణాలు అందచేస్తామని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె వాక్కారావు నేడిక్కడ తెలియ జేశారు

రాయలసీమ జిల్లాలలో రబీ ఉద్యమం సాధించిన ప్రగతిని సమీక్షించే నిమిత్తం ఏర్పాటు చేయబడిన కర్నూల్, కడప, చిత్తూర్ అనంతపురం, నెల్లూరు ప్రకాశం జిల్లాల కలెక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా తెలిపారు

ఖరీఫ్ పంట కాలంలో రైతులకు రు 60 కోట్ల రుణాలు మంజూరుచేశామని చెప్పారు ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే యింత పెద్ద ఎత్తున రుణాలను మంజూరు చేయడం యిదే ప్రథమమని అన్నారు ఈ పంట తరుణంలో రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 90 లక్షల టన్నులకు చేరుకోగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

సమావేశానికి వ్యవసాయశాఖ కార్యదర్శి, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఆయా జిల్లాలలోని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్లు హాజరయ్యారు

తరచు కరువుకు గురౌతున్న ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో సాధించిన ప్రగతి ధాన్యంధరల అస్థిరత పంటలు పండించే భూమి విస్తీర్ణం పెరుగుదల తదితర విషయాలనుకూడా సమావేశం సమీక్షించింది

3 నెలల్లో 3 వేల మరమగ్గాల ప్రారంభం

మంత్రి శ్రీ కేశవులు వెల్లడి

విజయవాడ జనవరి 18

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే మూడు మాసాలలో మూడు వేల మరమగ్గాలు పని ప్రారంభించనున్నట్లు, చేనేతకు పోటీని తొలగించేందుకు ఆ ప్రత్యేక తరహా బట్ట తయారు చేరాదని చేనేత మంత్రి శ్రీ కేశవులు నేడిక్కడ తెలిపారు

ఈ మరమగ్గాలు ఉత్పత్తిచేసే వస్త్రాన్ని రాష్ట్రంలోని 50 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు యూనిఫారాలుగా ధరింపటానికి అలాగే ఫ్యాక్టరీలలో కార్మికులకు దుస్తులుగా సప్లయి చేయటానికి ఒక పథకం తయారు చేయబడినట్లు మంత్రి వెల్లడించారు

ఆంధ్రా చేనేత సహకార సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ 18వ వార్షికోత్సవాన్ని యిక్కడ రోటరీ ఆడిటోరియంలో మంత్రి ప్రారంభోత్సవం చేశారు

చేనేత పనివారి స్థితి మెరుగుపడలక్ష్యంగా కేంద్రంనుండి సహకారం గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రంలో 6 లక్షల చేనేత మగ్గాలున్నాయి, వాటికి 6 లక్షల బేళ్ళ నూలు అవసరమని రాష్ట్రంలోని స్పిన్నింగ్ మిల్లులనుండి 1½ లక్షల బేళ్ళనూలు మాత్రమే లభిస్తున్నదని, మిగిలిన నూలు బొంబాయి రాష్ట్రాలనుండి తేవటం జరుగుతున్నదని తెలిపారు

2 లక్షల ఎకరాలలో మల్బరి తోటలు

రాష్ట్రంలో పట్టు పరిశ్రమను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయటానికై వచ్చే నాలుగేళ్లలో 2 లక్షల ఎకరాలలో మల్బరీ తోటలు పెంచటాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు, నూలు అవసరాన్ని ఆదుకొనేందుకు దాదాపు 4½ లక్షల బేళ్ళ నూలు తయారుచేసే చేనేత మగ్గాలకు సప్లయి చేయటం జరుగుతుందని వివరించారు

హైదరాబాద్‌లో రు 25 లక్షల వ్యయంతో చేనేత భవనాన్ని నిర్మించనున్నట్లు దానికి జూన్ 31 న శంకుస్థాపన జరగనున్నట్లు పేర్కొన్నారు

పంచాయతీరాజ్‌మంత్రి శ్రీ ఉతలాపు లక్ష్మణదాసు సమావేశానికి అధ్యక్షతవహిస్తూ గ్రామీణ ప్రజాసీకానికి [illegible] వుండేదని, మరింత ఉపాధి కల్పించేందుకై గ్రామీణ ప్రాంతాలలో చేనేత ఎంతో కృషిచేసి ప్రారంభించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు

యూనియన్ అధ్యక్షులు శ్రీ మండవ కనకారావు ఆంధ్రా చేనేత సహకార సొసైటీ ఎన్నిక నిర్వహణాధికారి శ్రీ టి రామకృష్ణయ్య కూడా పాల్గొన్నారు శాసనసభ్యులు శ్రీ డి రామారావు కూడా ప్రసంగించారు

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. జి. కృష్ణమూర్తి నివేదిక చదివారు

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ యం వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు సహాయ కార్యదర్శి శ్రీ ఆచారి వందన సమర్పణ చేశారు

రాజమండ్రి రైల్వే కార్మికుల సమావేశం

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి జనవరి 18

సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్స్ యూనియన్ - రాజమండ్రి బ్రాంచి ఆధ్వర్యాన రైల్వే వర్కర్స్ సమావేశం బ్రాంచి యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎం మంగరాజు అధ్యక్షతన రాజమండ్రిలో ఈ నెల 1 వ తేదీన జరిగింది

రైల్వేకార్మికులసమస్యలపైన అత్యవసర పరిస్థితి 20 అంశాల కార్యక్రమం అమలుజరపవలసిన ఆవశ్యకతను గురించి బ్రాంచి యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ వి రమణయ్య, బ్రాంచి కార్యదర్శి శ్రీ అప్పారావు మాట్లాడారు.

సామర్లకోటలోని ఇ ఎల్ ఆర్ కార్మికులు అనేక సంవత్సరాల నుండి పని చేస్తున్నా వారిని కాదని క్రొత్తవారిని రిక్రూట్ చేసుకుంటున్నందుకు నిరసిస్తూ గతంలో సీనియరు, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ గణ్యడయ్య తయారుచేసిన సీనియారిటీ లిస్టు ప్రకారం ఇ ఎల్ ఆర్ ఎస్ వారిని పనులలోనికి తీసుకోవాల్సిందిగా కోరుతు సమావేశంలో తీర్మానించారు

రాజమండ్రి లోకోషెడ్‌లో తగిన స్టాక్ లేకపోవటం కావలసిన మెటీరియల్ సప్లయి లేకపోవటంవల్ల ఇంజన్లు ఫెయిల్ అవటంపై కార్మికుల మీద ఆ బాధ్యతలను నెట్టటం జరుగుతోంది

వర్కు లోడును అనుసరించి కార్మికుల సంఖ్యను పెంచాలని, మెటీరియల్ తగినంత సప్లయి చేయవలసిందిగా రైల్వే అధికార్లను కోరుతూ సమావేశంలో తీర్మానించారు

గుంటూరులో బహిరంగ సభ

యువజన సమాఖ్య ఆధ్వర్యాన

గుంటూరు, జనవరి 19

పాత గుంటూరు 19 వ వార్డులోని అజీజ్‌హోప్ చౌకులో సంక్రాంతి పర్వ సందర్భమున వార్డు యువజనశాఖ ఆధ్వర్యమున బహిరంగసభ జరిగింది పట్టణ యువజనసమాఖ్య కోశాధికారి శ్రీ అంగ్లిసాహెబ్ బహిరంగసభప్రాముఖ్యతను వివరించి నాయకులను వేదికపైకి ఆహ్వానించారు 19 వ వార్డు కమ్యూనిస్టుశాఖ కమిటీ సభ్యులు శ్రీ రెడ్డిపల్లి రామరాజు సభకు అధ్యక్షత వహించారు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వలూరి గంగాధరరావు ప్రసంగిస్తూ 50 సంవత్సరాల భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్రను వివరించారు

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కనపర్తి నాగయ్య మాట్లాడుతూ ఈనాడు దేశంలోమితవాద మతవాద ఫాసిస్టు శక్తుల కుట్రలను వివరించి 20 అంశాల ఆర్థికకార్యక్రమమును అమలు జరిపించుకొన వలసిన అవసరాన్ని వివరించారు

ప్రజా నాట్యమండలి గుంటూరుజిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు శ్రీ గుమ్మడి [illegible] ప్రజా నాట్యమండలి ఆశయాలు, చరిత్ర వివరించారు

అనంతరం 19 వ వార్డు ప్రజా నాట్యమండలి శాఖ శ్రీ కొండలి గోపాలరావు రచించిన 'ఛైర్మన్' అను నాటకమును ప్రదర్శించారు

ప్రారంభంలో ప్రజా నాట్యమండలి కళాకారులు పహెచ్ కృష్ణదేవానంద్ ఆదితరులు గేయాలు పాడి ప్రజలను ఉత్తేజితులను కావించారు (వి. వి.)

ప.గో. జిల్లా శానిటరి ఇన్స్పెక్టర్ల సంఘం ఎన్నికలు

ఏలూరు, జనవరి 1[illegible]

ఇటీవల ఏలూరులో జరిగిన సమావేశంలో పశ్చిమ గోదావరిజిల్లా గ్రామ పంచాయతీ శానిటరి ఇన్‌స్పెక్టర్లు మరియు యితర ప్రజారోగ్య సిబ్బంది సంఘ అధ్యక్షులుగా శ్రీ కె. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. మల్లారావు, కార్యదర్శిగా శ్రీ ఆర్ రామారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ టి.వీరెడ్డి, కోశాధికారిగా శ్రీ యస్ సత్యనారాయణ ఎన్నికయ్యారు

ఆయుధాల వ్యాపారంలో బహుళజాతి గుత్త కంపెనీలకు అపారమైన లాభాలు

న్యూఢిల్లీ, జనవరి 19

నిరాయుధీకరణ, సామరస్యత గురించి ఒకవైపు కబుర్లుచెబుతూనే పశ్చిమదేశాల బహుళజాతి గుత్తసంస్థలు యీ సంవత్సరం పెద్దఎత్తున ఆయుధాల వ్యాపారం చేశాయి

ఆయుధాల కొరకు పెంటగన్, పశ్చిమ యూరప్ దేశాలనుండి వచ్చే ఆర్డర్లు పెరగటంతో ఆయుధాల వ్యాపారం కూడా గణనీయంగా పెరిగింది దీంతో ప్రైవేట్ కార్టెల్ వ్యాపారులకు అపారమైన లాభాలు వచ్చిపడ్డాయి

పశ్చిమ యూరప్ దేశాల పత్రికలు "ఈ శతాబ్దంలోనే పెద్దదైన ఆయుధాల ఒప్పందం" అని అభివర్ణించిన ప్రకారం బెల్జియం నెదర్లాండ్స్, నార్వే, డెన్మార్కులకు 26000 లక్షల డాలర్ల విలువచేసే 350 ఎఫ్-16రకం యుద్ధవిమానాలు సరఫరా చేసే ఆర్డర్ అమెరికాకు చెందిన జనరల్ డైనమిక్స్ అన్న సంస్థ ప్రస్తుతం సంపాదించింది చివరికి యీ ఆర్డర్ ను సంపాదించటంలో మిరేజ్ విమానాలు తయారుచేసే ఫ్రెంచ్ సంస్థ దసాల్టు సంస్థనుండి తీవ్రమైన పోటీని తట్టుకోవలసి వచ్చింది

మొత్తం 18,0000 లక్షల డాలర్ల విలువ చేసే యీ రకం విమానాలు 3000 అమ్మకం చేయవచ్చునని జనరల్ డైనమిక్స్ భావిస్తున్నది ఈ విమానాల ప్రధాన కొనుగోలుదారు సాధారణంగా అమెరికా వైమానిక దళమే

1975-76 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలో ఆయుధాల వ్యయం 104 7000 లక్షల డాలర్లు 1980 నాటికి 1ఎ0 0000 లక్షల డాలర్లను ఖర్చు చేయవచ్చునని నిపుణులు భావిస్తున్నారు పెద్ద మొత్తన జరిగే యీ రక్షణవ్యయంనుండి అమెరికా ఆయుధాల గుత్త సంస్థలే అనివార్యంగా లాభంపొందుతాయి

గత సంవత్సరం అమెరికా రక్షణ బడ్జెట్లో అనేక కీలక ఆయుధాల ప్రాజెక్టులను సూచించారు ఈ ప్రాజెక్టులలో నూతన వ్యూహాత్మక పైడెంట్" జలాంతర్గామి వ్యవస్థను ఏర్పాటు చేయటం, సూపర్ సానిక్ బి-1 బాంబర్లు 244తో వైమానిక దళంలో ఒక విభాగాన్ని నిర్మించటం వున్నాయి ఈ రకం విమానం ఒక్కొక్కదాన్ని నిర్మించాలంటే కనీసం 1000 లక్షల డాలర్లు అవుతుంది

పిటికెడు కార్పొరేషన్లు సైన్యాలకు జలాంతర్గాములకు అత్యంత అధునాతన ఆయుధాలను పరికరాలను అందచేయాలనుకుంటున్నారు పెంటగన్ దురాక్రమణపూరిత యీ పథకాలన్నింటి నుండి లాభపడేది విమానాలు, రాకెట్లు తయారుచేసే బోయింగ్, లాక్ హీడ్ గుత్తసంస్థలే ఈ రకమైన ఆయుధాలు తయారుచేసే ఆర్డర్లు యీ సంస్థలకే లభించాయి

ఆయుధాలు తయారుచేసేవారికి అమెరికా పార్లమెంట్ పై గల పలుకుబడికి ప్రత్యక్ష నిదర్శనం అమెరికా రక్షణశాఖ సహాయ మంత్రి డి పాకర్డ్ జనరల్ డైనమిక్స్ డైరెక్టర్లలో ఒకడుగా వుండటమే

ఆయుధాల వ్యాపారంలో రాక్ ఫెల్లర్ గ్రూపు ఇటీవల కాలంలో సాధించిన విజయాలు తక్కువేమీ కాదు

రాక్ ఫెల్లర్ అనుబంధ సంస్థ అయిన యం. సి. డొన్నెల్ డగ్లస్ కార్పొరేషన్ ఆయుధాలను ఎగుమతి చేయటంలో యింకా ప్రథమస్థానంలో వున్నది 1974 సంవత్సరంలో యీ సంస్థ 2367 లక్షల డాలర్ల విలువ చేసే యఫ్-4 ఫైటర్ విమానాల (ఫాంటమ్)ను అమ్మింది మొత్తంమీద యీ సంస్థ 410000 లక్షల డాలర్ల విలువచేసే ఫాంటమ్ విమానాలను ఎగుమతి చేసింది పెంటగన్ నుండి మెక్ డొన్నెల్ వాట్యుగన్ ఎయిర్ క్రాఫ్ట్స్, నార్ రోప్, బోయింగ్ సంస్థలకు కూడా గణనీయమైన ఆర్డర్లు లభించాయి

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థకు అంతరిక్ష పరిశోధన కేంద్రం (స్కైలాబ్)ను సరఫరాచేసేది మెక్ డొన్నెల్ కంపెనీయేనన్న విషయాన్ని కూడా గుర్తించాలి అలాగే పశ్చిమ యూరప్ అంతరిక్ష పరిశోధన కేంద్రం నిర్మాణంలో దీని అనుబంధ సంస్థ అయిన వి ఎఫ్ డబ్ల్యు ఫొక్కర్ సంస్థ తోడ్పాటు నిస్తున్నది

వరుసగా ఐదవసారి పెంటగన్ నుండి ముఖ్యమైన కంట్రాక్టు పొందిన కీర్తి, మనం లాక్ హీడ్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ కే లభిస్తుంది ఈ లాక్ హీడ్ సంస్థ కీలకమైన "ట్రైడెంట్" జలాంతర్గాములను నిర్మించవలసి వున్నది ఈ నిర్మాణంలో ఆ సంస్థకు కోటానుకోట్లు లాభాలు రాగలవనటంలో ఎటువంటి అనుమానం లేదు లాక్ హీడ్ తర్వాత నానాలు జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ, బోయింగ్ కంపెనీ, మెక్ డొన్నెల్, డగ్లస్ కార్పొరేషన్ లకు లభిస్తాయి

పశ్చిమ జర్మనీలో ఆయుధాలను ఉత్పత్తి చేసే పెద్ద కంపెనీలలో ఒకటైన ఫీక్ ట్రసు నాటోకూటమి కొనుగోళ్ల ద్వారా పెద్ద మొత్తన లాభాలను సంపాదిస్తున్నది మ్యూనిచ్ లోని యీ కంపెనీ క్రాస్-మాఫీ ఆయుధాల ఫ్యాక్టరీలో తయారవుతున్న "లియోపార్డ్" టాంకులు పేడి కేడి ఎకోడేల మాదిరిగ అమ్ముడయిపోతున్నాయి లియోపార్డ్ టాంకులలో మరింత ఆధునికమైన నమూనాకు అమెరికా నుంచివచ్చిన ఆర్డర్ ఫలితంగా వారికి కోట్లాది డాలర్లు లభించబోతున్నాయి ఇటలీ, నెదర్లాండ్స్, బెల్జియం, డెన్మార్కు, నార్వేలు కూడా ఈ టాంకులను గత సంవత్సరంనుంచి పెద్ద మొత్తన కొంటున్నాయి నాటో టాంకుల తయారుచేయటంలో యీ సంస్థకూడా పాల్గొనబోతున్నది

వీటన్నింటినుండి తేలేదేమంటే హెల్సింకీ భద్రతా మహాసభ కీలకాయుధాల ఎగుమతి తగ్గింపుల్లో గణనీయమైన పురోగతి అనంతరం కూడా పశ్చిమ యూరప్ పెట్టుబడిదారీదేశాలలో సైనిక, పారిశ్రామిక గుత్తసంస్థలు అత్యున్నత స్థానాల్లోవున్న అవినీతికర సైనికాధికారులు, రాజకీయ వేత్తలను ఉపయోగించుకుని విపరీతంగా లాభాలు గుంజుతున్నాయి (ఐ పి ఏ)

ఏడిద పంచాయతీలో పూర్తి పన్నుల వసూలు

ఏడిద, జనవరి 17

కపిలేశ్వరపురం పంచాయతీ సమితిలో ఏడిద గ్రామంలో పంచాయతీ పన్ను లన్నిటిని డిసెంబరు 31 వ తేదీ నాటికే నూటికి నూరుపాళ్ళు వసూలు చేసినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. సత్తిరెడ్డి తెలియచేశారు

పెనుగొండలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

పెనుగొండ, జనవరి 17

పెనుగొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యమున ఈ నెల 4 వ తేదీనుండి 11 వ తేదీ వరకు రాయలీ కామన్ వెల్తు సొసైటీ (అంధుల శాఖ) జిల్లాకలెక్టరు సహాయంతో సుమారు 22 వేల రూపాయల ఖర్చుతో ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు

కాకినాడ సంచార నేత్ర చికిత్సా కేంద్రం వారిచే ఆపరేషన్లు జరుప బడినవి సుమారుగా 2400 మందికి సలహాలు యిచ్చారు 250 మంది కంటికి ఆపరేషన్లు చేశారు ఈ ఆపరేషను చేయించుకున్న వారికి వారి సహాయకులకు ఉచిత భోజనం, పరుపుల ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందినవారు వున్నారు 50 సంవత్సరముల నుండి 70 సంవత్సరాల వరకు వున్నవారున్నారు కొద్దిమంది మినహా అందరూ పేదవారవడం ఒక విశేషం.

కంటి - ఆపరేషన్లను డాక్టరు యస్. బిందు మాధవరావు, డాక్టర్ పి సత్యనారాయణ డాక్టరు కె ఆనందమోహన్ (టుని) డాక్టరు ఎన్. సత్యనారాయణలు నిర్వహించారు

హోమియోపతి విద్యార్థులు రాజమండ్రి నుండి 11 మంది వచ్చి సర్వీసు చేశారు భారత్ స్కౌట్స్, జూనియర్ రెడ్ క్రాస్ సభ్యులు వలంటీరు సర్వీసు చేశారు. లయన్స్ క్లబ్ తరుపున శ్రీ ఆర్ ఎస్. ఆచారి, డాక్టర్ టి యస్ మూర్తి, శ్రీ ఎ. వాసుదేవరావు శ్రీ పి వి. రాజు ఎస్. రంగారావు యస్ పి. శాస్త్రి డాక్టరు టి విశ్వనాథం ఎస్ వి యస్ నాగేశ్వర రావు ఈ శిబిర నిర్వహణకు కృషి చేశారు దీని సహాయములో శ్రీ ఎస్ వి ఎస్. నాగేశ్వరరావు తన స్వంత కార్యంగా భావించి శిబిర నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు,

మొత్తం శిబిరం, ఆరోగ్యరక్షణబాధ్యతని స్థానిక శానిటరీ ఇన్ స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ స్వయం పర్యవేక్షణలో నిర్వహించారు

ఈ శిబిరానికి కావలసిన సామగ్రి వగైరా అన్నింటిని స్థానిక వర్తక సంఘం వారు సప్లయి చేశారు.

నేరనిరోధక కార్యకలాపాల్లో గస్తీకి హెలికాప్టర్ల వినియోగం

— కేంద్ర ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 19

గస్తీ కార్యకలాపాలకు, నేర నిరోధానికి హెలికాప్టర్లు వినియోగించే విషయమై కేంద్రం పరిశీలిస్తున్నది

హైవేస్ పై నేరాలను నిరోధించేందుకు హెలికాప్టర్లతో గస్తీ కార్యకలాపాలను వినియోగించే విషయమై మహారాష్ట్ర ప్రభుత్వం యిటీవల కేంద్రం అనుమతికోరింది

రిపబ్లిక్ డే లాంటి జాతీయ ఉత్సవ దినాల సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ కంట్రోలుకు హెలికాప్టర్లు వినియోగించారు కుంభమేళా సందర్భంగా కూడా హెలికాప్టర్లు వాడారు పాట్నా వరదల సందర్భంగా ప్రస్తుతికవ్వుడు ఎటువంటి ఆందోళన కట్టడానికి హెలికాప్టర్లు వినియోగించారు

సరిహద్దు భద్రతా దళాలకు, ఐ. టి బి పి. (ఇండో-టిబెట్ సరిహద్దు భద్రతా దళాలకు కూడా హెలికాప్టర్లు చాలా వుపయోగపడతాయి

గుంటూరు జిల్లా మైనారిటీస్ పానల్ కార్యవర్గ సమావేశం

గుంటూరు, జనవరి 18

గుంటూరు జిల్లా మైనారిటీస్ పేనల్ కార్యవర్గ సమావేశం ఈ నెల 11 వ తేదీన గుంటూరులోని ప్రీమియర్ టుబాకో కంపెనీ ఆవరణలో జరిగింది

సమావేశానికి జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ ఇనాయతూర్ రహిమాన్ అధ్యక్షత వహించారు.

జిల్లా మహాసభను ఫిబ్రవరిలో జరపాలని సమావేశంలో నిర్ణయించి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులుగా శ్రీ ఇనాయతూరి రహిమాన్, కార్యదర్శిగా శ్రీ అంకాల సైమన్, కోశాధికారిగా శ్రీ ఎ హెచ్ షరీఫ్ లను సమావేశంలో ఎన్నుకొన్నారు

వ్యవసాయ కార్మిక సంఘానికి నిధి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జనవరి 19

నర్సరావుపేట తాలూకా వేలూరు గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘ ముఖ్యకార్యకర్తల సమావేశం ఇటీవల జరిగింది

జిల్లావ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ బొడ్డు కృపానందం వ్యవసాయ కార్మిక సంఘ ప్రాముఖ్యతను, 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సక్రమంగా గ్రామాలలో అమలు జరిపించుకొనుటకు వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు గ్రామీణ పేద ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన అవసరాన్ని వివరించారు

అనంతరం బొంతా మూర్తి బొంతా సామ్యేలు, బొంతా చిన అబ్రహం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు శ్రీ బొడ్డు కృపానందం నాయకత్వాన దళంగా వెళ్ళి వ్యవసాయ కార్మిక సంఘ నిధికి కూపన్లు అమ్మి 109 రూపాయలు వసూలు చేశారు.

తెలపాడులో 104 రూ. లు

గుంటూరు తాలూకా తెలపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, శ్రీ బొడ్డు కృపానందం హాజరయ్యారు

గుంటూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బొంతా మస్తాన్, రాజా, శ్రీ బొడ్డు కృపానందం నాయకత్వాన దళంగా తిరిగి గ్రామంలో కూపను అమ్మి వ్యవసాయ కార్మిక సంఘమునకు 104 రూపాయలు నిధి వసూలు చేశారు.

శేకూరులో

గుంటూరు తాలూకా శేకూరు గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది.

జిల్లా వ్యవసాయకార్మికసంఘ అధ్యక్షులు శ్రీ బొడ్డు కృపానందం హాజరయ్యారు

సమావేశం అనంతరం శ్రీ కృపానందం నాయకత్వమున శ్రీయుతులు పుయ్యూరు లక్ష్మయ్య బొంతా సామ్యేలు, వాసిరెడ్డి నారాయణ లక్ష్మయ్య మున్నగువారు దళంగా వెళ్ళి కూపన్లు అమ్మి 66 రూపాయలు వ్యవసాయ కార్మిక సంఘమునకు నిధిని వసూలు చేశారు

శాఖలు

వానపల్లి, గోదావరి వరద బాధితులగోడు

మహాశయా :

కొత్తపేట తాలూకా వానపల్లి శివారు బొబ్బర్లంక (కపిలేశ్వరపురం) ముద్దావారి లంక ముత్యాలవారి లంక, యిమ్మిడివారి లంక, గరిసెట్టివారి లంకలు 1966 సంవత్సరం పెద్ద వరదలనుండి ప్రతిసంవత్సరం గోదావరి వరదలకు గురి అవ్వే పై గ్రామములు నదీ గర్భములో కలిసిపోయినవి వాటిలో గ్రామాలు వ్యవసాయ భూములు, ఇండ్లు ఇతర ఆస్తులు నదీ గర్భంలో కలిసిపోయినవి

ఈ లంకభూములు ఎప్పటికయినా నీటి నుండి తేలునని ఆశతో ప్రభుత్వమునకు పన్నులు చెల్లించుతూనే యున్నారు

రైతులు 1971 కొరకు ఈ గ్రామం తాలూకు లంకలను సర్వే చేయించవలసినదిగా జిల్లాకలెక్టరు వారికి అర్జీద్వారా తెలియపరుచుకొనగా సర్వే ఫీజుకూడా కట్టియున్నారు దాని ఫలితముగా సర్వే జరిపి, పట్టాల నిమిత్తం అలమూరు తాలూకా ఆఫీసుకు పంపడం జరిగినది

ఈ లంక భూముల హక్కుదారులైన సన్నకారు రైతులను పారద్రోలి ఇతరులు దౌర్జన్యముగా ఆక్రమించుకొని వారు సేద్యము చేయుచున్నారు. మా పంట అనుదున్ని పాడుచేసి వారు మరల సాగు చేసినారు

ప్రభుత్వమువారు ఈ సన్నకారు గోదావరి లంక భూములలోని వరద బాధిత రైతులకు జరిగిన అన్యాయమును పరిశీలించి వీరికి పట్టాలు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

ఇట్లు
పేడిద వెంకట సుబ్బారావు
వరద బాధితులసంఘ అధ్యక్షులు,
వానపల్లి.

బి. ఇడి. టీచర్ల దురవస్థ

మహాశయా :

ఆగష్టు 11-9-1970 నుండి రు 175 స్టయిపెండుతో బి ఇడి టీచరుగా ఆయిదు లక్షల మందికి ఉపాధి పథకం క్రింద పని చేస్తున్నా, మా అతిగతి ఈనాటి వరకూ తేల్చకపోవడం శోచనీయం. ఈ స్టయిపెండరీ పథకం క్రింద ఒక్క సంవత్సరం మాత్రమే వుంచవలసి వస్తుందని ఆ తరువాత ఏర్పడే బి ఇడి ఖాళీలలో నియమిస్తామని మమ్ములను నమ్మించి గత రెండుసంవత్సరముల నాలుగు నెలల్లో మా సర్వీసును అనేకసార్లు పొడిగించారు కాగా ప్రభుత్వోద్యోగులకు, మిగిలిన ఉపాధ్యాయులకు జీతాలు పెంచినా ప్రభుత్వం 175 రూపాయలను కూడా గత 8 మాసములుగా మా కిప్పించక పోవడంవల్ల మాపైవారికిగల నిర్లక్ష్య వైఖరి తెలుస్తున్నది కనీసం ఆఫీసు అటెండరు జీతానికయినా నోచుకోని మా పట్ల మానవతా దృక్పథాన్ని ప్రదర్శించవలసి విద్యామంత్రి మండలి వెంకట కృష్ణారావు గారికి మా విజ్ఞప్తి చివరిసారి పొడిగించిన మా పదవీ కాలము 31 డిసెంబరు 1975 లో ముగిసింది ఈనాటి మా పరిస్థితి వెనక్కు తిరిగి చూడకుండా అయోమయముగా వున్నది

కనీసము సంక్రాంతి సెలవుల తర్వాత పాఠశాలలు తెరిచే నాటికైనా ఈ విషమ పరిస్థితినుండి తప్పించి మా సర్వీసులను క్రమబద్ధం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము 2 సంవత్సరముల 4 నెలలుగా బి యిడి ఖాళీలలో పనిచేస్తున్న మా సర్వీసును గుర్తించి ఆర్థికలాభాన్ని వ్యక్త పోయినప్పటికి ఆనాటినుండి సర్వీసులో యున్నట్లు పరిగణిస్తూ జనవరి 1 1976 నుండైనా మా సర్వీసును క్రమబద్ధం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతాను.

నల్లూరి వెంకటలక్ష్మం బి యస్ సి బియిడి.
యం. నిడమనూరు
ప్రకాశం (జిల్లా) ఒంగోలు (తాలూకా)

ఆర్. టి. సి. బస్సుల నిలుపుదలకు విజ్ఞప్తి

మహాశయా :

ఖమ్మంజిల్లా బూర్గంపహాడ్ తాలూకా ముసలమడుగు ఏజూరునాగారం క్రాసురోడ్డు వద్ద కొత్తగూడెం నుండి భద్రాచలం పోయే ఆర్. టి సి బస్సులు నిలుపుదల చేయాలని గతంలో అనేక విజ్ఞప్తులు చేసినప్పటికి అధికారులు అశ్రద్ధ చేయడం చాల విచారకరం

ఈ స్టేజివద్ద 100 కిలోమీటర్ల నుండి నడచివచ్చిన ప్రయాణీకులు, బండిమీద వచ్చిన ప్రయాణీకులు, చంటిపిల్లలు, వృద్ధులు పడిగాపులు కాసినప్పటికి ఒక బస్సు కాకపోయిన మరియొక బస్సు అయినా ఆగుతుందేమో అని ఆశతో కాఫీ గిన్నె పట్టుకొని ఉదయం వచ్చినవారు సాయంత్రం వరకు ఎండలో 200 మంది వరకు ప్రయాణీకులు వేచియుంటారు

కావున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ అధికారులు ఈ విజ్ఞప్తిని విచారించి బస్సుల రాకపోకల సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాం.

డి పున్నంచంద్,
బూర్గంపహాడ్.

చండీగఢ్ మహాసభ

(2 వ పేజీ తరువాయి)

నను ఒక్క 1973-74 లో దేశంలోని 100 పెద్ద ప్రైవేట కంపెనీలు రు 435 కోట్లకుపైగా లాభాలు పిండాయి

అనేక వర్ధమాన దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసంచేయడానికి బహుళజాతి గుత్తకంపెనీలనే సి ఐ ఎ తన ప్రధాన కేంద్రంగా వుపయోగపెట్టుకుంటున్న విషయం జగద్విదితమే వాస్తవం ఇది అయినప్పటికీ- హాథీ కమిటీ సిఫార్సుల అనంతరంకూడా దేశంలోని విదేశీ మందుల కంపెనీలను జాతీయం చేయడానికి భారత ప్రభుత్వం నిరాకరిస్తున్నది

ఇటీవలికాలంలో కార్మికవర్గం పెట్టుబడిదారీవర్గంపట్ల ప్రదర్శిస్తున్న ద్వంద్వ వైఖరికి స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైంది కార్మికవర్గానికి తాను సృష్టించిన సంపదలో తన వాటాను అడిగే సమయం ఆసన్నమైంది అత్యవసర పరిస్థితి కాలంలో ఆ వర్గం ఉత్పత్తి రంగంలో ప్రదర్శించిన అదర పంజమైన పాత్రకుగుర్తింపుగాను, సామాజిక న్యాయం చేకూర్చే పథంగానూ కార్మికవర్గానికి అనుసరించిన సంపదలో తన వాటాను పెంచాలి జౌళి, పంచదార జూట్ ఎగ్రికమలను పదేళ్ల మందుల కంపెనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ద్వారా అవి కొనసాగిస్తున్న సంఘ వ్యతిరేక జాతీయవ్యతిరేక కార్యకలాపాలను అంతచేయాల్సిన సమయం ఆసన్నమైంది.

లే ఆఫ్ లను, మూసివేతలను రిట్రెంచ్ మెంట్లను ఆర్డినెన్సు ద్వారా నిషేధించాల్సిన సమయం ఆసన్నమైంది

చండీగఢ్ లో భారత జాతీయ కాంగ్రెసు మహాసభలు ముగిసిన అదుపరి కాలంలో ఒక్క విషయంమాత్రం రుజువైంది సమావేశంలోని ప్రధాన తర్కనీయాంశం సక్రమమైనదేనన్న విషయం ధృవీకరింపబడింది

స్పెయిన్ లోనూ, గ్రీస్ లోనూ, ఫ్రాన్స్ లోనూ అంగోలాలోనూ సి ఐ ఎ విచ్ఛిన్న కార్యకలాపాలు విస్తృతంగా వెల్లడవుతున్నట్లు వార్తలు పరంపరలుగా వస్తున్నాయి ఐరాసలో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఓటు చేయడానికి సాహసించే దేశాలకు మానవతా దృష్టితో చేసే సహాయంతో సహా సకల విధ సహాయాలకు కోత పెడతామంటూ కిసింగర్ బహిరంగంగానే రంగంలోకి వచ్చాడు

మరింత సహాయం అందచేయాలని వర్ధమాన దేశాలు కింగ్ స్టన్ సమావేశంలో చేసిన విజ్ఞప్తికి అమెరికా సామ్రాజ్యవాదంతొంటి చెయ్యి చూపింది

ప్రస్తుత పరిస్థితిలో పార్టీ కర్తవ్యం

ఇలాటి ప్రస్తుత పరిస్థితిలో దేశంలోని సకల సామ్రాజ్య వ్యతిరేక శక్తులను- ప్రగతిశీల, దేశభక్తియుత శక్తులను ఐక్యం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ తన కృషిని ఉధృతం చేసింది

అంతర్ బహిర్ ప్రమాదాలకు, అస్థిరకరణ శక్తులకు వ్యతిరేకంగానూ దేశ స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాల పరిరక్షణకు ప్రజలను సమీకరించేందుకు కమ్యూనిస్టుపార్టీ తనయత్నాలను ఉధృతం చేస్తుంది పాట్నా మహాసభలో రూపొందించబడిన పాసిస్టు వ్యతిరేక ఐక్యతను మరింత ముందుకు తీసుకుపోవడానికి పటిష్టం చేయడానికి పార్టీ గట్టి కృషి చేస్తుంది

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో 20 అంశాల కార్యక్రమాన్ని అమలుపరచడానికి తన ప్రజాసంఘాల సమస్త శక్తియుక్తులనూ వినియోగించడంపై శ్రద్ధ కేంద్రీకరిస్తుంది. ఇలా చేయడం ద్వారా మాత్రమే మన జనాలను కాంగ్రెసు పలుకుబడిలోని జనాలను వామపక్షాల ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ పలుకుబడిలోని జనాలను అమలు క్రమంలో పాల్గొనేందుకు స్వార్థపరవర్గాలకు వ్యతిరేకంగా కలిసి పోరాడేందుకు ఐక్యం చేయడం సాధ్యం

ఇదిచేయడమంటే అన్ని రంగాల్లోనూ పార్టీ యొక్క ప్రజాహిత కార్యక్రమాలను బలోపేతమూ పటిష్టమూ చేయడమే అవుతుంది.

పాసిజానికి అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడడానికి, జాతీయ స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాల పరిరక్షణకై పోరాడడానికి కార్మికవర్గాన్ని జాగృతం చేసి నాయకత్వ శక్తిగానడపడానికి కమ్యూనిస్టుపార్టీ రాజకీయ రంగంలో తనయావత్ శక్తియుక్తులను కేంద్రీకరిస్తుంది కార్మికవర్గంలో పార్టీనిర్మాణ సమస్యపై జాతీయ సమితి ఆమోదించిన తీర్మానం ప్రస్తుతదశలో ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నది

పార్టీ కార్మికవర్గానికి అండగా గట్టిగా నిలుస్తుంది. అన్నిరకాల దాడులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ప్రయోజనాల సంరక్షణకు కార్మికవర్గ ఐక్యతను నిర్మిస్తుంది. అత్యవసర పరిస్థితి కాలంలో ఏ. ఐ టి. యు సి. ఐ ఎన్ టి యు సి ల మధ్య నిర్మింపబడిన ఐక్యతను ఓర్పుగా నిర్విరామంగా మరింత బలీయమూ, ప్రగాఢమూ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది

ప్రైవేట్ రంగంలో తిష్టవేసుకున్నజౌళి, పంచదార, జూట్, విదేశీ మందుల కంపెనీలు వగైరా గుత్తకంపెనీల జాతీయ వ్యతిరేక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడానికి పార్టీ నిర్విరామ పోరాటం నిర్వహిస్తుంది

ఈ గుత్త పరిశ్రమల జాతీయ కరణకు, జాతీయార్థిక వ్యవస్థలో కార్మికవర్గ ప్రజాతంత్ర పాత్రను పెంచడానికి పార్టీ పోరాడుతుంది.



చీడల నిర్మూలనకు సూక్ష్మజీవుల వినియోగం

చెట్లు చేమల్ని చీడలబారినుండి కాపాడే మార్గాలను గురించి చర్చించడానికై 54 దేశాల శాస్త్రవేత్తలు పాల్గొన్న అంతర్జాతీయసమావేశం ఇటీవల మాస్కోలో జరిగింది అందులో క్రిమికీటకాలు, తెగుళ్ళు కలుపు మొక్కల బారినుంచి పంటల్ని, వృక్షజాలాన్ని కాపాడడానికి గల మార్గాలను చర్చించారు. ఆ మార్గాలు అనేకం

రసాయనిక పద్ధతులు, యంత్రోపయోగ పద్ధతులు, జీవజాలాన్ని ఉపయోగించే పద్ధతులు- అనేకం ప్రతి ఒక్కదానికి మంచి, చెడ్డావుంది సర్వం మంచే సర్వం చెడుగే అనదగిన దొక్కటి లేదు అయితే వీటిలో రసాయనికేతర పద్ధతుల్ని శాస్త్రవేత్తలు మంచివని విశ్వసించారు అన్ని పద్ధతుల్ని మిశ్రమంచేసి దేశం, కాలం ప్రకృతి స్వభావాన్నిబట్టి, వేర్వేరు పద్ధతులను మిశ్రమంగా వుపయోగించే సోవియట్ విధానాన్ని 19 దేశాల శాస్త్రవేత్తలు చాల ప్రశంసించారు

సూక్ష్మ జీవుల్ని వుపయోగించి సోవియట్ యూనియన్ లో పంట, వృక్ష సంరక్షణ చేస్తున్న పద్ధతిని జీవశాస్త్ర పండితురాలు ఓల్గా అల్యోషినా (క్యాండిడేట్ అఫ్ సైన్స్) సభలో వివరించారు

ఈ పద్ధతిని మాస్కోలోని జీవశాస్త్ర విద్యా సంస్థ రూపొందించింది ప్రకృతిలో లభ్యం అయ్యే సూక్ష్మ జీవుల్ని వేరుచేసి, వాటి సంతతిని వేగంగా వృద్ధి పొందించి మళ్ళా ప్రకృతిలోనే వదిలేస్తారు ఆ విధంగా వదిలేందుకు, అవి సమర్థవంతంగా పని చెయ్యడానికి అవసరమైనంత వరకు రసాయనాలను వుపయోగిస్తారు సోవియట్ పరిశ్రమలు తయారు చేస్తున్న సూక్ష్మజీవి కల్చర్లలో రసాయనాలు తక్కువగా కలుస్తున్నాయని, వాని వలన అత్యధిక ప్రయోజనం కలుగుతున్నదనీ, ఆమె చెప్పారు. దీని ఫలితంగా క్రిమి సంహారక రసాయనాల వుపయోగం 95 శాతం తగ్గిందన్నారు

1965 లో మొదట ఈ పద్ధతిని 4 లక్షల హెక్టార్ల పంట భూముల్లో వుపయోగించారు 1975 లో 90 లక్షల హెక్టార్ల మేరకు వినియోగించారు ఈ పద్ధతి వలన మనుష్యులకు జంతువులకు, పరిసరాలకు కూడా ఏ మాత్రం నష్టం కష్టం కలగదు. రసాయనాలను మాత్రమే వుపయోగిస్తే కలుగుతున్న ప్రమాదాలు దీనిలో లేవు సరికదా, వాని కన్న అత్యధిక ఫలితం యిస్తున్నాయి

సోవియట్ లో తయారు చేస్తున్న 'డెండ్రో బాసిలిన్' అనే కల్చరు అడవులను, ప్రత్తి చేలను ధ్వంసం చేసే కీటకాలను నాశనం చేస్తుంది చెట్ల ఆకుల్ని పట్టే చీడల్ని డిడిటి కన్న సమర్థవంతంగా నిర్మూలిస్తుంది. 'ఎన్ టో బాక్టెరిన్' కల్చరు

బొవెరిన్ అనే కల్చర్ని కొద్ది మోతాదు క్లోరోఫాస్ తో చేర్చి వుపయోగించి ఉర్లగడ్డ పంటను నాశనం చేస్తున్న కొలరేడో బీటిల్ పురుగును నాశనం చేయగలుగుతున్నారు

ఇదే మాదిరి అనేక కల్చర్లు పనిచేస్తున్నాయి.

ఈ సమావేశంలో చర్చలు ఉదాత్తమైన వున్నత శాస్త్ర స్థాయిలో చాల వుపయోగకరంగా సాగాయి

పైర్లను నష్టపరిచే పక్షులను అరికట్టడంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయవిశ్వవిద్యాలయప్రగతి

పైర్లను నష్టపరిచే పక్షులను గురించి వాటివల్ల సంభవించే నష్టాన్ని అంచనావేసే ఉద్దేశ్యంతో 1973 74 వ సంవత్సరంలో వాటి జీవశాస్త్రాన్ని తెలుసుకొని అరికట్టేందుకై ఒక సమన్వయాత్మక పథకం అందించబడింది

వరి జొన్న, మొక్కజొన్న, ప్రొద్దు తిరుగుడు పువ్వు పంటలకు నష్టాన్ని కల్గించే పక్షులను గుర్తించేందుకై 1974-75 వ సంవత్సరంలో సర్వేలు విస్తారంగా చేపట్టబడ్డాయి

మారుటేరు, రాజేంద్రనగర్, మహబూబ్ నగర్ పరిసర ప్రాంత గ్రామాలలో ఈ విషయమై జరిపిన పరిశోధనల ఫలితంగా పాసియస్ పి స్పైనస్ (బాయవీవర్ పక్షి), ప్యాసర్ డొమెస్టికస్ (పిచ్చుక) సిట ములాస్ యస్ పి (చిలుకలు) హిమెన్ టోపస్ హిమన టోపస్ (పెద్దరెక్కలపిట్ట) టిన్ గా హైపోలి యోసస్ (చుక్కల పండ పైయర్) మరియు లోన్ చుర యస్ పి మ్యూనియస్) పక్షులు ఎక్కువ పంటలను సర్వ సాధారణంగా నష్టపరుస్తాయని గుర్తించబడ్డాయి

జొన్న పైరుకు నష్టపరిచే పక్షులపై రాజేంద్రనగర్ నంద్యాలలో జరిపిన సర్వే ఫలితంగా బాయవీవర్ పక్షి పిచ్చుక పిట్టాకుళ క్రమేరి, (రోస్ రింగ్ డ్ పాకెట్ లాంచూరా మాలబారికా (వెనుక తెలగ వుండే మ్యూనియా), పెట్రోనియా క్సాన్తోకొలిస్ (గొంతుకిగ్గర పసుపు వర్ణం కల్గివుండే పిచ్చుక) స్టర్నస్ ప్సగోడరమ్ (గోరింక) మరియు కొలంబా లివియా (నీలి వర్ణపు పావురం) పక్షులు ప్రధానమైనవి తెలుసుకోబడింది

వీటివల్ల నంద్యాల ప్రాంతంలో సిజొన్న పైరు 13 నుండి 19 శాతంవరకు రాజేంద్రనగర్ లో 9 శాతందాకా నష్టం వాటిల్లుతున్నదని పరిశీలనద్వారా గమనింపబడింది

మొక్కజొన్నపంట సాధారణంగా రోస్ రింగ్డు పాకెట్ పిచ్చుక నీలివర్ణపు పావురం. పిట్టాకుళ యుపాట్రియా అలెగ్జాండ్రైన్ పరకీట్) అక్రిడోథెరెస్ ట్రిస్టిస్ (ఇండియన్ మైనా) మరియు పైక్నోనోటస్ కాఫర్ (ఎరుపుచుక్కలు గల బుల్ బుల్ పిట్ట) పక్షులవల్ల అపారంగా నష్టపోతున్నట్లు గమనింపబడింది వీటివల్ల అంబరీ పేట లోని మొక్కజొన్న పంట 70 శాతం వరకు నష్టపోతున్నట్లు అంచనా వేయబడింది

ఈ విధంగా వివిధ పైర్లకు హానికల్గించే పక్షులపై పరిశోధన యింకా కొనసాగుతోంది

* * *

రూట్ స్టాక్ గా రంగాపూర్ నిమ్మ

రాష్ట్రంలో పెద్ద సమస్యగా తయారవుతున్న నిమ్మక్షీణత ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ దృష్టిని మరింత ఆకట్టుకొంటున్నది నిమ్మతోటలకు ట్రిస్టీజా మరియు గిన్నరగీ తెగుళ్ళుగాక ఇంకా 4 క్రొత్త వైరస్ తెగుళ్ళు చెట్ల క్షీణతకు దోహదం చేస్తున్నట్లు గమనించబడింది కనుక వైరస్ తెగుళ్ళకు గురికానటువంటి అంటు కట్టే చెట్లను సూచించే కార్యక్రమం చేపట్టబడింది అంతేగాక అట్టి చెట్లనుండి మొగ్గ అంట్లను రూపొందించేందుకై ఆధారాలు కూడా తెలుసుకోబడ్డాయి

తత్ఫలితంగా చీనీ క్షీణతను అదుపులో వుంచేందుకై జంబేరి చెట్లపై అంట్లు కట్టడానికి బదులు రంగాపూర్ నిమ్మపై అంటు కట్టేందుకై దానిని రూట్ స్టాక్ గ ఎన్నుకోవడం జరిగింది

రంగాపూర్ నిమ్మపై అంటుకట్టబడిన చీని మొగ్గ అంట్లు వైరస్ తెగుళ్ళకు గురికావు కాని ఎక్సోకార్టిస్ అనే మరొక తెగులుకు మాత్రం గురియవుతాయి. కనుక ఆరోగ్యవంతమైన నారు మొక్కలనుండి వైరస్ తెగుళ్ళకు గురికానటువంటి మొగ్గ అంట్లను రైతులకు సరఫరా చేయడంలో తగు జాగ్రత్త వహించి ఎక్సోకార్టిస్ కు గురి కాకుండేందుకై తగు జాగ్రత్త చర్యలు గైకొనబడ్డాయి అంతేగాక సరియైన రూట్ స్టాక్ ఉపయోగంలో తెగుళ్ళకు గురికానటువంటి కొమ్మలను అంటు కట్టేందుకు ఎన్నుకోవడాన్ని విశ్వసించేందుకై ఆంధ్రప్రదేశ్ లోనే గాక దక్షిణ భారతదేశంలో కూడా వాణిజ్య నారు మొక్కల పెంపకానికి ముఖ్య కేంద్రమైన కొడూరులో నారు మొక్కల పెంపకందార్ల పేర్లను నమోదు చేసుకొనే విధానం ప్రవేశపెట్టబడింది

మామిడి తోటల్లో కాయలు రాలడాన్ని అరికట్టే విధానం

మామిడి తోటల్లో కాయలురాలడంకూడా ఒక ప్రధాన సమస్యగా పరిణమిస్తోంది. దీనివల్ల మామిడి తోటల పెంపకందార్లకు లభించే ఆదాయం స్వల్పమవడం సహజం. కనుక మామిడి తోటల్లో కాయలు రాలిపోవడాన్ని అరికట్టేందుకై పెరుగుదలను క్రమబద్ధంచేసే పెక్కు రసాయనాలతో ప్రయత్నాలు జరుపబడ్డాయి వీటిలో ఫానోఫిక్స్ 00 పి పి యం అనే రసాయనం కాయలు రాలడాన్ని సమర్థవంతంగా అరికట్టడంతోబాటు దిగుబడిని మామూలుకన్నా 32 శాతం ఎక్కువ చేసినట్లు కూడా గమనించబడింది. ఇదిగాక సెల్మోన్ అనే మోల్ రసాయనాలు కూడా ఫానోఫిక్స్ తర్వాత మామిడి కాయలు రాలడాన్ని అదుపులో వుంచగల్గినట్లు తెలుసుకోబడింది అయితే యివి ఫానోఫిక్స్ వలె అంత ఎక్కువ దిగుబడికి దోహదం చేయక పోయినా .6, 26 శాతం వర్ధిల్ల వరుసగా మామూలు దిగుబడికన్నా ఎక్కువ యిచ్చేందుకు దోహదం చేసినట్లు గమనింపబడింది.

* * *

అరటిచెట్టుపై పిచికారీ ద్వారా నత్రజని మోతాదు తగ్గింపు

ఇటీవల అరటి చెట్లపై నత్రజని పిచికారి చేయడానికి జరిపిన పరిశీలనల ఫలితంగా, వాటికి వేయాల్సిన మొత్తం మోతాదు నత్రజనిని రెండు సమభాగాలుగా చేసి సగం మోతాదును భూమిలోను మిగతా మోతాదును చెట్ల ఆకులపై పిచికారీ చేయడంద్వారా వాటికి వేయాల్సిన మొత్తం నత్రజని మోతాదును హెక్టారుకు 200 కిలోల వరకు తగ్గించవచ్చు.

అయితే మామూలు విధానం ప్రకారం మొత్తం వేయాల్సిన నత్రజని మోతాదును భూమిలో వేయుపద్ధతిని అనుసరించి నట్లయిన హెక్టారుకు 300 కిలోలు అవసరం కాని మామూలు పద్ధతికన్నా పిచికారీ చేయు పద్ధతిని అవలంబించడంద్వారా హెక్టారుకు 100 కిలోల నత్రజని మోతాదును పొదుపు చేసుకోవచ్చు

కోడిగ్రుడ్లలో అఫ్లాటాక్సిన్

తిరుపతి పశువైద్య కళాశాలకు చెందిన కుమారి దేవినేని శ్రీదేవి, డాక్టర్ బి నాంబమూర్తి సంయుక్తంగా నిర్వహించిన మైక్రో బయలాజికల్ పరిశీలనల ద్వారా మార్కెట్లో విక్రయింపబడుతున్న కోడిగ్రుడ్లలో 10% వరకు ఆస్పర్ గిల్లస్ ఫ్లావస్ అనే బూజు సంబంధ శిలీంధ్రంవల్ల అఫ్లాటాక్సిన్ కు గురియగుతున్నట్లు తెలుసుకోబడింది అస్పర్ గిల్లస్ ఫ్లావస్ అనే బూజు సంబంధ శిలీంధ్రం కోడిగ్రుడ్లలో విషపదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ శిలీంధ్రాలు కోడిగ్రుడ్లపై పెంకు రంధ్రాల ద్వారా గ్రుడ్లలోపలికి ప్రవేశిస్తాయని డాక్టర్ నాంబమూర్తి తెలియచేస్తున్నారు.

"ఖేలన" విద్యార్థినుల నృత్యప్రదర్శన

విజయవాడ, జనవరి 19

ఖేలనా విద్యార్థినులు యిటీవల యిక్కడ దాదాపు మూడు గంటలసేపు నృత్య ప్రదర్శన చేశారు

6 గురు బాలికలు శ్రీ బలాంత్రపు రజనీకాంతారావు రచించిన "మధురానగరి కథ" నృత్య నాటికను, యితర అంశాలను ప్రదర్శించారు నృత్య నాటికకు శ్రీ రజనీకాంతారావు సంగీతం సమకూర్చారు శ్రీమతి వాసిరెడ్డి కనకదుర్గ దర్శకత్వం వహించారు

పద్మా, సావిత్రి, ప్రమీల, దాల అలివేలు, నిర్మలలు యీ నాటికలో పాల్గొన్నారు. ప్రదర్శన అలరింపుతో (సావిత్రి, సుజాత) ప్రారంభమయింది జలస్వరం (నిర్మల, అలివేలు), కృష్ణశబ్దం (సుజాత), శరణం భవ (నిర్మల, అలివేలు), తాండవం (దాల, అలివేలు), వర్ణం (నిర్మల. సావిత్రి) ప్రదర్శించారు (వి. వి)

రాయచోటి గ్రామ పంచాయతీ కార్యాలయము, కడపజిల్లా

ప్రకటన

Roc No. 21/76/A1 తేది 16-1-76

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా కడపజిల్లా రాయచోటి గ్రామ పంచాయితీలో యీ క్రింద సుదహరించిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు రాయచోటి గ్రామపంచాయతీ కార్య నిర్వహణాధికారిచేగాని లేక వారి ఉత్తర్వు పొందిన వారిచేగాని తేదీ 28-1-1976 మధ్యాహ్నం 3-00 గంటలవరకు టెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజు 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును

ప్రతిపనికి యెదురుగా కనపరచిన డిపాజిట్ మొత్తము చెల్లించి అట్టి రశీదును టెండరుకు జతపరచవలెను ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును

క్ర సం	పని పేరు		డిపాజిట్ మొత్తం రూ	కాల పరిమితి
1.	బ్రాహ్మణవీధి శ్రీహరి లాడ్జి నుండి గాంధీ బజారు రోడ్డుకు స్పెషల్ రిపేర్లు	1 వ బిట్	250/-	6 నెలలు
2.	డిటో	2 వ బిట్	250/-	డిటో
3.	డిటో	3 వ బిట్	200/-	డిటో
4.	డిటో	4 వ బిట్	250/-	డిటో
5.	డిటో	5 వ బిట్	200/-	డిటో
6.	పాత రాయచోటిలో పబ్లిక్ బాత్ నుండి షరీవరకు కాలువకట్టుట.	1 వ బిట్	250/-	డిటో
7	డిటో	2 వ బిట్	250/-	డిటో
8	డిటో	3 వ బిట్	250/-	డిటో
9	మాసాపేట చాకలి వీధి రిపేరు	1 వ బిట్	250/-	డిటో
10	డిటో	2 వ బిట్	250/-	డిటో
11	డిటో	3 వ బిట్	250/-	డిటో
12	డిటో	4 వ బిట్	200/-	డిటో
13	కొత్తపల్లిలో టంకరి రహిమాన్ సాహెబ్ యింటివద్ద మంచినీటి బావి కట్టుట		250/-	డిటో
14	మాసాపేట సుభాన్ యింటి నుండి మదార్ సాహెబ్ యింటివరకు రోడ్ రిపేరి చేయుట		250/-	డిటో
15	కొత్తపల్లెలో టీచరు లాల్ ఖాన్ యింటి నుండి హమాలి సబీసాబ్ యింటి వరకు కాలువలు కట్టుట		200/-	డిటో
16	టీచర్ లాల్ ఖాన్ యింటినుండి సబీసాబ్ యింటివరకు రోడ్ వేయుట.		250/	డిటో

పి. గంగిరెడ్డి,
కార్యనిర్వహణాధికారి
రాయచోటి గ్రామపంచాయతీ, కడపజిల్లా

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటరు అండ్ పబ్లిషరు టి వెంకటేశ్వరరావు
ఎడిటర్ సి రాఘవాచారి. ముద్రణ: విశాలాంధ్ర ఆర్టు ప్రింటర్సు,
విజయవాడ-520004 R. NO. 1138/57

గుప్తరోగ నివారణ



నవీన వైజ్ఞానిక విధానంతో ప్రభుత్వము వారిచే నమోదు కాబడిన భారతదేశంలో సుప్రసిద్ధ గుప్తరోగ వైద్య నిపుణులు డా॥ జగ్గు గారిచే ఏ రకమైన గుప్తరోగమైనా సుఖవ్యాధి మైనా మనోవైజ్ఞానిక రీతిలో వ్యాధి పూర్తిగా నివారణ చేయబడును

డా॥ జగ్గు (ప్రభుత్వ రిజిష్టర్డు)తో సంప్రదించు వేళలు ఉ॥ 9-00 గం॥ నుండి రాత్రి 9 00 గం॥ వరకు జయ్ డిస్పెన్సరీ, శాంతి పి హెచ్ లాడ్జి రూమ్ నెం 19 అలంకార్ హోటల్ ప్రక్క, ఏలూరురోడ్, విజయవాడ-2

(Sex SPECIALIST)



రేడియో

బుధవారం జనవరి 21

శక 1897 ✲ మాఘ 1

హైదరాబాద్ (ఏ)

405.4 మీ. (740 కి. హె).

6-00 వందేమాతరం: 6-10 భక్తిరంజని - గీతాపారాయణం. 6-55 కొత్తపాటలు: 7-15 జానపద గేయాలు: 7-30 చిత్రసీమ 8-30 త్యాగరాజ ఆరాధన ఉత్సవం: 11-45 ఉన్నత పాఠశాలలకు పదవ తరగతి విద్యార్థులకు. 12-05 సంగీత సుధ - రాధ, జయలక్ష్మి - గానం: 12 20 హిందీపాఠం: 1-00 చిత్రసీమ 5-30 సంగీత శిక్షణ: 5-45 సంగీత సుధ - రాధ, జయలక్ష్మి - గానం 8.00 చిత్రసీమ. 8-30 ప్రసంగం: 9-30 త్యాగరాజ ఆరాధన ఉత్సవం 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కి. హె)

6-00 వందే మాతరం, శుభోదయం ప్రసార విశేషాలు: 6-10 భక్తిరంజని. దేశభక్తి గేయం, త్యాగరాజ కీర్తనలు 7.15 జానపద గేయాలు: 7-40 సాహిత్య సుధ. 7-45 నారాయణదాసు కీర్తనలు: 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవం; 11.45 ఉన్నత పాఠశాలలకు; 12-05 సాగి వెంకటేశ్వరరావు - గానం: 1-00 పొన్నా - పొగడ 1-05 చిత్రతరంగిణి; 2-10 కల్యాణి - శ్రోతలు కోరిన పాటలు 5 30 సంగీత శిక్షణ (సీనియర్లకు): 5 45 సాగి వెంకటేశ్వరరావు - గానం: 6 30 యువవాణి: 8-15 "సీతాపతిగారి సంసారం" 8-30 వాద్య బృందం, 9-15 ప్రసంగం 6-30 త్యాగరాజ ఉత్సవం (మద్రాసు నుండి): 11-00 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

విజయవాడ, జనవరి 19

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు వారు అందజేసిన 17-1-76 నాటి టోకు ధరలు (క్వింటాల్‌కు పంచి అర్పులు, పన్నుల మినహా)

ధాన్యం

	పసూరి	అక్కుళ్ళు
విజయవాడ	98.00	87.00

బియ్యం

విజయవాడ (పాతవి)	[illegible]	145.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	140.00	195.00
రాజమండ్రి	140 00	190.00
గుంటూరు	154 00	200 00
	పెసలు	శనగలు
విజయవాడ	135.00	210.00
రాజమండ్రి	145.00	—
గుంటూరు	120.00	200.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	535.00
నంద్యాల	200.50	540.00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	152 00	139.00
తాడేపల్లి గూడెం	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	1200.00	1170.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	225.00	190.00

ప్రత్తి

	పాతం	లక్ష్మి
ఆదోని	266.90	191.00
ఖమ్మం	—	—

బొంబాయి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములు		541
వెండి	(కె జి)	188

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ, నెల్లూరు సౌతుడివిజన్

వంటచెరకు కూపుల విక్రయము

నెల్లూరు సౌతు డివిజనులోని రాపూరు వెంకటగిరి సత్యవేడు రేంజిలలోని వంటచెరకు కూపుల విక్రయము నెల్లూరు సౌతు జిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణమునందు 9 2-76 ది ఉదయం 10॥ 11 గం నుండి నెల్లూరు సౌతు జిల్లా ఫారెస్టు అఫీసరు చేగాని లేక వారి అనుమతి పొందిన ఆఫీసరు చేగాని జరుపబడును. యావద్లు వివరములు మరియు వేలపు నిబంధనలు నెల్లూరులోని నెల్లూరుజిల్లా సౌతు ఫారెస్టు కార్యాలయము నుండిగాని, రాపూరు వెంకటగిరి, సత్యవేడు ఫారెస్టు రేంజి కార్యాలయముల నుండిగాని పొందవచ్చును

(సం.) సి వేణుగోపాల్
జిల్లా ఫారెస్టు అఫీసరు,
నెల్లూరు సౌతు నెల్లూరు

DIRR 87/76

టెండరు నోటీసు నెంబరు 16/75-76 ది. 11-11-75 నకు

సవరణ

I పై టెండరు నోటీసులో ఈ క్రింది పనికి దిగువ తెలిపిన ప్రకారము సవరణ చేయడమైనది

పనిపేరు — కేదారిపురం - వంగర రోడ్డువేసి ఎరువు చేయుట బిటన్సు పద్ధ్హ

1 టెండరు తీసుకొను తేదీ 24-12-75 నకు బదులుగా 23-1-76 మధ్యాహ్నము గం. 3-00 లకు మార్చబడినది.

2 టెండర్లు అదే రోజున 3-30 గంటలకు తెరువబడును.

3 టెండరు షెడ్యూళ్ళ కొరకు ది 15-1-76 వరకు అప్లికేషను తీసుకొనబడును.

4 టెండరు షెడ్యూళ్ళు ది. 19-1-76న ఇవ్వబడును.

5 టెండరు షెడ్యూళ్ళ కొరకు లోగడ దరఖాస్తులు పెట్టినవారు మరల దరఖాస్తులు పెట్టనవసరము లేదు. వారు లోగడ పెట్టిన దరఖాస్తులపైనే టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును

6 పై టెండరు నోటీసులో తెలిపిన ఇతర షరతులలో ఎట్టి మార్పు లేదు

టి. కృష్ణమూర్తి
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదారులు మరియు భవనములశాఖ
విశాఖపట్టణం-13.

DIPR/84/76

సివిల్ యువియేషన్ డిపార్టుమెంటు

(పౌర విమానాలశాఖ)

28 2-1979 వరకు విశాఖపట్నం పౌర విమానాశ్రయంవద్ద ఫలహార అనుభవ హక్కులను కౌలుకు ఇచ్చేందుకు తెల్ల కాగితంపైన సీలువేసిన టెండర్లను ఎయిరోడ్రోమ్ అఫీసరు విశాఖపట్నం పిలుస్తున్నారు. సాంవత్సరిక ప్రాతిపదికపై హక్కులు ఇవ్వబడతాయి ఎయిరోడ్రోమ్ అఫీసర్ విశాఖపట్నం పేర విశాఖపట్నంలోని ఏ షెడ్యూలు బ్యాంకులోనైనా తీసుకొనే విధంగా రు 500 డిమాండ్ డ్రాఫ్టును టెండరుతోపాటు జత చేయాలి ఈ మొత్తాన్ని టెండరు పొందని వారికి వడ్డీ లేకుండా తిరిగి చెల్లించబడుతుంది టెండరు పొందిన వారు టెండరు మొత్తంలో 10 శాతంతో పాటు మిగతా మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిటుగా వారం తర్వాత చెల్లించవలసి వుంటుంది నిర్ణీత పత్రం రూపంలో ఒప్పందము కుదుర్చుకోవలసి వుంటుంది

పౌర విమానాశ్రయం, విశాఖపట్నంవద్ద ఫలహార అనుభవ హక్కుల కౌలు కొరకు టెండరు అని వ్రాసి సీలు వేసిన టెండర్లు 30-1-76 మధ్యాహ్నం 12 గంటల లోపల శ్రీ పి పి జి నాయర్ ఎయిరోడ్రోమ్ ఆఫీసర్, విశాఖపట్నం అడ్రస్‌కు వచ్చేటట్లు పంపాలి ఏ కారణం చెప్పకుండా ఏ ఒక్కటి లేదా అన్ని టెండర్లను తిరస్కరించే హక్కు వున్నది వివరాలకు ఎయిరోడ్రోమ్ అఫీసర్ విశాఖపట్నంతో సంప్రదించండి.

davp 621 (88)/75

వలంటరీ డిస్‌క్లోషర్ పథకం

ఇంతవరకు ప్రకటించని ఆదాయమును, సంపదను స్వచ్ఛందంగా ప్రకటించేవారు, ఆదాయమును, సంపదను ప్రకటించిన 30 రోజులలోగా ఈ క్రింద కనబరచిన మేరకు 1985 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బాండ్లలో 5¾ శాతం పెట్టుబడి పెట్టవలసి వుంటుంది.

ప్రకటించిన మొత్తం	బాండలో పెటవలసినది
ఆదాయము	ప్రకటించిన ఆదాయంలో 5%
సంపద	ప్రకటించిన నికర సంపదలో 2.5%

ఈ క్రింద కనబరచిన ఫారంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ కార్యాలయంలో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలోగానీ, ప్రభుత్వ ఖజానా కార్యకలాపాలు కొనసాగిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ బ్యాంకుల్లో ఏ శాఖలో అయినా దరఖాస్తు చేయవచ్చు.

దరఖాస్తు ఫారము

* నేను/మేము ....: 1985 వ సంవత్సరపు
(పొడి అక్షరాలలో పూర్తి పేరు (ల్లు)

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 5¾ శాతం రుణ బాండ్లలో పెట్టుబడిపెట్టేందుకు ఇందు వెంట నగదు/చెక్కు/డ్రాఫ్టు రు .... పంపుతున్నాను (ము) బాండ్లు, వాటి మీద అర్ధ సంవత్సర వడ్డీని ఈ క్రింద యిచ్చిన నా/మా అడ్రసుకు పంపవలసినది

పంపిన ఈ మొత్తం 1975 వలంటీర్ డిస్‌క్లోషర్ ఆఫ్ ఇన్‌కమ్ అండ్ వెల్త్ ఆర్డినెన్సు ప్రకారం నేను / మేము ప్రకటించిన ఆదాయంలో 5 శాతం మరియు / లేదా నికర సంపదలో 2½ శాతం.

....
సంతకం

....
పూర్తి పేరు

తేదీ........................

....
చిరునామా

జారీ చేసినవారు:
డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్
(పబ్లికేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ - న్యూఢిల్లీ

Davp 75/545

TO SUBSCRIBERS OF PERIODICALS PUBLISHED FROM THE SOVIETUNION

Newspapers and magazines in English and Indian languages published from the Soviet Union are supplied on subscription basis directly from the Soviet Union to the subscribers by post. (Supplier: V/O Mezhdunarodnaya Kniga, Moscow G 200, U S S R).

V/O Mezhdunarodnaya Kniga, Moscow, has agreements with 16 agencies in India for enrolling subscribers. These 16 agencies collect subscriptions in India either directly or through their agents.

A 12-sheet multi-colour calendar ONLY is offered to all subscribers as a free gift by the publishers of the magazines and is given through the agencies and their agents only to subscrebers enrolled during the subscription campaign, namely, from October 1 to March 31. No other gifts are offered by the publishers of the magazines or by the suppliers, V/O Mezhdunarodnaya kniga

All enquiries and complaints about wrong addresses or nonreceipt of magazines, or information about changes of address, etc, should be addressed to the distributor concerned or his agent to whom the subscription amount has been paid.

No such enquiries, complaints, etc., should be addressed either to V/O Mezhdunarodnaya Kniga, Moscow, or to the Embassy of the U S S R in India or to the Trade Representation of the U S S R in India.

Reproduced below is the facsimile of the receipt issuedbythe distributors of periodicals published from the Soviet Union to subscribers enrolled during the subscription campaign period of 1975-76. The receipt is in two colours with light pink as background and an impression of black overt.

These receipts have been issued separately for each magazine (giving the name of the magazine) and also for one year and three years (giving the subscription rate).

All intending subscribers are requested to Pay their subscription ONLY against such receipts.



Rs. 30.00

A WINDOW ON THE SOVIET UNION



Moscow NEWS
Weekly News-magazine
1-Year 8 00 · 3-Year 16 00

SOVIET UNION
Illustrated Monthly
1-Year 10.00 · 3-Year 20 00

SOVIET WOMAN
Monthly Magazine
1-Year 8 00 · 3-Year 16.00

Sputnik
Monthly Digest
1-Year 30 00 · 3-Year 60.00

Culture and LIFE
Cultural Monthly
1-Year 10 00 · 3-Year 20 00

Soviet Film
Screen Monthly
1 Year 15-00 · 3 Year 30-00

SOVIET LITERATURE
Literary Monthly
1 Year 10 00 · 3-Year 20 00

THE XXTH CENTURY AND WORLD PEACE
Monthly
1 Year 4 00 · 3-Year 8 00

FOREIGN TRADE
Monthly Trade Journal
1 Year 90 00 · 3-Year 225 00

INTERNATIONAL AFFAIRS
Foreign Affairs Monthly
1-Year 10 00 · 3-Year 20 00

New TIMES
Political Weekly
1 Year 8 00 · 3-Year 16 00

TRAVEL TO THE USSR
Tourism Bi monthly
1 Year 12 00 · 3 Year 24 00

UKRAINE
Illustrated Monthly
1 Year 4 00 · 3 Year 8 00

SPORT in the USSR
Sports Monthly
1 Year 4 00 · 3-Year 8 00

SOCIAL SCIENCES
1-Year 36 00 · 3 Year 72 00
QUARTERLY JOURNAL

SOVIET MILITARY REVIEW
1-Year 15 00 · 3 Year 30 00

NEWS FROM UKRAINE
Illustrated Monthly
1-Year 5 00 · 3-Year 10 00

FAR EASTERN AFFAIRS
1-Year 15 00 · 3-Year 30 00

Illustrated Monthly
SOCIALISM THEORY AND PRACTICE
1-Year 10 00 · 3 Year 20 00

GIFT 12-sheet multi-coloured Calendar for 1976 ONLY Calendar limited, subscribe early to avoid disappointment

FOR NON RECEIPT OF MAGAZINES OR CHANGE OF ADDRESS OR ANY OTHER DISCREPENCY WRITE TO THE AGENCY CONCERNED

People's Publishing House, (P)Ltd.,
Rani Jhansi Road, New Delhi-55

* **Magazine Centre**
F-82, First Floor, Bhaffar Market, Karolbagh, Newdelhi-5

* **People's Literary Centre,**
9895, Nawabganj, Delhi

* **Lok Vangmaya Griha Pvt Ltd.,**
190-B, Khetwadi Main Road, Bombay-400004

* **People's Book House,**
Piramshah Manzil, Reliet Road, Ahmedabad

* **Vijay Stores**
Station Road, Anand

Manisha Granthalaya (P) Ltd
4/3-B Bankim Chatterjee Street, Calcutta-12

* **National Book Agency (P) Ltd**
12, Bankim Chatteriee Street, Calcutta-12

* **New Century Book House (P) Ltd**
30, Mount Road Madras-2,
Madhurai, Coimbattore Tiruchirapally Tanjor

* **Prabhat Book House**
Trivandrum, Ernakulam, Alleppey, Calicut, Cannanore
Udyogamandalam, Quilon

* **Visalaandhra Publishing House**
Machavaram Vijayawada-4

* **Visalaandhra Book House**
Hyderabad, Ananthapur.

* **People's Book House**
Opp. Patna College, Patna-4

* **Navakarnataka Publications**
Bangalore-9

* **Nabajuga Granthalaya**
Bajrakabati Road, Cuttak

Punjab Book Centre
1038, Sector 22 B, Chandigarh

* **Bingsha Shatabdi,**
22/A, Arabindo Sarani Calcutta